అనుదినం... జనస్వరం
www.navatelangana.com
# నవతెలంగాణ
మంగళవారం 11-06-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 162 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

## బీజేపీ గుత్తాధిపత్య ధోరణిని ఎదిరించాలి
### హిందూత్వ దాడిని ప్రతిఘటించాలి
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సీపీఐ(ఎం) సమీక్ష



న్యూఢిల్లీ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పొలిట్‌బ్యూరో ఆదివారం న్యూఢిల్లీలో సమావేశమై లోక్‌సభ ఎన్నికలు, ఫలితాలపై సుదీర్ఘంగా చర్చించింది. అనంతరం ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది.

**18వ లోక్‌సభ ఎన్నికలు**

18వ లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తమ రాజ్యాంగం, లౌకికవాద ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు భారత దేశ ప్రజలు ఈసారి బీజేపీకి ...3లో



అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష ...చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతికుమారి

## విభజన చట్టంలోని అంశాలపై దృష్టి పెట్టండి
తెలుగు రాష్ట్రాల కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు వివరాలు 13లో

# మాట ఇచ్చాం..
### ఆగస్టు 15లోగా చేసి తీరాల్సిందే
- రుణమాఫీకి విధివిధానాలు రూపొందించండి
- పూర్తి డేటా సేకరించి, ప్రణాళిక సిద్ధం చేయండి : అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీర్చాల్సిందేననీ, దానికి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.2లక్షల వరకు రుణాలున్న రైతుల ...13లో

## సెమీ గురుకులాలుగా సర్కారు బడులు
- సింగిల్ టీచర్ స్కూళ్లను మూసేయం
- ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం
- మెగా డీఎస్సీ ద్వారా 11 వేల టీచర్ పోస్టుల భర్తీ
- రూ.2 వేల కోట్లతో మౌలిక వసతుల కల్పన
- త్వరలో విద్యా, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు : సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 13లో

### వానాకాలం నుంచే కౌలురైతులకు
## రైతుభరోసా ఇవ్వాలి
### ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి
- ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి
- ఉద్యోగుల బిల్లులు మంజూరు చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలోని కౌలురైతులకు ఈ వానాకాలం నుంచే రైతుభరోసాను అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబీ భవన్‌లో టి జ్యోతి అధ్యక్షతన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశాన్ని నిర్వహించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఎ విజయరాఘవన్, బీవి రాఘవులు పాల్గొని పార్లమెంట్ ఎన్నికలు, దేశ రాజకీయ పరిణామాలను వివరించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య తదితరులు పాల్గొన్నారు. ఆ సమావేశంలో తీర్మానాన్ని ఆమోదించి విడుదల చేశారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా కౌలు రైతులు 30 శాతానికి పైగా వ్యవసాయం చేస్తున్నారని వివరించారు. రైతుల ఆత్మహత్యల్లో సగం మంది వారేనని తెలిపారు. గత రెండేండ్లుగా రాష్ట్రంలో పంటల బీమా సౌకర్యం లేదని ...13లో

## సీనియర్లకు
# పాత శాఖలే
### కేంద్రమంత్రులకు శాఖల కేటాయింపు
- కిషన్ రెడ్డికి బొగ్గు, గనుల శాఖ
- బండి సంజయ్‌కు హోంశాఖ సహాయమంత్రి
- రామ్మోహన్ నాయుడుకి విమానయానం
- పెమ్మసానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్



క్యాబినెట్ సమావేశంలో ప్రధాని, మంత్రులు

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలో కొలువుదీరిన ఎన్డీఏ సంకీర్ణ సర్కార్ మంత్రులకు శాఖలు కేటాయించింది. ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు 71 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో 30 మందికి క్యాబినెట్ హోదా, ఐదుగురికి స్వతంత్ర హోదా, 36 మంది సహాయ మంత్రులుగా ఉన్నారు. వీరికి తాజాగా శాఖలు కేటాయించారు. కీలకమైన శాఖలను బీజేపీ తన వద్దే ఉంచుంది. కేంద్ర హోం మంత్రిగా అమిత్‌షా మళ్లీ బాధ్యతలు చేపట్టగా, రక్షణ శాఖను రాజ్‌నాథ్ సింగ్‌కు కేటాయించారు. రోడ్డు, రవాణా శాఖను నితిన్ గడ్కరీకి కేటాయించారు. ఆర్థిక శాఖను నిర్మలా సీతారామన్‌కు కేటాయించారు. విదేశీ వ్యవహారాల శాఖను జై శంకర్, రైల్వేశాఖ, సమాచార, ప్రసార మంత్రి, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖను అశ్విని వైష్ణవ్ కట్టబెట్టారు.

తెలంగాణ నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బొగ్గు గనుల శాఖ కేటాయించగా, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు హోం శాఖను కేటాయించారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారి కేంద్ర మంత్రి వర్గంలో అడుగుపెట్టిన టిడిపి నేత కింజరాపు రామ్మోహన్ నాయుడుకి పౌర విమానాయాన శాఖ కేటాయించారు. అలాగే మరో టీడీపీ నేత, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసానికి చంద్రశేఖర్‌కు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖను ...6లో



### పీఎం కిసాన్‌పై తొలి సంతకం
- 17వ విడత నిధులు విడుదల 6లో..

### పీఎంఎవై కింద మరో మూడు కోట్ల ఇండ్లు
- తొలి మంత్రివర్గం ఆమోదం వివరాలు 6లో




ఢిల్లీలో...

# నీట్ స్కామ్‌పై నిగ్గు తేల్చాలి
### అవకతవకలపై దర్యాప్తు చేయాలి
- ఎన్‌టీఏని రద్దు చేయాలి: కేంద్ర విద్యా శాఖ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) కుంభకోణంపై నిగ్గు తేల్చాలని ఎస్ఎఫ్ఐ ఢిల్లీ అధ్యక్ష, కార్యదర్శులు ఐషీ ఘోష్, మయాంక్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయాలని, నీట్ పరీక్షల నిర్వహణలో అసమర్థత ప్రదర్శిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. దేశంలో వివిధ ప్రాంతాల్లో కూడా ఆందోళన జరిగింది. హైదరాబాద్, ఉత్తరాఖండ్, తమిళనాడులోని చెన్నైలో ఆందోళనలు జరిగాయి. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఢిల్లీ అధ్యక్ష, కార్యదర్శులు ఐషీ ఘోష్, మయాంక్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా పరీక్షలను నిర్వహించాల్సిన ఎన్‌టీఏ సామర్థ్యం సరిగా లేదని, ఇటీవలి నీట్ స్కామ్, సెంట్రల్ యూనివర్సిటీస్ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)లో పేపర్ లీక్‌లతో సహా ఏజెన్సీ చుట్టూ పలు వివాదాలు ఉన్నాయని విమర్శించారు. ఈ ఘటనలు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి, ఆందోళనకు గురిచేయడమే కాకుండా వారి భవిష్యత్తును కూడా ప్రమాదంలో పడేశాయని పేర్కొన్నారు. సురక్షితమైన పరీక్షలను నిర్వహించడంలో ఎన్‌టీఏ పదేపదే విఫలమవుతున్నందున దానిని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతమైన ...13లో

# కూలోల్ల కడుపుకొట్టి కార్పొరేట్ల బొజ్జలు నింపుతారా?
### ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమం తప్పదు
### ఎన్నో పోరాటాల ఫలితమే ఆ చట్టం
- మోడీజీ..విదేశీ టూర్లు సరే.. గ్రామీణ పేదల బతుకులు చూడు
- కేరళ, తమిళనాడు తరహాలో పనిదినాలు, కూలి పెంచాల్సిందే..
- రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- నిధుల పెంపుకోసం కేంద్రంతో పోరాడాలి
- అంబుడ్స్‌మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి: వ్యకాస రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు



సదస్సులో మాట్లాడుతున్న మంత్రి సీతక్క వేదికపై బి. వెంకట్, జి. నాగయ్య తదితరులు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోంది.ఆ విధానాన్ని విరమించుకోవాలి.ఎన్నో పోరాటాల ఫలితంగా, వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. దీంతో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల జీవన ప్రమాణాల్లో మార్పులొచ్చాయి. తలెత్తుకుని, ఆత్మగౌరవంతో బతుకుతున్నారు, పెత్తందార్లకు ఇది కంటగింపుగా మారింది. అయినప్పటికీ నాటి ప్రభుత్వం పదేండ్ల ...5లో

## బ్యారేజీలు ఎలా కట్టారు?
### మాజీ ఈఎన్సీలు, అధికారులపై జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నల వర్షం
- ముగ్గురు మాజీ ఈఎన్సీలు సహా 8 మందిని విచారించిన కమిషన్
- నేడు 24 మందికి పిలుపు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్



బ్యారేజీలు ఏ విధంగా కట్టారు..? నిర్మాణంలో మీ పాత్ర ఏంటి? షీట్ ఫైల్లకు బదులుగా సిడెంట్ ఫైల్లను ఎంచుకు వాడారు..? డిజైన్లు ఏ విధంగా చేశారో... నిర్మాణం ఆ విధంగానే జరిగిందా..? తదితర అంశాలతో నీటిపారుదల శాఖ అధికారులపై జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణంలో చోటుచేసుకున్న నిర్మాణ, నాణ్యతా, నిర్వహణ లోపాలు, అవినీతి పద్ధతులు, నిధుల దుర్వినియోగాన్ని ...13లో

## వచ్చే రెండ్రోజులు భారీ వర్ష సూచన
### చురుగ్గా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్



రాష్ట్రంలో మంగళ, బుధవారాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. నైరుతి రుతుపవనాలు ఉత్తర అరేబియా సముద్రంలోని పలు ప్రాంతాలకు, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాల్లోకి విస్తరించాయి. నైరుతి రుతుపవనాల ...13లో

## ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక
- షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

దేశ వ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన 13 అసెంబ్లీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) షెడ్యూల్ విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ నుంచి 4, హిమాచల్ ప్రదేశ్ నుంచి 3, ఉత్తరఖండ్ నుంచి 2, బీహార్, తమిళనాడు, మధ్యప్రదేశ్, పంజాబ్‌ల్లో ఒక్కో స్థానానికి షెడ్యూల్ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం ఈసీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఎన్నికలకు జూన్ 14న నోటిఫికేషన్ విడుదల కానున్నట్టు తెలిపింది. జూన్ 21న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం, జూన్ 24కు నామినేషన్ల ...13లో

**2014లో ఎన్నికల ఫలితాలు వెలువడిన 10 రోజులకు మోడీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసింది. 2019లో ఏడు రోజుల తర్వాత సర్కారు ఏర్పడింది. ఈసారి లోక్‌సభలో బీజేపీకి తగినంత మెజారిటీ లభించకపోవడంతో ఆ పార్టీ నాయకత్వం భాగస్వామ్య పక్షాలతో పలు దఫాలుగా సంప్రదింపులు జరపాల్సి వచ్చింది. ముఖ్యంగా మంత్రి పదవుల పంపకంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జేడీయూ అధిపతి నితీష్ కుమార్‌తో విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. అయినప్పటికీ ఫలితాలు వెలువడిన నాలుగు రోజులకే 72 మందితో పూర్తి స్థాయి క్యాబినెట్ ప్రమాణస్వీకారం చేసింది. ఇక తదుపరి స్పీకర్ ఎవరన్న విషయం పైనే ఇప్పుడు అందరి దృష్టీ నిలిచి ఉంది. ఎన్నికల్లో కింగ్‌మేకర్లుగా నిలిచిన రెండు పార్టీలూ...టీడీపీ, జేడీయూ ఈ పదవి కోసం పట్టుబడుతున్నట్లు సమాచారం. అయితే అందుకు బీజేపీ నాయకత్వం సుముఖంగా లేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.**

# సభాపతి ఎవరో ?
### పదవి కోసం టీడీపీ, జేడీయూ పట్టు ... సుముఖంగా లేని బీజేపీ



న్యూఢిల్లీ: నూతన లోక్‌సభ తొలిసారి సమావేశం కావడానికి ముందు స్పీకర్ పదవి ఖాళీ అవుతుంది. రాష్ట్రపతి నియమించే ప్రొటెం స్పీకర్ కొత్త సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయిస్తారు. లోక్‌సభ స్పీకర్‌ను సాధారణ మెజారిటీతో ఎన్నుకుంటారు. స్పీకర్‌గా ఎన్నికవడానికి నిర్దిష్టమైన అర్హతలేవీ లేవు. రాజ్యాంగాన్ని, పార్లమెంటరీ నిబంధనలను అర్థం చేసుకున్న వారైతే మంచిది. 2014లో సుమిత్రా మహాజన్, 2019లో ఓం బిర్లా స్పీకర్లుగా ఎన్నికయ్యారు. ఆ రెండు ఎన్నికల్లోనూ బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లభించడంతో ఆ పార్టీకి చెందిన వారే స్పీకర్ పదవిని అలంకరించారు.

**బాధ్యత బరువైనదే**

స్పీకర్ పదవిని నిర్వహించడం తేలికైన విషయమేమీ కాదు. స్పీకర్ పదవిని నిష్పాక్షికంగా నిర్వర్తించాల్సి ఉంటుంది. అయితే ఏదో ఒక పార్టీ తరఫున ఎన్నికైన సభ్యుడే ప్రతిష్టాత్మక స్పీకర్ పదవిని చేపడతారు. నాలుగో లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పీఏ సంగ్మా, సోమనాథ్ ఛటర్జీ, మీరా కుమార్ వంటి వారు పార్టీకి లాంఛనంగా రాజీనామా చేయలేదు. కానీ, తాము సభ మొత్తానికీ చెందిన వారమని, ఏదో ఒక పార్టీకి చెందిన వారం కాదని స్పష్టం చేశారు.

**ఎందుకు పట్టుబడుతున్నాయి?**

ప్రస్తుత విషయానికి వస్తే ఎన్డీఏ భాగస్వాములుగా ఉన్న చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్... ఇద్దరూ సీనియర్లే. స్పీకర్ పదవి 'బీమా'లా ఉండాలని వారు కోరుకుంటున్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అధికార పక్షాల్లో అనేక తిరుగుబాట్లు చెలరేగాయి. ఫలితంగా పాలక పక్షాల్లో చీలికలు సంభవించాయి. కొన్ని చోట్ల ప్రభుత్వాలు పతనమయ్యాయి. ఫిరాయింపుల నిరోధక చట్టం అమలులోకి వచ్చిన నేపథ్యంలో స్పీకర్ పదవికి శక్తివంతమైన స్థానం లభించింది. ఫిరాయింపులకు పాల్పడే సభ్యులను అనర్హులుగా ప్రకటించే విషయంలో నిర్ణయం తీసుకునే విశేషాధికారం స్పీకర్ లేదా ఎగువసభ ఛైర్మన్‌కే ఉంటుందని చట్టం చెబుతోంది. జేడీయూను చీల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ గతంలో నితీశ్ కుమార్ చేసిన ఆరోపణలు ఈ సందర్భంగా గమనార్హం. ఒకవేళ తమ పార్టీల్లో ఫిరాయింపులు చోటుచేసుకుంటే బీజేపీ వేసే ఎత్తుగడలను అడ్డుకునేందుకు స్పీకర్ పదవి ఓ రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని చంద్రబాబు, నితీశ్ భావిస్తున్నారు. అందుకే వారు ఆ పదవి కోసం పట్టుబడుతున్నారు.

## రూల్స్ మారాయా?
### 75 ఏండ్లు దాటినా మంత్రి పదవులు
- స్వీయ నిబంధనకు బీజేపీ తూట్లు
- గతంలో నజ్మా, కల్‌రాజ్‌కూ మినహాయింపులు
- తాజాగా మాట మార్చిన షా, నడ్డా
- వయసు మీరినా మోడీ కొనసాగుతారంటూ ముక్తాయింపు

వివరాలు 13లో

## కమాండ్ కంట్రోల్ నుంచే సమీక్షలు

- సీఎం నిర్ణయంపై విస్మయం



**నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో**

కమాండ్ కంట్రోల్ నుంచే ప్రధానమైన సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడంపై ప్రతిపక్షాలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. సోమవారం నాడాయన వ్యవసాయంపై కమాండ్ కంట్రోల్ నుంచే సమీక్షా నిర్వహించారు. సువిశాలమైన కాన్ఫరెన్స్ హాళ్లు, ఏ సమాచారం అయినా క్షణాల్లో అందుబాటులో ఉన్నందున దీన్ని రివ్యూ మీటింగ్స్‌కు వాడుకుంటే బాగుంటుందని తెలిపారు. అయితే నూతనంగా విశాలంగా నిర్మించిన సచివాలయం ఉండగా, ఇక్కడి నుంచి సమీక్షలు చేయడం ఏంటని ప్రతిపక్షాలు ఆక్షేపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు సచివాలయంలో జరిగితేనే హుందాగా ఉంటుందని సలహా ఇస్తున్నాయి.

## రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖతో బిఒబి ఒప్పందం

- ఆ శాఖ ఉద్యోగులకు వేతన ప్యాకేజీ

హైదరాబాద్ : ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) సోమవారం తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవల శాఖతో అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకుంది. దీంతో తెలంగాణ రాష్ట్ర విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవల శాఖలో సేవలందిస్తున్న సిబ్బందికి, పెన్షనర్లకు ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలు లభిస్తాయని ఆ బ్యాంక్ తెలిపింది. మెరుగైన ఉచిత సమగ్ర వ్యక్తిగత ప్రమాద బీమా కవర్ (పిఎఐ), యోధా రిటైల్ రుణాలపై ప్రత్యేక ఆఫర్లు, డెబిట్, క్రెడిట్ కార్డ్‌లతో సహా అనేక ఇతర ప్రయోజనాలు ఈ ఒప్పందంలో భాగంగా అందించనున్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందంపై రాష్ట్ర విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ వై నాగి రెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ రితేష్ కుమార్ ఒప్పందంపై సంతకాలు చేశారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.30 కోట్ల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా డెత్ కవరేజీ, రూ.1.26 కోట్ల వరకు ఆఫ్ డ్యూటీ ప్రయోజనాలు కలుగుతాయి. శాశ్వత వైకల్యం కవరేజీ రూ.80 లక్షల వరకు లభిస్తుంది. సేవలందిస్తున్న సిబ్బంది అందరికీ అదనంగా రూ.5 లక్షల వ్యక్తిగత జీవిత బీమా ప్రయోజనాలు అందించడానికి బిఒబి ముందుకు వచ్చింది.

## మళ్లీ పాత ప్లాను...!

- ఏపీ 'రాజధాని' అమరావతిపై నిర్ణయం
- ప్రారంభమైన ప్రక్రియ

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతి నగర మాస్టర్‌ప్లానులో మళ్లీ మార్పులు జరగనున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం పాతప్లానునే అమలు చేయాలని నూతన ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఆర్‌డిఎ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు కూడా అందినట్లు సమాచారం. దీంతో ఈ దిశలో అవసరమైన ప్రక్రియను సిఆర్‌డిఎ అధికారులు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిసింది. దీనిలో భాగంగానే రెండు, మూడు రోజులుగా సిఆర్‌డిఎ అధికారులు రాజధాని ప్రాంతంలో విస్తృతంగా తిరుగుతున్నట్లు చెబుతున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన మరుసటిరోజే టీడీపీ అధినేత, కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయమై దృష్టి సారించినట్లు చెబుతున్నారు. తనను కలిసిన రాష్ట్ర ప్రభుత్వ, సిఆర్‌డిఎ అధికారులతో రాజధాని అంశం చర్చించిన ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

**క్యాబినెట్ ముందుకు...!**

గత ప్రభుత్వం ఖరారు చేసిన ప్లానును మార్చాలంటే మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేయాల్సిఉందని సమాచారం. దానికన్నా ముందు హైకోర్టులో పెద్ద సంఖ్యలో దాఖలై ఉన్న కేసులను పరిష్కరించుకోవాల్సిఉంది. వివాదాస్పదంగా మారిన ఆర్-5 జోన్‌పై రైతులు దాఖలు చేసిన పిటిషన్, దానిపై ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలను వెనక్కి తీసుకోవాల్సిఉంది. రైతులు పెట్టిన అనేక కేసులను కూడా ఉపసంహరించుకోవాల్సిఉంది. వివాదాలన్నీ పరిష్కారమైన తరువాతే క్యాబినెట్ ముందుకు కొత్త ప్రతిపాదన పెట్టి ఆమోదం పొందాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి కనీసం 90 రోజులు పడుతుందని అంటున్నారు. కోర్టు కేసులతో సంబంధం లేకుండా క్యాబినెట్‌లో తీర్మానం చేసి, దానినే ధర్మాసనానికి నివేదించవచ్చున్న అభిప్రాయమూ వ్యక్తమవుతోంది.

**గతంలో ఏం జరిగింది?**

గతంలో టీడీపి ప్రభుత్వం ఆమోదించి అమలు చేసిన మాస్టర్‌ప్లానును వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మార్చిన సంగతి తెలిసిందే. కొత్తగా ఆర్ 5 జోన్‌ను వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీనికోసం గతంలో ఉన్న ప్లాన్లను చాలా వరకూ మార్పు చేసింది.

# బీజేపీ గుత్తాధిపత్య ధోరణిని ఎదిరించాలి

(మొదటి పేజీ తరువాయి)

మెజారిటీని దక్కనివ్వలేదు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన మెజారిటీ ఈసారి రాలేదు. 400కి పైగా సీట్లు రావాలంటూ ఎన్నికల్లో ప్రచారం చేసిన బీజేపీ ఈసారి 240సీట్ల దగ్గరే చతికిలబడిపోయింది. గత లోక్‌సభలో వున్న 303 సీట్ల కన్నా 63 తక్కువ. అంటే 20శాతం సీట్లు తగ్గాయి. బీజేపీకి స్వతంగా మెజారిటీకి 32సీట్లు తగ్గాయి. అయితే మిత్రపక్షాలు అదనంగా 52సీట్లను గెలుచుకోవడంతో ఎన్డీఏకు 292 సీట్లు వచ్చాయి. అంటే అవసరమైన మెజారిటీ కన్నా 20 అదనంగా వచ్చాయి.

ఇక ఇండియా బ్లాక్ పక్షాలన్నీ కలిసి 234సీట్లు గెలుచుకున్నాయి. మెజారిటీకి 38సీట్లు తగ్గాయి. భారత ఎన్నికల కమిషన్ అందచేసిన డేటా ప్రకారం పోలైన ఓట్లలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నింటికీ 43.31 శాతం ఓట్లు రాగా ఇండియా బ్లాక్ పక్షాలకు 41.69శాతం ఓట్లు వచ్చాయి. అంటే రెండు కూటములకు ఓట్ల తేడా రెండు శాతం కూడా లేదు.



ప్రతిపక్షాలపై విస్తృతంగా దాడులు, కేంద్ర దర్యాప్తు సంస్థలను దారుణంగా దుర్వినియోగం చేయడం, పెద్ద ఎత్తున ఆర్థిక బలగాన్ని ఉపయోగించడం వంటి నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఎన్నికలకు ముందుగా ఇద్దరు ముఖ్యమంత్రులు జైలుకెళ్ళారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం) (కేరళలో ఒక జిల్లాలో) వంటి రాజకీయ పార్టీల బ్యాంక్ ఖాతాలు స్తంభింపచేశారు. ఎన్సీపీ, శివసేన వంటి ప్రతిపక్ష పార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. ధన బలాన్ని ఉపయోగించి, కేంద్ర దర్యాప్తు సంస్థలతో బెదిరించి వాటిని చీల్చారు. ప్రతిపక్షాలను చీల్చేందుకు అన్ని రకాల రాజకీయ ఎత్తుగడలకు బీజేపీ పాల్పడింది. ఎన్డీఏ కూటమిలోకి జేడీ(యూ)ను తిరిగి లాక్కోవడంలో విజయం సాధించింది.

ఎన్నికల కమిషన్ సక్రమంగా వ్యవహరించి వుంటే బీజేపీ, ఎన్డీఏలకు మరింత ప్రతికూల ఫలితాలు వచ్చి వుండేవి. బీజేపీ ఎజెండాను ముందుకు తీసుకెళ్ళడంలో ఎన్నికల కమిషన్ పాత్ర బాగా దోహదపడింది. మోడీ, పలువురు బీజేపీ నేతలు చేసే రెచ్చగొట్టే మతోన్మాద ప్రసంగాలను అదుపుచేయడానికి తిరస్కరించడంతో ఎన్నికల నిబంధనావళి అసంబద్ధంగా మారింది. పోలైన ఓట్ల డేటాను వెల్లడించడానికి తొలుత తిరస్కరించడంతో అవకతవకలు జరిగాయన్న అనుమానాలు తలెత్తాయి. ఇది, రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీసింది.

కేవలం తన వైఖరిని, భావాలను ప్రచారం చేయడానికే మీడియాలో ప్రధాన భాగాలపై బీజేపీ పూర్తి పట్టును కలిగివుంది. ఎగ్జిట్ పోల్స్ అతిశయోక్తుల్లో ఈ విషయం బాగా స్పష్టమైంది. కార్పొరేట్ మీడియా భాగస్వామ్యంతో బీజేపీ పెద్ద మొత్తంలో వనరులు ఖర్చు పెట్టి సోషల్‌మీడియా ద్వారా తప్పుడు కథనాలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసింది. ఓటింగ్ సరళిని ప్రభావితం చేసేందుకు పెద్ద మొత్తంలో ధన బలాన్ని ఉపయోగించింది. చాలాచోట్ల ఓటర్లకు నేరుగా వేల కోట్ల రూపాయిలను పంచిపెట్టారు.

నిరుద్యోగం, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం వంటి ప్రజల జీవనోపాధుల సమస్యలపై ఇండియా బ్లాక్ పక్షాలు దృష్టి పెట్టాయి. వీటితో పాటూ మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కులకు ఎదురువుతున్న ముప్పులు, బెదిరింపులను ప్రముఖంగా తమ ప్రచారంలో ప్రస్తావించాయి. అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వారి జీవనోపాధులపై పెద్ద ఎత్తున నిర్వహించిన పోరాటాలు, ముఖ్యంగా రైతాంగ పోరాటాలు ఈ ఫలితాలకు గణనీయంగా దోహపడ్డాయి. మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌ల్లో వ్యవసాయ ప్రాంతాల్లో 38 సిట్టింగ్ స్థానాలను బిజెపి కోల్పోయింది. తమ జీవనోపాధులను మోడీ సర్కార్ ధ్వంసం చేయడంపై గ్రామీణ భారతం తీవ్రంగా ప్రతిస్పందించింది. మోడీ పదేండ్ల పాలనలో గ్రామీణ వాస్తవిక వేతనాలు పెరగకుండా స్తంభించిపోయాయి. దాదాపు 159 గ్రామీణ నియోజకవర్గాల ప్రజలు మార్పు కోసం ఓటు వేశారని అంచనా.

తను స్వంతంగా మెజారిటీ సాధించలేకపోయినా మోడీ గుత్తాధిపత్యాన్ని తిరిగి నెలకొల్పుకోవడానికి, మరింత బలోపేతం కావడానికి ప్రయత్నాలు సాగుతునే వున్నాయి. హిందూత్వ నిరంకుశవాద ధోరణులను, హిందూత్వ-కార్పొరేట్ సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నాల పట్ల ఇండియా బ్లాక్ పక్షాలు చాలా అప్రమత్తంగా వుంటూ వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఓడించాలి. లౌకిక ప్రజాస్వామ్యాన్ని, ప్రజల జీవనోపాధులను, ఆర్థిక సార్వభౌమాధికారాన్ని, సామాజిక న్యాయాన్ని, సమాఖ్యవాదాన్ని పరిరక్షించాలి. ఫాసిస్ట్ పద్ధతులు ఉపయోగిస్తున్న హిందూత్వ నిరంకుశవాదానికి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో పోరాటాన్ని బలోపేతం చేయాలి. పార్లమెంట్ లోపల, వెలుపల ఇది జరగాలి.

### వామపక్షాల పనితీరు

ఈ లోక్‌సభ ఎన్నికల్లో వామపక్షాలు కాస్త మెరుగుపడ్డాయి. సీపీఐ(ఎం) నాలుగు స్థానాలు, సీపీఐ రెండు, సీపీఎం(ఎంఎల్) రెండు స్థానాలు గెలుచుకున్నాయి. సీపీఐ(ఎం) పనితీరు పట్ల ముఖ్యంగా కేరళలో ఫలితాలపై పొలిట్‌బ్యూరో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఆయా రాష్ట్ర పార్టీ శాఖల సమీక్షల ప్రాతిపదికన పార్టీ కూలంకషంగా సమీక్ష జరుపుతుంది.

### నీట్ పరీక్ష

నీట్ పరీక్ష నిర్వహణలో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఫిర్యాదులు వచ్చాయి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఈ పరీక్షల నిర్వహణా బాధ్యతలు చేపట్టింది. విద్యను ఉమ్మడి జాబితాలో మన రాజ్యాంగం పెట్టింది. కానీ విద్యను ఇలా కేంద్రీకృతం చేయడమనేది మన రాజ్యాంగ స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వాలను ఇలా పూర్తిగా పక్కనబెట్టడమనేది ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు. ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షకు సంబంధించిన అంశాల్లో సక్రమ దర్యాప్తు చేపట్టాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.



# 'వందేభారత్' ఫ్లాప్...

## 84 కిలోమీటర్ల వేగం నుంచి 76 కి.మీ వరకు తగ్గిన వేగం

## చార్జీ అధికం..స్పీడు స్వల్పం ..ఆర్టీఐలో వెలుగులోకి..

**ఎక్స్‌ప్రెస్ రైళ్ల కన్నా..దీటుగా వందే భారత్ తెచ్చాం...అని మోడీ ప్రభుత్వం చెప్పుకున్న మాటలు నీటిమూటలేనని స్పష్టమవుతోంది. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలను తగ్గించేసి..రిజర్వేషన్లతో ప్రయాణికుల జేబుల్లోనుంచి రైల్వేశాఖ పిండుకుంటోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మరోవైపు వందే భారత్ ట్రైన్లు నత్తనడకన నడుస్తున్నాయన్న వాస్తవాలు సమాచారహక్కు చట్టం కింద బట్టబయలైంది.**

న్యూఢిల్లీ : వందేభారత్ రైళ్ల వేగం తగ్గిపోతోంది. 2020-21లో సగటున గంటకు 84.48 కిలోమీటర్ల వేగంతో నడిచిన వందేభారత్ రైళ్లు 2023-24లో 76.25 కిలోమీటర్ల వేగంతో మాత్రమే నడిచాయి. మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు జరుగుతున్నందున వందేభారత్ రైళ్లు మాత్రమే కాకుండా అనేక ఇతర రైళ్లు కూడా జాగరూకతతో కూడిన వేగంతో ప్రయాణిస్తున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. దీనితో పాటు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో కొన్ని చోట్ల రైళ్ల వేగాన్ని నియంత్రించాల్సి వచ్చిందని వారు చెప్పారు. భౌగోళిక పరిస్థితులు కూడా రైళ్ల వేగం తగ్గడానికి కారణమవుతున్నాయని వివరించారు.

కొంకణ్ రైల్వే పరిధిలోని చాలా ప్రాంతం ఘాట్లతో నిండి ఉంటుందని, అక్కడ రైళ్ల వేగం సహజంగానే తగ్గుతుందని అధికారులు తెలిపారు. ఉదాహరణకు ముంబయి సీఎస్ఎంటీ, మడ్‌గావ్ మధ్య నడుస్తున్న వందేభారత్ రైలు ఘాట్ మార్గంలోనే పయనిస్తుందని, తక్కువ ఎత్తున్న పర్వత శ్రేణి మీదుగా నడుస్తుందని చెప్పారు. అలాంటి ప్రదేశంలో వేగం పెంచితే భద్రత ప్రమాదంలో పడుతుందని అన్నారు. వర్షాకాలంలో పరిస్థితులు అనుకూలంగా ఉండవని, అప్పుడు గరిష్ట వేగాన్ని గంటకు 75 కిలోమీటర్లకే పరిమితం చేస్తామని తెలిపారు.

మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ ఆర్‌టీఐ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం 2020-21లో వందేభారత్ రైళ్లు సగటున గంటకు 84.48 కిలోమీటర్లు, 2021-22లో 81.38 కిలోమీటర్లు, 2022-23లో 76.25 కిలోమీటర్ల వేగంతో నడిచాయి. వందేభారత్ రైలు గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించ గలదు. అయితే దాని వేగం ఢిల్లీ-ఆగ్రా మార్గంలో మినహా దేశంలో ఎక్కడా 130 కిలోమీటర్లు దాటడం లేదు. కాగా వందేభారత్ రైళ్ల వేగాన్ని పెంచేందుకు ట్రాక్‌లను ఆధునీకరిస్తున్నామని ఓ అధికారి తెలిపారు. ఈ పనులు పూర్తయితే రైళ్ల వేగం గంటకు 250 కిలోమీటర్లకు పెరుగుతుందని చెప్పారు.

కొన్ని మార్గాల్లో వందేభారత్ రైళ్ల వేగం ఘోరంగా ఉంటోంది. డెహ్రాడూన్-ఆనంద్‌విహార్ (గంటకు 63.42 కిలోమీటర్లు), పాట్నా-రాంచీ (62.9 కిలోమీటర్లు), కోయంబత్తూరు-బెంగళూరు (58.11 కిలోమీటర్లు) రైళ్ల వేగం జాతీయ సగటు కంటే చాలా తక్కువగా ఉంటోంది. వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టి ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ ఏ మార్గంలోనూ ట్రాక్‌లను మార్చలేదు.

# 'ముస్లిం'కు నో ఛాన్స్

- ప్రమాణ స్వీకారంలో దక్కని అవకాశం
- ఇలా ఇదే తొలిసారి - 2014, 2019లలో మాత్రం ఒకే
- ఈ సారి ఎన్డీఏ మిత్రపక్షాల నుంచీ ఎంపీగా ఎన్నిక కాని ముస్లిం అభ్యర్థులు

**న్యూఢిల్లీ :** ప్రధాని మోడీ టీంలో మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం ముగిసింది. అయితే, ఇందులో ఏ ఒక్క ముస్లిం ఎంపీ కూడా లేడు. ఎన్నికల తర్వాత ఏ ముస్లిం ఎంపీ కూడా మంత్రిగా ప్రమాణం చేయకపోవడం బహుశా ఇదే తొలిసారి అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ నాయకుడు ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ రాజ్యసభకు తిరిగి ఎన్నిక కాకపోవటంతో పాత మంత్రివర్గంలోనూ ముస్లిం మంత్రి లేరని వారు గుర్తు చేస్తున్నారు.

సాధారణంగా.. ప్రతి సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి మండలి కూర్పులో కనీసం ఒక ముస్లిం ఎంపీ ఉంటారు. 2014లో ప్రధాని మోడీ తొలిసారి ప్రమాణ స్వీకారం చేసినప్పుడు నజ్మా హెప్తుల్లా మైనారిటీ వ్యవహారాల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2019లో ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ ప్రమాణస్వీకారం చేసి మైనారిటీ వ్యవహారాల మంత్రి అయ్యాడు.

18వ లోక్‌సభకు ఎన్డీఏ మిత్రపక్షాల నుంచి ముస్లిం అభ్యర్థి ఎవరూ ఎన్నిక కాకపోవటం కూడా ఈ మంత్రి మండలిలో ముస్లిం ప్రాతినిధ్యం లేకపోవడానికి ఒక కారణంగా రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. దిగువ సభకు ఎన్నికైన 24 మంది ముస్లిం ఎంపీలలో ఇండియా కూటమికి(టీఎంసీతో కలుపుకుంటే), ఎంఐఎంకు చెందినవారున్నారు.

ఇందులో స్వతంత్రులూ ఉన్నారు. 2004, 2009లో యూపీఏ రెండు దఫాల్లో మంత్రి మండలిలో వరుసగా నలుగురు, ఐదుగురు ముస్లిం ఎంపీలు ఉన్నారు. 1999లో కూడా, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలోని మంత్రి మండలిలో ఇద్దరు ముస్లింలు షానవాజ్ హుస్సేన్, ఒమర్ అబ్దుల్లాలు మంత్రులుగా ఎంపికయ్యారు. 1998లో వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ మంత్రిగా పని చేశారు.

# ప్రేమతో గెలవాలి

- విద్వేష రాజకీయం పని చేయదు
- ఇందుకు బీజేపీకి వచ్చిన సీట్లే నిదర్శనం
- పని చేసిన రాహుల్ 'మొహబ్బత్ కి దుకాణ్' నినాదం
- రాజకీయ నిపుణులు, మేధావులు

**న్యూఢిల్లీ :** మోడీ ప్రధానిగా మూడోసారి బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వచ్చింది. ఇప్పటి వరకు మోడీ ప్రభుత్వానికి ప్రతిపక్షాలతో పోరాటం ఉండేది. అయితే, కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుతో ఆయనకు స్వపక్షంలోనూ ప్రతిపక్షం తయారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే శాఖల కేటాయింపుల సంకీర్ణ ప్రభుత్వంలోని పార్టీల మధ్య అసంతృప్తులు, ఘర్షణలకు దారి తీస్తున్నాయని చెప్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాషాయ పార్టీ సీట్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. 543 మంది సభ్యులతో కూడిన లోక్‌సభలో మిత్రపక్షాలతో కలిసి 400 మార్కును చేరటానికి తీవ్రంగా శ్రమించింది. అయినా, ఆ పార్టీ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపో యింది. 240 సీట్లకే పరిమితమైంది. ఇది సంపూర్ణ మెజారిటీ మార్క్ 272 కంటే చాలా తక్కువ. ఒకప్పుడు అత్యంత శక్తివంతమైన బీజేపీ ఇప్పుడు మిత్రపక్షాల కోసం దిగిరాక తప్పటంలేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఎన్నికల ప్రచార సమయంలో మోడీని దైవ అవతారంగా కూడా కాషాయ శ్రేణులు చూపించాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మోడీ సంకీర్ణ భాగస్వాములపై ఆధారపడవలసి వచ్చిందని వారు చెప్తున్నారు.

### ద్వేషం వర్సెస్ ప్రేమ

2014, 2019లో బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు పార్టీ మద్దతుదారులలో ఆనందోత్సాహాలు కనిపించాయి. ఇప్పుడు మెజారిటీ తగ్గగానే వారు ఆగ్రహం, కోపంతో ఉన్నారు. ఏకంగా ఓట్లు వేయని కొన్ని కీలక రాష్ట్రాల ప్రజలను దూషించటం, తక్కువ చేసి మాట్లాడటం వంటివి చేస్తున్నారు. కాషాయపార్టీ, దాని అనుబంధ సోషల్ మీడియా ఖాతాల్లో ఇలాంటి వీడియోలు ఎక్కువగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. గెలిచిన సమయంలో చూపిన ప్రేమ అనేది ఓడిన సమయంలో ద్వేషంగా మారటం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

ప్రేమతో ప్రజలను చేరదీయాలనీ, ద్వేషం ఏ మాత్రమూ పని చేయదని అంటున్నారు. ఇదే విషయాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం పలు సందర్భాల్లో గుర్తు చేశారని చెప్తున్నారు. మోడీ పాలనలో అసమానతలూ తీవ్రమయ్యాయని చెప్తున్నారు. ఈ అసమానత మహమ్మారి తర్వాత అధికమైందని అంటున్నారు. "లాక్డౌన్ సమయంలో వలస కార్మికుల కష్టాలు, గంగానదిలో తేలుతున్న వేలాది శవాలు, దహన సంస్కారాల కోసం దాని తీరం వెంబడి మృతదేహాలు వరుసలో ఉన్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా కాలాన్ని నిర్ధారిస్తాయి. అయితే, అటువంటి పెద్ద మానవ విషాదం ఎన్నికల అంశంగా మారలేదు. ఆర్థిక సంక్షోభం సమస్య ద్వారా పరోక్షంగా మాత్రమే ప్రదర్శించబడింది" అని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

రాహుల్ గాంధీ.. 'నఫ్రత్ కే బజార్ మే మొహబ్బత్ కి దుకాన్' (ద్వేషపు మార్కెట్‌లో ప్రేమ దుకాణాన్ని ఏర్పాటు చేయడం) నినాదం గురించి ఎక్కువగా చెప్తూ వచ్చారు. ఇది రెండేండ్ల క్రితం భారత్ జోడో యాత్రలో రూపొందించబడింది. 'బుల్డోజర్ న్యాయం' అంటూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక వర్గాన్ని టార్గెట్ చేసుకుంటూ సాగిన అన్యాయాన్ని రాహుల్ చక్కగా ప్రశ్నించారని నిపుణులు చెప్తున్నారు. రాహుల్ ప్రచారాలు దేశ ప్రజలను ప్రభావితం చేశాయనీ, దీంతో బీజేపీకి తీరని నష్టం మిగిలిందని అంటున్నారు. ప్రేమతో చేసే రాజకీయాలు మాత్రమే ఎన్నికల్లో పని చేస్తాయనీ, ద్వేషించే సంస్కృతిని ప్రజలు తిరస్కరిస్తారనీ, ఇందుకు ప్రస్తుత ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఫలితాలే ప్రత్యక్ష ఉదాహరణ అని మేధావులు అంటున్నారు.

# మహిళా ఓటరు చైతన్యం !


- ప్రతి ఎన్నికలో పెరుగుతున్న పోలింగ్ శాతం
- తాజా సార్వత్రికంలోనూ 'ఓటెత్తిన' నారీమణులు
- చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం కోసం పోరాటం
- ఓటింగ్‌ను పెంచుతున్న సంక్షేమ పథకాలు

**న్యూఢిల్లీ :** దేశంలో ఎప్పుడు ఎక్కడ ఏ ఎన్నిక వచ్చినా రాజకీయ విశ్లేషకులు, మీడియా దృష్టి మాత్రం మహిళా ఓటర్ల పైనే ఉంటుంది. 2004 వరకూ మహిళలతో పోలిస్తే పురుషులే ఎక్కువగా ఓట్లు వేసే వారు. తదనంతర కాలంలో ఆ వ్యత్యాసం తగ్గుతూ వచ్చింది. 2009 ఎన్నికల్లో మహిళల్లో 55.8 శాతం, పురుషుల్లో 60.36 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మహిళలను అధిక సంఖ్యలో ఓటర్లుగా చేర్చడానికి ఎన్నికల కమిషన్ పలు చర్యలు చేపట్టింది. ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. అదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా మహిళా ఓటర్ల ప్రాధాన్యతను గుర్తించి వారి అవసరాలను తీర్చేలా తమ రాజకీయాలను సవరించుకున్నాయి.

2014 ఎన్నికల్లో మహిళా ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. దీంతో పురుషులు, మహిళల మధ్య ఓటింగ్ రెండు శాతానికి తగ్గిపోయింది. 2019 నాటికి ఆ వ్యత్యాసం మరింత తగ్గింది. మహిళా ఓటర్లలో 67.18 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా పురుషుల్లో 67.02 శాతం మంది ఓటేశారు. ఇటీవల ముగిసిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సైతం మొత్తం 64.2 కోట్ల మంది ఓటేయగా వారిలో 31.2 కోట్ల మంది మహిళలే. పురుషులు, మహిళల్లో ఓటింగ్ 66 శాతంగానే ఉండడం విశేషం.

### పేరు చెప్పడానికే ఇష్టపడలేదు

1951-52లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో 28 లక్షల మంది మహిళలు ఓటు వేయలేకపోయారు. ఎన్నికల అధికారులకు తమ పేర్లు చెప్పేందుకు వారు నిరాకరించడమే దీనికి కారణం. ఆయన తల్లిననో, ఆయన భార్యననో చెప్పడం తప్పించి వారు తమ పేర్లు మాత్రం వెల్లడించలేదు. ఇప్పుడు పరిస్థితిలో ఎంతో మార్పు వచ్చింది. గతంలో ఎన్నడూ ఓటు వేయని వృద్ధులు కూడా తొలిసారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. 'ప్రభుత్వం మా కోసం పని చేయాలంటే మేము విధిగా ఓటు వేయాలి కదా' అని ఓ వృద్ధురాలు వ్యాఖ్యానించారు.




### ఎన్ని అవరోధాలు ఎదురైనా...

మన దేశంలో పురుషుల ఓటింగ్ శాతంలో పెద్దగా పెరుగుదల లేకపోయినా లేదా తగ్గినా మహిళల్లో మాత్రం పెరుగుదల కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మహిళలు తమ రోజువారీ జీవితంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక అవరోధాలు ఎదుర్కొంటున్నప్పటికీ ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో మాత్రం వెనకడుగు వేయడం లేదు. ఇందుకు కారణం ఏమిటి? మహిళల్లో ఎందుకింత చైతన్యం వచ్చింది? ఈ ప్రశ్నలకు జవాబుగా రాజకీయ విశ్లేషకులు పలు కారణాలు చెబుతున్నారు.

### కారణాలు ఇవే

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం ఆశించిన స్థాయిలో పెరగడం లేదు. 18వ లోక్‌సభలో కూడా మొత్తం సభ్యుల్లో 13 శాతం మంది మాత్రమే మహిళలు ఉన్నారు. 2019లో వీరి సంఖ్య 15 శాతం. రాష్ట్ర శాసనసభల్లో అయితే మహిళల ప్రాతినిధ్యం కేవలం 9 శాతం మాత్రమే. అయితే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలులో ఉండడంతో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగానే ఉంది. ఇటీవల మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంతో రాబోయే కాలంలో చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం మరింత పెరగబోతోంది. మరోవైపు మహిళల్లో అక్షరాస్యత కూడా పెరుగుతోంది. 1991లో మహిళల్లో అక్షరాస్యత 39.4 శాతం ఉంటే 2011లో అది 64.63 శాతానికి పెరిగింది. మహిళా ఓటర్ల సంఖ్య పెరగడానికి వలసలు కూడా ఓ కారణమే. పురుషులు ఉపాధి కోసం పట్టణ ప్రాంతాలకు వలస పోతుంటే మహిళలు మాత్రం గ్రామాల్లోనే ఉంటున్నారు. దీంతో వారి ఓటింగ్ శాతం ఎక్కువగా ఉంటోంది. కాగా స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలు కూడా ఓట్లు వేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కేంద్రంతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళల సంక్షేమంపై దృష్టి సారించి పలు పథకాలు అమలు చేస్తున్నాయి. సబ్సిడీలు, రాయితీలతో వారికి ఆర్థికంగా సాయపడుతున్నాయి. ఇటీవల మహిళా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా సొమ్మును జమ చేస్తున్నాయి. ఇవన్నీ మహిళా ఓటర్ల పెరుగుదలకు కారణమని పరిశీలకులు చెబుతున్నారు.

# 'సంకీర్ణం' నడుస్తుందా?

## మోడీ ముందు పలు సవాళ్లు

- టీడీపీ, జేడీ(యూ)ల నుంచి పలు డిమాండ్లు ఎదరయ్యే అవకాశం
- ఇకపై లోక్‌సభలో ఏకపక్ష నిర్ణయాలు అసాధ్యం: రాజకీయ నిపుణులు, విశ్లేషకులు

**న్యూఢిల్లీ :** కేంద్రంలో రెండు సార్లు సంపూర్ణ మెజారిటీ రావటంతో పదేండ్ల పాటు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగిన మోడీ పాలనకు సంకీర్ణం షాకివ్వనున్నదా? మిత్రపక్షాలతో ఆయనకు కొత్త తల నొప్పులు వచ్చే అవకాశం ఉన్నదా? లోక్‌సభలో బిల్లుల ఆమోదానికి ఈ సారి అడ్డకుంలు తప్పవా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. మోడీ వరుసగా మూడోసారి ప్రధానిగా ఎన్నికైన నేపథ్యంలో, ఈసారి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చలు నడుస్తున్నాయి.

బీజేపీ దివంగత నేత అటల్ బిహారీ వాజ్‌పేయి 1996, 1998, 1999లో తాను ప్రధానిగా ఉన్న సమయంలో సంకీర్ణ ప్రభుత్వాలను నడిపారు. మరోవైపు మోడీ గుజరాత్‌లో (2001 నుంచి 2014 వరకు), గత 10 సంవత్సరాలుగా కేంద్రంలోనూ ఎప్పుడూ మెజారిటీ ప్రభుత్వాలనే నడుపుతున్నారు.అయితే, జూన్ 4న ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవటంతో, మోడీకి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పర్చక తప్పని పరిస్థితి ఎదురైంది. తాను సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నడుపుతాననీ, "సంకీర్ణ ధర్మం" నెరవేరుస్తానని ప్రధాని చెప్పినట్టుగా కాషాయనాయకులు చెప్తున్నారు. ప్రస్తు పరిస్థితి రాజకీయంగా సుస్థిరంగా ఉన్నదని చూపించటానికి తన పాత, అనుభవజ్ఞులైన మంత్రివర్గ సహచరులలో చాలా మందిని మంత్రి వర్గంలోకి తీసుకోవటం చేశారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


(ఫైల్)

ఏపీ నుంచి టీడీపీ (16 మంది ఎంపీలు), బీహార్ నుంచి జనతాదళ్-యునైటెడ్ (12) కీలక పాత్రధారులుగా అవతరిం చినప్పటికీ, వారు ఏమాత్రం అడుగు ముందుకు వేయకపో యినా.. మోడీ సంకీర్ణ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగలక మానదని చెప్తున్నారు. చంద్రబాబు నాయుడు తన రాష్ట్రానికి, రాజధాని అమరావతికి ఆర్థిక ప్యాకేజీ కోసం చూస్తున్నారనీ, ఇది ఆసక్తికర అంశమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నితీష్ కుమార్ పార్టీకి తక్కువ (12) ఎంపీలు ఉన్నప్పటికీ రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆయన తన డిమాండ్ల ను వినిపిస్తారని చెప్తున్నారు. ప్రత్యేక హోదా అనే అంశం ఏపీ కంటే ముందు నుంచి బీహార్‌లోనే తీవ్రంగా చర్చకు నడిచిన అంశమని చెప్తున్నారు.

మోడీ తన మంత్రులను ఎన్నుకునే ప్రధాన అధికారాన్ని కూడా వదులుకున్నారనే వార్తలు వినిపిస్తున్నాయనీ, ఇది సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన మొదటి వెనకడుగని రాజకీయ పరిశీల కులు అంటున్నారు. అమిత్ షాతో పాటు, బీజేపీ అధ్య క్షుడు జె.పి నడ్డా.. ఎన్డీయే-3లో మంత్రులుగా ఉండే వారంద రినీ పిలిపిస్తూ సమన్వయకర్త పాత్రను పోషిస్తున్నట్టు సమాచారం.

### సవాళ్లు

మోడీకి పలు అంశాల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నది. ఆయన మిత్రపక్షాలను వెంట తీసుకెళ్లాలి. క్యాబినెట్ బెర్త్‌లలో అందరికీ సముచిత ప్రాధాన్యం కల్పించాలి. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎమోషనల్ పోల్ ఇష్యూ ఉద్భవించిన అగ్నిపథ్ స్కీమ్‌ను సమీక్షించాలని జేడీ(యూ) వంటి మిత్రపక్షాలు పట్టుబట్టినట్టు వార్తలు వచ్చాయి. యూనిఫాం సివిల్ కోడ్(యూసీసీ), 'ఒక దేశం, ఒకే ఎన్నికలు' చట్టాలుగా మారటం చాలా కష్టం. జాతీయ కుల గణన కోసం నితీష్ కుమార్ డిమాండ్‌తో బీజేపీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలని విశ్లేషకులు చెప్తున్నారు. ఇక ఏపీలో (ఓబీసీ కోటా కింద) ఉన్న ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్‌ను కల్పిస్తామనీ, ఆ హామీని వదులుకునే ప్రసక్తే లేదని టీడీపీ ఇప్పటికే స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో, మత ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ.. అలాంటి కోటాను ఎత్తివేస్తామని చెప్పిన విషయం విదితమే. ఇప్పుడు ఇది జాతీయాంశంగా మారే అవకాశమున్నదని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. లోక్‌సభలో బలపడిన ప్రతిపక్షం నుంచి మోడీకి మరో సవాలు ఎదురవ్వనున్నది. సభలో 232 మంది సభ్యులతో పెద్ద శక్తిగా ప్రతిపక్షం తయారైంది. గత టర్మ్‌లో జరిగినట్టుగా ఎటువంటి చర్చ లేకుండా చట్టాలను రూపొందించటం, సభ్యులను అనర్హులుగా ప్రకటించటం, సస్పెండ్ చేయటం మోడీ సర్కారుకు చాలా కష్టమని నిపుణులు చెప్తున్నారు.

ఒక మంచిపని చేసి ఊరుకో.. దాని బాగోగులను చర్చించాల్సింది ఇతరులు, నువ్వుకాదు -పైథాగరస్


సంపాదకీయం

# 'సంకీర్ణ స్ఫూర్తి సాగేనా..!'

సంపూర్ణ ఆధిపత్యం పోయి... సంకీర్ణ సర్కారు ఆదివారం కొలువుదీరింది. తమ మేనిఫెస్టో విడుదల సందర్భంలో "పూర్తి మెజార్టీతో బలమైన ప్రభుత్వం అవసరం" అని మోడీ ఇచ్చిన పిలుపును ప్రజలు పట్టించుకోలేదు. " ఇస్ బార్ చార్ సౌ పార్" నినాదాన్ని తిప్పి కొట్టి "ఇస్ బార్ దోసౌ పార్" అంటూ ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారు. తొలిసారి సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహిస్తున్న మోడీ ... మిత్రపక్షాలను కలుపుకొని వెళ్లడంలో ఏమేరకు సఫలీకృతం అవుతారో వేచిచూడాలి. గడిచిన రెండు దఫాలు మందబలంతో తమ మాటే శాసనంగా సభలో చర్చకు సైతం ఆస్కారం లేకుండానే బిల్లులను చట్ట రూపంలోకి తీసుకొచ్చారు. కానీ, మూడోసారి అధికారం చేపట్టిన కాషాయ పార్టీకి తమ మాట నెగ్గించుకోవడం ఈ సారి నల్లేరుపై నడకైతే కాబోదు. అంతేకాదు, లోక్‌సభలో ఎన్డీయేకు ధీటుగా 'ఇండియా' బ్లాక్ ఉండటం కూడా బీజేపీకి కొరుకుడు పడని అంశం. సంకీర్ణ ప్రభుత్వాలను ఎన్నుకోవడమే మన ప్రజల మహా పాపమైనట్టు, అది దేశాభివృద్ధికి ఆటంకమైనట్టు 'గోడీ' మీడియా కథనాలల్లుతోంది. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ,ఆస్ట్రియా, గ్రీస్ వంటి డజన్ల కొద్ది పశ్చిమ దేశాల్లో సంకీర్ణాలే ఉన్నాయి. జపాన్, ఇండోనేషియా వంటి తూర్పు ఆసియా దేశాల్లోను సంకీర్ణ ప్రభుత్వాలే ఉన్నాయి.

> చంద్రబాబు కానీ, నితీష్ కానీ ఇప్పటికిప్పుడు ఎన్డీయే నుంచి బయటకు రాకపోవచ్చు. ఒకవేళ వచ్చినా నయానో భయానో ఆ పార్టీలను లొంగదీసుకోవడం బీజేపీ పరివారానికి కొత్తేమీ కాదు. అయిన ఎన్డీయే సర్కారుకు ఢోకా ఏమీ లేదని అనుకోలేం. ఈఏడాది అక్టోబర్‌లో జరగనున్న మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానా రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు చాలా కీలకం. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ బలం పుంజుకుంటేనే... బీజేపీ బాగా దెబ్బతింది. ఇదే పరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చోటు చేసుకుంటే కచ్చితంగా మోడీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయ్యే అవకాశాలను కొట్టిపారేయలేం.

సంప్రదాయానికి భిన్నంగా తక్కువ స్థానాలిచ్చిన ఉత్తరాదితో పోలిస్తే...సగానికిపైగా స్థానాలిచ్చిన తూర్పు జోన్, ఆశించినదానికి మించి ఇచ్చిన తెలుగు రాష్ట్రాలు బీజేపీకి భుజాలు కాశాయి. పశ్చిమ జోన్‌లోని మహారాష్ట్రలో ఫిరాయింపులను ప్రోత్సహించి రెండు ప్రధాన పార్టీల్లో చీలిక తెచ్చినా అక్కడ ఎన్డీయే దెబ్బతిన్నది. సగం స్థానాలు కూడా సాధించలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ ఇది బీజేపీని వణికిస్తోంది. ఎన్సీపీ(అజిత్) పోటీచేసిన అయిదింటిలో రెండు స్థానాల్లోనే గెలవడంతో ఈ గ్రూపునకి ఒక స్వతంత్ర మంత్రిత్వ శాఖే




కేటాయిస్తామన్న బీజేపీ ప్రతిపాదనను అజిత్ పవార్ తిరస్కరించి క్యాబినెట్ హోదాకై పట్టుపట్టారు. బీజేపీ వాటిని ఉడత ఊపుడుగానే చూసిందే తప్ప పట్టించుకోలేదు. ఈ పరిణామం ఆదిలోనే హంసపాదులా ఈ సంకీర్ణ సర్కారు మనుగడను ప్రశ్నార్థకం చేస్తుంది.

ఎన్డీయే కూటమిగా ఇప్పటికీ 292 స్థానాలున్నా...నితీశ్ కుమార్, చంద్రబాబు వంటి ఊగిసలాట మనస్తత్వం గల భాగస్వాములున్న చోట ఏదైనా జరగొచ్చన్న భయాందోళనలు బీజేపీకి ఉండటం సహజమే. అందులోనూ నితీశ్ ఎప్పటి నుంచో కోరుకుంటున్నది ప్రధాని పదవి. దానికి నేడు ప్రత్యేక హోదా డిమాండ్ తెరపైకి తెచ్చారు. బాబు సైతం హోదా కోసం పట్టుబట్టే అవకాశం లేకపో లేదు. గతంలో లాగా అదే అంశంపై బీజేపీతో విభేదించి తమ మద్దతు వెనుకు తీసుకునే అవకాశమూ లేకపోలేదు. మొత్తానికి 'అబ్ కీ బార్ మోడీ సర్కార్' అన్న నినాదాన్ని సవరించుకుని 'అబ్ కీ బార్ కూటమి సర్కార్' అనక తప్పట్లేదు. ఆ పార్టీ కలలు కంటున్న " ఉమ్మడి పౌరస్మృతి " అమలు గానీ, " జమిలి ఎన్నికలు" గానీ ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటుకు భుజం కాసిన పార్టీలకు అవి ప్రాధాన్యతాంశాలు కానేకావు. కాబట్టి వివాదాల తేనె తుట్టెను కదపకుండా ముందుకు సాగాల్సిన అనివార్యత బీజేపీకి ఉండచ్చు.

చంద్రబాబు కానీ, నితీష్ కానీ ఇప్పటికిప్పుడు ఎన్డీయే నుంచి బయటకు రాకపోవచ్చు. ఒకవేళ వచ్చినా నయానో భయానో ఆ పార్టీలను లొంగదీసుకోవడం బీజేపీ పరివారానికి కొత్తేమీ కాదు. అయిన ఎన్డీయే సర్కారుకు ఢోకా ఏమీ లేదని అనుకోలేం. ఈఏడాది అక్టోబర్‌లో జరగనున్న మహారాష్ట్ర, జార్ఖండ్, హర్యానా రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు చాలా కీలకం. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా బ్లాక్ బలం పుంజుకుంటేనే... బీజేపీ బాగా దెబ్బతింది. ఇదే పరిస్థితి అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చోటు చేసుకుంటే కచ్చితంగా మోడీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలయ్యే అవకాశాలను కొట్టిపారేయలేం. అప్పుడు కమలదళంలో అలకలు, భాగస్వామ్య పక్షాలలో లుకలుకలు మొదలవుతాయి. డబుల్ కన్ఫర్మేషన్ కోసం ఎదురుచూసే రాజకీయ పార్టీలు ఇండియా బ్లాక్ వైపు చూసే అవకాశం లేకపోలేదు. ప్రశాంత్ కిషోర్ విశ్లేషణ సైతం ఇందుకు బలాన్ని చేకూరుస్తుంది. ఇండియా బ్లాక్ కూడా తన బలాన్ని కాపాడుకుంటూనే రాజకీయ నిబద్ధతతో వ్యవహరించాల్సిన సందర్భం ఇది.

మొత్తానికి ఉత్తరాదిలో భావోద్వేగాల కన్నా నిరుద్యోగం, అధిక ధరలు, పడిపోయిన జీవనప్రమాణాలు వగైరా అంశాలు చర్చలోకొచ్చాయి. ఓటింగ్ లోనూ వాటి ప్రభావం కనబడింది. ఇది ఆహ్వానించదగ్గ విషయం. వచ్చే ఏడాది రాబోయే 16 ఫైనాన్స్ కమిషన్ నివేదిక, ఆ మరుసటేడు లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన, ఫెడరల్ వ్యవస్థపై సాగే చర్చ కీలకమైనవి. ఈ అంశాల విషయంలో ఏకపక్ష నిర్ణయాలకు బదులు అందరినీ సంప్రదించక తప్పని స్థితి ఏర్పడటం హర్షించదగ్గ పరిమాణం. దేశ ప్రజానీకం ప్రదర్శించిన విజ్ఞతనూ, దానివెనకున్న స్ఫూర్తినీ రాజకీయ పక్షాలన్నీ గ్రహించాలి.

# ఎన్నికల తీర్పు.. ఒక ముందడుగు.. అయినా పోరు కొనసాగాల్సిందే

2024 సార్వత్రిక ఎన్నికల తీర్పు ప్రత్యేకంగా చెప్పుకోదగింది. తాము ప్రజాస్వామ్యానికీ రాజ్యాంగానికీ ఎంత విలువ ఇస్తామో ఈ తీర్పు ద్వారా ప్రజలు చాటి చెప్పారు. 2014లోనూ 2019లోనూ పరిపూర్ణ ఆధిక్యత తెచ్చుకున్న బీజేపీకి ఈ సారి ప్రజలు ఆ అవకాశం నిరాకరించారు. 303 స్థానాలున్న బీజేపీ సీట్ల సంఖ్య ఈసారి 240కి పడిపోయింది. అంటే 21 శాతం తగ్గింది. ఎన్డీయేకు 292, 'ఇండియా' వేదికకు 234 స్థానాలు వచ్చాయి.




మోడీ పదేండ్ల పాలన నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ పాలన మొత్తం లక్షణం నియంతృత్వ పోకడలతో హిందూత్వ మతతత్వ ఎజెండాను అమలు జరిగింది. రాజ్యాంగ వ్యవస్థలో ప్రతి అంగమూ దిగ్బంధానికి గురైంది. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట పెట్టుకోవడానికి దారితీసింది. ఎన్నికల సన్నాహక దశలోనే ఇది ప్రతిబింబించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా పెట్టుకుని దాడి చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు జైళ్ల పాలయ్యారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం) వంటి రాజకీయ పక్షాలపై కక్ష సాధింపు సాగింది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రతిపక్షానికి సమాన అవకాశం లేకుండా పోయింది. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ శోచనీయమైన పాత్ర పోషించింది. వెన్నెముక లేని కమిషనర్లతో నియమించబడిన ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళి ఘోర ఉల్లంఘనలను శిక్షించడంలో గట్టిగా నిలబడలేక విఫలమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాలలో ముస్లింలపై విషం కక్కుతున్నా హద్దు అదుపూ చేయలేకపోయింది. పోలింగ్ శాతానికి సంబంధించిన లెక్కలను క్రోడీకరించడంలో పారదర్శకత చూపించలేక అనవసర సందేహాలకూ తావిచ్చింది. ఈ కీలక రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయతకు విఘాతమేర్పడింది. కార్పొరేట్ మీడియా వరణాన్ని పూర్తిగా బీజేపీ గుత్తాధిపత్యంలోకి తెచ్చేసుకుంది. సోషల్ మీడియాలోనూ భారీ వనరులు గుమ్మరించింది. ప్రచారంలోనూ ఓటర్లకు పంచిపెట్టడం కోసమూ రూ.వేల కోట్లు వెచ్చించింది.

> హిందూత్వ రాజకీయాలకు ఉత్తర ప్రదేశ్ గుండెకాయ లాంటిది. అయోధ్యలో రామమందిరం హిందూ దురభిమాన ఎజెండాకు ప్రతీకలాటిది. ఇవన్నీ వున్నా బీజేపీ ఓట్లు తొమ్మిది శాతం తగ్గిపోయాయి. నిరుద్యోగ సమస్య మూకుమ్మడి ప్రభావం, ధరల పెరుగుదల, రైతుల అసంతృప్తి, అగ్నివీర్ పథకంపై యువత అసంతృప్తి, పరీక్షా పత్రాల లీకేజి వంటి అంశాలే మతతత్వ సమీకరణను మించిన ప్రభావం చూపించాయి. సమాజ్‌వాది పార్టీ చాకచక్యంగా నడిపిన కుల సమీకరణ రాజకీయాలు ఇందుకు తోడైనాయి. అయోధ్యకు నెలవుగా వున్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించే బీజేపీ సభ్యుడు ఓడిపోవడం ఓటరు ఎంత దూరమైనారో కళ్లకు కట్టే కఠోర వాస్తవంగా నిలిచింది.

## సమస్యలు ముందుకు

ఈ మొత్తం ప్రచారంలో మోడీ, ఆయన హంగుదార్లు 'ఇండియా' వేదికలోని పార్టీల పట్ల బెదిరింపులూ మోసగింపు ఎత్తుగడలకు పాల్పడ్డారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులలోనే 'ఇండియా' వేదిక పార్టీలు ఎన్నికల ప్రచారం నిర్వహించవలసి వచ్చింది. మోడీ పచ్చి మతోన్మాద పల్లవికి వ్యతిరేకంగా ప్రతిపక్షం నిరుద్యోగం, ఉద్యోగాలు, ధరల పెరుగుదల, వ్యవసాయ సంక్షోభం వంటి అంశాలను ముందుకు తెచ్చింది. హిందూత్వ శక్తుల నుంచి ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ఎదురవుతున్న ప్రమాదాలపై దృష్టి సారించేలా చేసింది. మొట్టమొదటి సారిగా రాజ్యాంగ రక్షణ అంశం విశాల ప్రజారాశులను మరీ ముఖ్యంగా దళితులను ఆకట్టుకుంది. బీజేపీ మెజార్టీ కోల్పోవడంలో ఉత్తర ప్రదేశ్‌లో దానికి తగిలిన ఎదురుదెబ్బ కీలకమైంది. అక్కడున్న 80 స్థానాలలోనూ గతంలో 62 వస్తే ప్రస్తుతం 33 మాత్రమే పొందగలిగింది. హిందూత్వ రాజకీయాలకు ఉత్తర ప్రదేశ్ గుండెకాయ లాంటిది. అయోధ్యలో రామమందిరం హిందూ దురభిమాన ఎజెండాకు ప్రతీకలాటిది. ఇవన్నీ వున్నా బీజేపీ ఓట్లు తొమ్మిది శాతం తగ్గిపోయాయి. నిరుద్యోగ సమస్య మూకుమ్మడి ప్రభావం, ధరల పెరుగుదల, రైతుల అసంతృప్తి, అగ్నివీర్ పథకంపై యువత అసంతృప్తి, పరీక్షా పత్రాల లీకేజి వంటి అంశాలే మతతత్వ సమీకరణను

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

మించిన ప్రభావం చూపించాయి. సమాజ్‌వాది పార్టీ చాకచక్యంగా నడిపిన కుల సమీకరణ రాజకీయాలు ఇందుకు తోడైనాయి. అయోధ్యకు నెలవుగా వున్న ఫైజాబాద్ లోక్‌సభ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహించే బీజేపీ సభ్యుడు ఓడిపోవడం ఓటరు ఎంత దూరమైనారో కళ్లకు కట్టే కఠోర వాస్తవంగా నిలిచింది.

## ఎగ్జిట్ ప్రహసనం

ఏడవ చివరి దశ పోలింగ్ ముగిశాక వెల్లువగా వచ్చిన ఎగ్జిట్‌పోల్స్ ఎన్డీయే గొప్ప విజయం సాధించబోతున్నదన్న చిత్రణ ఇచ్చాయి. సగటున చూస్తే బీజేపీకి కనీసంగా 367 వస్తాయని చెప్పాయి. ప్రతిపక్షాలను డీలా పడేసి పాలక పార్టీ ఆధిపత్యానికి కొమ్ము కాయడానికి ప్రయోగించిన ఆయధాలే ఇవి. మరింత లోతైన ఉద్దేశం మీడియా కార్పొరేట్ కూటమితో స్టాక్ మార్కెట్‌లో లాభాలు కొల్లగొట్టడం. దీనంతటి వల్ల ముంబాయి స్టాక్ ఎక్స్‌చేంజిలో మదుపరుల పెట్టుబడి రూ.14 లక్షల కోట్లు పెరిగింది.

## ఏపీ, ఒడిషా పాఠాలు

పార్లమెంటుతోపాటు శాసనసభ ఎన్నికలు కూడా జరిగిన ఒడిషాలో బిజూ జనతాదళ్, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌సిపి ఈ ఎన్నికల్లో అధికారం కోల్పోయాయి. అవి లోక్‌సభ ఎన్నికలలో దెబ్బ తినడమేగాక రాష్ట్ర ప్రభుత్వాలను కూడా పోగొట్టుకున్నాయి. ఒడిషాలోని 21 లోక్‌సభ స్థానాలలో బీజేపీ 20 స్థానాలు తెచ్చుకోవడమే గాక శాసనసభలోనూ మెజార్టీ తెచ్చుకుంది. మోడీ ప్రభుత్వంతో జతకట్టే లేదా వత్తాసునిచ్చే ప్రాంతీయ పార్టీలకు ఈ రెండు రాష్ట్రాలూ ఒక గుణపాఠం నేర్పుతున్నాయి. బీజేపీని గట్టిగా వ్యతిరేకించే ప్రాంతీయ పార్టీలు డిఎంకె, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జెడి వంటివే నిలదొక్కుకుని మరింత బలోపేతమయ్యాయి.

## బాహుబలి బదాబదలు

నరేంద్ర మోడీ స్వయంగానూ బీజేపీగానూ ఎంతో శ్రమించి పెంచిన బాహుబలి ప్రచార చిత్రాన్ని మొత్తంగా ఈ తీర్పు నేలకు దించింది. బీజేపీ ఇంత గట్టి దెబ్బ తిందంటే దానికి పూర్తి కారకుడు మోడీనే. దీని వెనక అసలు కుట్రదారి బీజేపీనే. ఆ పార్టీ ఎన్నికల ప్రణాళిక కూడా మోడీకే గ్యారంటీ అని నామకరణమైంది. మోడీ చుట్టూ సృష్టించబడిన అజేయత్వం కథలు కకావికలైపోయాయి. ఎన్డీయే మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటుతోనైనా మోడీ, అమిత్‌షాల బరితెగింపు పోకడలకు కళ్లెం పడుతుందని ఆశించాలి. ఎన్డీయేకు మూడింట రెండు వంతుల బలమేమీ వుండబోదు. ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి అనర్థక పథకాలను తీసుకొచ్చే ఆలోచనలు దీంతో చిన్నాభిన్నమైనట్టే. మూడో దఫా అధికారంలోకి రాగానే ఏక కాలంలో ఎన్నికల వ్యవస్థ తీసుకొస్తామని అమిత్‌షా వాగ్దానం చేశారు. దానికోసం అవసరమైన అనేక రాజ్యాంగ సవరణలు తీసుకొస్తామన్న ఆయన మాట ఇక అమలు జరిగేది కాదు.

## 'ఇండియా' అనుభవాలు

ఏమైనా నిరంతరం అప్రమత్తంగా వుండటం ఇప్పటికీ అవసరమే. ఎందుకంటే నిరంకుశ హిందూత్వ లక్షణాలు బీజేపీ ఆర్ఎస్ఎస్ కూటమి జన్యుధాతువుల్లోనే వున్నాయి. తమ ఎజెండాను ముందుకు నెట్టడానికి ప్రత్యక్షంగా కాకపోతే రహస్యంగా మార్గాలు నిరంతరం వారు అన్వేషిస్తూనే ఉంటారు. ఈ కారణంగానే పార్లమెంటులో, అంతకంటే ముఖ్యంగా సభ వెలుపలా సమైక్య ప్రతిపక్షం పాత్ర కీలకమవుతుంది. 'ఇండియా' వేదిక పార్టీలు ఒక ఉమ్మడి వేదిక ద్వారా సమన్వయాన్ని మెరుగుపర్చుకుని పనిచేయాల్సి ఉంటుంది. 'ఇండియా' కలయిక పార్టీల కొద్ది మాసాల అనుభవాన్ని గమనిస్తే ఒక కచ్చితమైన కూటమిగా గాక విశాల వేదికగా వ్యవహరించడం ఉపయుక్తమని తేలింది. వైవిధ్యాలనూ, పరస్పరం పోలి వుండే రాజకీయ కార్యక్రమాలు, విధానాలను వేదిక ఇముడ్చుకునే వీలు కలిగింది. ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్యతత్వానికి కట్టుబాట్లు సూత్రాలుగా పనిచేయాలి. నిరంకుశ మతతత్వ ప్రమాదంపై పోరాటం ఎంత మాత్రం ముగియలేదు.

> ఏమైనా నిరంతరం అప్రమత్తంగా వుండటం ఇప్పటికీ అవసరమే. ఎందుకంటే నిరంకుశ హిందూత్వ లక్షణాలు బీజేపీ ఆర్ఎస్ఎస్ కూటమి జన్యుధాతువుల్లోనే వున్నాయి. తమ ఎజెండాను ముందుకు నెట్టడానికి ప్రత్యక్షంగా కాకపోతే రహస్యంగా మార్గాలు నిరంతరం వారు అన్వేషిస్తూనే ఉంటారు. ఈ కారణంగానే పార్లమెంటులో, అంతకంటే ముఖ్యంగా సభ వెలుపలా సమైక్య ప్రతిపక్షం పాత్ర కీలకమవుతుంది. 'ఇండియా' వేదిక పార్టీలు ఒక ఉమ్మడి వేదిక ద్వారా సమన్వయాన్ని మెరుగుపర్చుకుని పనిచేయాల్సి ఉంటుంది. 'ఇండియా' కలయిక పార్టీల కొద్ది మాసాల అనుభవాన్ని గమనిస్తే ఒక కచ్చితమైన కూటమిగా గాక విశాల వేదికగా వ్యవహరించడం ఉపయుక్తమని తేలింది.

## వామపక్షాలు బలోపేతం కోసం

'ఇండియా' వేదిక సాధించిన విజయంలో భాగస్వాములైన సీపీఐ(ఎం), వామపక్షాలు తమ తమ పార్టీల ఎన్నికల ఫలితాలను విమర్శనాత్మకంగా సమీక్షించుకోవాల్సి వుంటుంది. వామపక్షాల సీట్ల సంఖ్యలో స్వల్పమైన పెరుగుదల వచ్చింది. గత సభలో అయిదు సీట్లుండగా ఇప్పుడవి ఎనిమిదికి చేరాయి. సీపీఐ(ఎం) నాలుగు, సిపిఐ రెండు, సీపీఐ (ఎంఎల్) రెండు తెచ్చుకున్నాయి. కేరళలో సీపీఐ(ఎం), ఎల్‌డిఎఫ్‌లు మరిన్ని సీట్లు తెచ్చుకోగలమని భావించగా వచ్చిన ఫలితాలు నిరుత్సాహపరిచేవిగా వున్నాయి. ఇందుకు కారణాలేమిటో ఆత్మ విమర్శనా పూర్వక పరిశీలన జరగాలి. లోపాలను గుర్తించాలి. రానున్న రోజుల్లో వామపక్షం మరింత బలోపేతం కావడం అత్యంత ప్రాధాన్యత గల అంశం. ఎందుకంటే హిందూత్వ కార్పొరేట్ శక్తుల కూటమిపై సమరం మరింత ఉధృతం కావడం అనివార్యం.

**(జూన్ 9 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)**

'నీవు చేసిన పాపం నీడలా నీవెంటే వస్తుంది' - భగవద్గీత శ్లోకం.

చాలామంది రాజకీయనేతలకు ఫలితాలు అలానే అర్థమవుతున్నాయి. కానీ బాలీవుడ్ సెలబ్రిటీ తార కంగనా రౌనత్‌కు మరో రూపేణా అర్థమయింది.

ఢిల్లీ వెళ్ళేందుకు గురువారం నాడు ఛండీఘడ్ విమానాశ్రమానికి వచ్చిన కంగనాకు ఈ చేదు అనుభవం ఎదురయింది. ఎయిర్ పోర్టులో సెక్యూరిటీ చెక్‌ను పూర్తి చేసుకుని లోపలికి వెళ్తుంటే ఓ మహిళా కానిస్టేబుల్ ఆమెకు హఠాత్తుగా ఎదురొచ్చి చెంప చెళ్ళుమనిపించింది.

'నా రైతులకూ మద్దతుగా నేనీ పని చేసా...!' అని ఘాటుగా జవాబిచ్చింది.

నాలుగేళ్ళ క్రితం భారత రైతాంగానికి వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం మూడు నల్లచట్టాలను తీసుకువచ్చింది. కొందరు వాటిని నిస్సిగ్గుగా సమర్థించారు. ఆ చట్టాలను భేషరతుగా రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఎండనకా వాననకా చలిగాలులను లెక్కచేయకుండా, చివరకు నీటిఫిరంగులు, భాష్పవాయువులు, లాఠీచార్జీ వంటి పోలీసు దమనకాండను సైతం ఎదుర్కొని వేల సంఖ్యల్లో రైతులు నెలల తరబడి రాజధాని రోడ్లపై బైటాయించారు.

అప్పుడు ఆ రైతులను దూషిస్తూ వీళ్ళంతా కేవలం రూ.100ల కోసం వచ్చిన బాపతుగాళ్ళంటూ కంగనా కించపరిచారు. "ఆనాడు ధర్నా చేసిన వారిలో మా అమ్మ కూడా ఉన్నది. మా అమ్మ రైతు. మా అన్న రైతు. మాది రైతు కుటుంబం. ఆమెకు నిజం తెలిస్తే, ఓ రైతులాగా ఆమె రోడ్డుపై కూర్చొని ధర్నా చేయగలదా...? అంటూ ఆ మహిళా కానిస్టేబుల్ ఆక్రోశంతో ప్రశ్నించింది.

ఇప్పుడు ఆ వీడియో వైరల్ అవుతూ 'భారత్‌కి భేటి' అనే ప్రశంసల పాటతో మోగుతుంది..

కంగనా రౌనత్ ఎంపీ కూడా. అయినా ఆ కానిస్టేబుల్ ఆమెపై చేయి చేసుకుంది. పంజాబ్‌లో ఉగ్రవాదం, హింసాత్మక ఘటనలు పెట్రేగిపోతున్నాయని కంగనా అంటున్నది.

సదరు కానిస్టేబుల్ కుల్వీందర్ కౌర్‌ను సస్పెండు చేసి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించామని హర్యానా ముఖ్యమంత్రి

# ఫలితం ఇలా కూడా...

నయాబ్ సింగ్ సైనీ చెప్పారు. ఘటన ఎయిర్‌పోర్ట్‌లో జరిగింది గనుక, ఆ కానిస్టేబుల్ సి.ఐ.ఎస్.ఎఫ్ ఉద్యోగి గనుక, కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

కంగనా బీజేపీ మౌత్ వాయిస్ అనే విషయం తెలిసిందే. గోదీ మీడియా ఆమెను అలానే హైలెట్ చేసింది కూడా. చివరకు ఆమె 2014 వరకు భారత్ ప్రజలకు నిజమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఏమిటో, తెలియవని, మోడీ ప్రధాని అయ్యాకే అవి ప్రజలకు లభించాయని సెలవిచ్చింది.

ఒక మనిషిని ఒకే పార్శ్వం నుండి చూసి అర్థం చేసుకోవడం సరికాదని, ప్రతి మనిషికి ఆత్మగౌరవమే (సెల్ఫ్ డిగ్నిటీ) అసలైన చిరునామా అని ఈ ఘటన ద్వారా మరోసారి విదితమ వుతున్నది.

ఒక వస్తువును ఒకపార్శ్వం నుండి చూస్తే ఒకలా మరో పార్శ్వం నుండి చూస్తే మరోలా కనిపిస్తుంది. నాణాన్ని బొమ్మ వైపు చూసిన వారికి బొమ్మగాను, బొరుసువైపు నుండి చూసిన వారికి బొరుసుగాను, కన్పిస్తుంది. ఎవరిది వారికి కరెక్టుగానే కన్పిస్తుంది. నాదే కరెక్టు. అవతలివారిదే తప్పు అంటే కుదరదు. అది మూర్ఖత్వం అవుతుంది. నీది నీకెంత కరెక్టో అవతలవారిది వారికి అంతే కరెక్ట్ అనే గ్రహింపు ఉండాలి. దీనినే వస్తుగత దృష్టి (ఆబ్జెక్టివ్ రియాలిటీ) అంటారు.

కాగా, ఇంగ్లీషులో 'ఎంపథీ' అనే పదం ఉన్నది. దీనినే తెలుగులో 'సహానుభూతి' అంటారు. ఉదా॥కు బస్టాండ్‌లోనూ, రైల్వేస్టేషన్‌లోనో అంధులైన బిచ్చగాళ్ళు కన్పిస్తుంటారు. మనకు జాలివేసి రూ. ఐదో, పదో దానం చేయవచ్చు. అయ్యోపాపం.. అనుకోవచ్చు. అది కేవలం సానుభూతి (సింపథీ) మాత్రమే. ఎంపథీ అంటే నేనే ఆ గుడ్డివాని బిచ్చగాని స్థానంలో ఉంటే... (ఫీల్ లైక్ ఎ క్లైయింట్, ఫీల్ లైక్ ఎ పేషెంట్, ఫీల్ లైక్ ఎరోల్) ఆ బాధ, ఆనొప్పి, ఆకష్టం ఏమిటో కొంతలో కొంతైనా అర్థమవుతుంది. అదీ నిజాయితీగా ఉంటేనే సుమా....

మెడిసిన్, సైకాలజీ, సోషల్ వర్క్ విద్యార్థులకు ఇది పాఠంగా కూడా ఉంటుంది. అలాగే రంగస్థలం (థియేటర్) విద్యార్థులకు కూడా. ఎందుకంటే వారు రకరకాల పాత్రలు అభినయించాల్సి ఉంటుంది కదా...

మరింత పెద్ద సెలబ్రిటీ తార కంగనా రౌనత్‌కు ఆ మాత్రం తెలియదా? రైతుల బాధలంటే ఏమిటో...? కష్టాలంటే ఏమిటో...? తెలియకపోవచ్చు. ఒకవేళ తెలిసినా వారు తమ స్వప్రయోజనాన్ని ప్రేమించినంతగా ఇతరులను వారు ప్రేమించలేరు. అసలు ఇతరులను అర్థం చేసుకోలేరు. అనే విషయం మనకు అర్థమవుతుంది. అయితే ఆత్మాభిమానం (ఆత్మగౌరవం) దెబ్బతింటే ఎప్పుడైనా, ఎవరైనా, ఎక్కడైనా ప్రతీకారం తీర్చుకుంటారనే విషయం కూడా తెలుసుకోవాలి. చర్యకు ప్రతి చర్యలాంటిది. అది ఏరూపంలోనైనా సరే... ఎన్నికల ఫలితాలు చాలా వరకు అదే విషయాన్ని చెప్తున్నాయి కదూ....

- కె.శాంతారావు, 9959745723


# 'నీట్'గా లేపేశారు..!



భూక్య వీరభద్రం
9492930835

వైద్యం ఒకప్పుడు ఉన్నతమైన వృత్తి. కానీ నేడు అది వ్యాపారంగా మారింది. ఫలితంగా దాని నాణ్యత రోజురోజుకూ దిగజారిపోతోంది. కారణం, వైద్యవిద్య కొందరు బడా, గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లడమే. ప్రయివేటు మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీల ద్వారా పెద్ద సంఖ్యలో వైద్యులను తయారు చేయడం గొప్పేమీ కాదు. రోగి పట్ల ప్రేమానురాగాలతో, శ్రద్ధాసక్తులతో చికిత్స చేయాలనే అభిరుచి గల వైద్యులను తయారు చేయడం ఈ సమాజానికి అవసరం. అయితే జాతీయ స్థాయిలో ఎన్‌టిఎ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్ పరీక్ష మాత్రం సేవ చేసే వైద్యుల కంటే ఎక్కువగా డబ్బును ఆశించే వైద్యులను మాత్రమే తయారు చేయగలదన్న మాట వాస్తవం. దేశంలో ఎంబీబీఎస్, బీడీఎస్ ఇతర మెడికల్ కోర్సులలో అడ్మిషన్ల కోసం ఎన్‌టిఎ జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ పరీక్ష నిర్వహణ పట్ల, దేశ నలుమూలల్లోనూ విద్యార్థులు, తల్లిదండ్రులలో రోజురోజుకూ నమ్మకం సన్నగిల్లుతోంది. గతంలో తమిళనాడులో ర్యాంకుల్లో గందరగోళం కారణంగా ఆ రాష్ట్ర అసెంబ్లీ నీట్ పరీక్షను తమ రాష్ట్రంలో అనుమతించబోమని తీర్మానించింది. ఇంటర్మీడియట్ మార్కులనే ప్రాతిపదికన మెడికల్ సీట్లు కేటాయిస్తామని తేల్చి చెప్పింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగానున్న విద్యార్థులలో ప్రతిభను గుర్తించి, ప్రతిభావంతులైన విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలల్లో సీట్లు పొందే అవకాశం ఉందని చెబుతున్నప్పటికీ, ఆయా పరీక్ష నిర్వహణ పట్ల గడియారం తిరిగే కొద్దీ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో పరీక్ష పేలవ నిర్వహణ, నిర్లక్ష్యం, పేపర్ లీకేజీలు చూస్తే అనుమానాలు వాస్తవమనక తప్పదు! ప్రతీ ఏడాది ఇద్దరు లేదా ముగ్గురు ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించే నీట్ పరీక్షలో ఈసారి ఏకంగా 67 మంది ఎంపికయ్యారు.దీన్ని ఎలా అర్థం చేసుకోగలం? నీట్‌లో ఏదో పెద్ద స్కాం జరిగిందనడానికి అత్యధిక ర్యాంకులే తార్కాణం.

ఈ ఏడాది మే 5న నీట్ పరీక్ష నిర్వహించగా దేశవ్యాప్తంగా 550 నగరాల్లోని, ఇతర దేశాల్లోని 14 నగరాల్లోని పరీక్షా కేంద్రాల్లో 23 లక్షల మందికి పైగా పరీక్ష రాశారు. కానీ దీనికి రెండు రోజులు ముందే 'నీట్ చీటింగ్ స్కాం' బయటకొచ్చింది. ఈ స్కాం ప్రకారం ఓ ఫారిన్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ యజమాని పరుశురాం రాయ్, స్కూల్ టీచర్ తుషార్ భట్ కలిసి నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేలా చేస్తామని గుజరాత్‌కు చెందిన 16 మంది విద్యార్థులకు హామీ ఇచ్చి ఒక్కొక్కరి నుండి రూ.10 లక్షలు తీసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఇక పరీక్ష రోజున కూడా ప్రశ్నాపత్రం లీక్ అయినట్టు సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. రాజస్థాన్‌లోని ఓ పరీక్షా కేంద్రంలో హిందీ మీడియం విద్యార్థులకు పొరపాటున ఇంగ్లీష్ మీడియం పేపర్ ఇచ్చారనీ, ఇన్విజిలేటర్ ఆ తప్పుని సరిదిద్దుకొనేలోపే దాదాపు 120 మంది విద్యార్థులు ప్రశ్నాపత్రంతో పాటు బయటకు వెళ్లిపోయారనీ, తర్వాత సాయంత్రం 4 గంటల తర్వాత పేపర్ సోషల్ మీడియాలోకి వచ్చిందనీ ఎన్‌టిఎ అధికారులు చెప్పారు. అప్పటికే దేశంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్ష మొదలవడం వల్ల పేపర్ లీక్ అవ్వలేదని స్పష్టత ఇచ్చారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలోని కొమరం భీం జిల్లాలో విద్యార్థులకు ప్రశ్నాపత్రం తారుమారైంది. దేశవ్యాప్తంగా విద్యార్థులకు వచ్చిన పేపర్ కాకుండా ఇక్కడ విద్యార్థులకు వేరే పేపర్ ఇచ్చారు. పాట్నా రాష్ట్రంలో నీట్ పరీక్ష అభ్యర్థుల నుండి రూ.20 లక్షల నుండి 30 లక్షలు తీసుకొని నీట్ ప్రశ్నాపత్రం లీక్ చేశారని పరీక్షకు ముందు రోజే కొందరిని అరెస్ట్ చేశారు. దీనిపై సిబిఐ విచారణ జరపాలని, పరీక్ష తిరిగి నిర్వహించాలని పాట్నా హైకోర్టులో పిల్ దాఖలైంది. నీట్ పరీక్ష ఫలితాలను జూన్ 14న విడుదల చేస్తామని ప్రకటించి, నిజానికి పరీక్ష నిర్వహణలో కొన్ని అవకతవకలు జరిగాయి కాబట్టి ఫలితాలు ఆలస్యం కావాలి, కానీ చెప్పిన తేదీ కంటే పది రోజులు ముందే ఎన్నికల సమయానికి సరిగ్గా ఓ రోజు ముందు హడావిడిగా జూన్ 4న ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు విడుదల చేయడం చూస్తే ఇది పకడ్బందీగా జరిగిన కుంభకోణంగా తెలుస్తోంది.




> నీట్, నెట్, గేట్ పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎ సంస్థ వైఖరి ఆది నుంచి వివాదాస్పదమే. దేశవ్యాప్తంగా మెడిసిన్ చదవాలనుకునే విద్యార్థులకు ఒకే పరీక్ష కావడంతో అనేక సమస్యలు వెలుగుచూస్తున్నాయి. ఎన్‌టిఎలో విపరీతమైన అధికార కేంద్రీకరణ కారణంగా ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు. విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో ఎన్‌టిఎ నిర్వహించే పరీక్షలో మంత్రుల జోక్యంతో ఈ సంస్థ స్వయం ప్రతిపత్తి కూడా ప్రశ్నార్థకంగా మారింది. మీడియాతో సహా, యావత్ దేశం మొత్తం లోక్‌సభ ఎన్నికల ఫలితాల గూర్చి చర్చించుకుంటున్న సమయంలో ఫలితాల వెల్లడి సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇన్ని ఆరోపణలు వచ్చిన తరుణంలో మళ్లీ పరీక్ష తిరిగి నిర్వహిస్తారా? అనే ప్రశ్నకు ఎన్‌టిఎ దగ్గర సమాధానం లేదు.

నీట్ పరీక్షలో మొత్తం 180 ప్రశ్నలుంటాయి. తప్పుడు సమాధానానికి కూడా మార్కుల కటింగ్ ఉంటుంది. ఒక విద్యార్థి 180 ప్రశ్నలలో ఓ ప్రశ్నకు తప్పుడు జవాబు ఇస్తే 715 మార్కులు వస్తాయి. ఏదైనా విద్యార్థి ఓ ప్రశ్నను వదిలేసి 179 ప్రశ్నలకు సమాధానాలిస్తే 716 మార్కులు వస్తాయి. కానీ కొందరు విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం అనేక అనుమానాలకు తావిస్తోంది. దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షలో ఇలాంటివి జరగడం ఇదేమీ తొలిసారి కాదు. అయినా అధికారులు గుణపాఠం నేర్చుకోలేదు. రాజస్థాన్‌లో 2021లో పేపర్ లీక్ అయిన ఘటనలో 16 మంది అరెస్టయ్యారు. మహారాష్ట్రలో ఓ పరీక్షా కేంద్రంలో ఒకరి స్థానంలో మరొకరు పరీక్ష రాసినట్లు సిబిఐ అధికారులు తేల్చారు.

ఇలా స్కాములు చేసి మెడికల్ సీట్లు పొందుతున్న వారంతా ధనవంతుల పిల్లలే. వీళ్లంతా అడ్డదారుల్లో ర్యాంకులు తెచ్చుకొని ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పొందుతున్నారు. పేదవాళ్లు మాత్రం లక్షల రూపాయలు కుమ్మరించి ప్రయివేటు కళాశాలల్లో చదవాల్సిన పరిస్థితి దాపురించింది. ఆ కళాశాలలు కూడా పెద్దపెద్ద వ్యాపారస్తులు, రాజకీయ నాయకులకు చెందినవే. అంటే మనదేశంలో పేదవాడు డాక్టరయ్యే అవకాశాలు చాలా తక్కువ. ప్రస్తుతం జరుగుతున్న వివాదంపై ఎన్‌టిఎ స్పందించి, పరీక్షలో సమయం కోల్పోయినట్లు అభ్యర్థనలు పంపిన విద్యార్థులకు జూన్ 13, 2018 కేసు నెంబర్ 551 సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా వారికి గ్రేస్ మార్కులు ఇచ్చినట్టు పేర్కొంది. ఈ కారణంగా 718, 719 మార్కులు వచ్చాయనీ చెబుతోంది. ఎన్సీఈఆర్టీ పుస్తకం ప్రకారం ఓ ప్రశ్నకు రెండు సరైన సమాధానాలు ఉన్నాయనీ, రెండు ఆప్షన్లను సరైన వాటిగా ప్రకటించి, 44 మంది విద్యార్థుల మార్కులు 715 నుంచి 720కు పెంచామని వెల్లడించింది. నిర్వహణలో మరింత సులువుగా పరీక్ష పేపర్, రిజిస్ట్రేషన్‌లు పెరగడం, రెండు సరైన సమాధానాలతో కూడిన ప్రశ్న, కొందరికి పరీక్షా సమయం తగ్గడం వలన గ్రేస్ మార్కులు కలపడం కారణంగా విద్యార్థులు ఎక్కువ ర్యాంకు సాధించినట్లు చెప్పుకొచ్చింది. కానీ ఏ ప్రాతిపదికన ఎవరికి ఎన్ని గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పలేదు. గ్రేస్ మార్కులు కలపడం గూర్చి పరీక్ష రాసిన 23 లక్షల మంది విద్యార్థులకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వలేదు.

నీట్, నెట్, గేట్ పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎ సంస్థ వైఖరి ఆది నుంచి వివాదాస్పదమే. దేశ వ్యాప్తంగా మెడిసిన్ చదవాలనుకునే విద్యార్థులకు ఒకే పరీక్ష కావడంతో అనేక సమస్యలు వెలుగు చూస్తున్నాయి. ఎన్‌టిఎలో విపరీతమైన అధికార కేంద్రీకరణ కారణంగా ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు. విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలో ఎన్‌టిఎ నిర్వహించే పరీక్షలో మంత్రుల జోక్యంతో ఈ సంస్థ స్వయం ప్రతిపత్తి కూడా ప్రశ్నార్థకంగా మారింది. మీడియాతో సహా, యావత్ దేశం మొత్తం లోక్‌సభ ఎన్నికల ఫలితాల గూర్చి చర్చించుకుంటున్న సమయంలో ఫలితాల వెల్లడి సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇన్ని ఆరోపణలు వచ్చిన తరుణంలో మళ్లీ పరీక్ష తిరిగి నిర్వహిస్తారా? అనే ప్రశ్నకు ఎన్‌టిఎ దగ్గర సమాధానం లేదు.ఈ నేపథ్యంలో పలు జాతీయ స్థాయి పోటీ పరీక్షలు నిర్వహించే ఎన్‌టిఎ సంస్థను రద్దు చేయాలనే డిమాండ్ కూడా వస్తున్నది. అలా చేయడం వల్ల రాష్ట్రాలకే మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియ అప్పగించాల్సి ఉంటుంది. ఇది విద్యార్థులే అభ్యర్థనే కాదు, విద్యావేత్తలు అభిప్రాయం కూడా. గ్రేస్ మార్కులు, పేపర్ లీకుల కారణంగా మళ్లీ పరీక్ష నిర్వహించాలని కొందరు సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించారు. కానీ ఫలితాల ప్రకటనను నిలిపివేయడానికి కోర్టు నిరాకరించింది. కేసును తిరిగి సమీక్షించడానికి మాత్రం అంగీకరించింది. ఇప్పుడు పరీక్ష మళ్లీ పెడతారో లేదో, ఫలితాల్లో మార్పులు ఉంటాయో లేదోనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులలో ఆందోళన మాత్రం నెలకొంది.

## కూలోల్ల కడుపుకొట్టి కార్పొరేట్ల బొజ్జలు నింపుతారా?




(మొదటిపేజీ తరువాయి)

ఉపాధి హామీ చట్టాన్ని అప్రతిహతంగా అమలు చేసింది. కేంద్రంలో బీజేపీ అధికారం లోకొచ్చిన తర్వాత క్రమంగా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు సాగిస్తుంది. బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తున్నది. చట్టాన్ని అమలు చేసేవిషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. కార్పొరేట్ల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే బీజేపీ ప్రభుత్వం కూలీలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తున్నది. 'పేదల పొట్టలు కొట్టి పెద్దల బొజ్జలు నింపేదుకు కుట్ర చేస్తున్నది.'అని పలువరు వక్తలు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళు ' అనే అంశంపై ఆ సంఘం అధ్యక్షులు జి నాగయ్య, ఉపా ధ్యక్షులు బి ప్రసాద్, బి పద్మ, ఉపాధి కార్మికురాలు ఇందిర అధ్యక్ష వర్గంగా రాష్ట్ర సదస్సు నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, కేరళ రాజ్యసభ సభ్యుడు శివదాసన్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తదితరులు ప్రసంగించారు. కేరళ, తమిళనాడు తరహాలో పనిదినాలు పెంచి, కూలి పెంచాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలకు పెట్టే ఖర్చు..గ్రామీణ పేదల జీవన ప్రమాణాల మెరుగు దలకు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబు డ్స్‌మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**కేంద్ర వాటా కోసం పార్లమెంట్‌లో గళం విప్పుతాం : మంత్రి సీతక్క**

సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడుతూ వామపక్షాల మద్దతులో ఉపాధి హామీ చట్టాన్ని నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని సీతక్క గుర్తు చేశారు. కార్మికులు, రైతులు, కూలీలు, పేదల బాధల్ని అర్థం చేసుకుని..ఎందరో మేధావుల కోరిక మేరకు ఈ చట్టం అమల్లోకి తెచ్చారని చెప్పారు. అది పదేండ్లపాటు అప్రతిహతంగా కొసాగిందన్నారు. కానీ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ఉద్ధరిస్తున్నామని చెబుతున్న ఆ ప్రభుత్వ పెద్దలు..కార్మికుల, కర్షకుల పొట్టలెందుకు కొడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అదానీ, అంబానీలే మనుషులా? పేదలు మనుషులుగా కనపడటం లేదా? అని నిలదీశారు. కార్పొరేట్ల ప్రయోజనాలే కర్తవ్యంగా పనిచేయటం మానుకోవాలని హితవు పలికారు. 'రాముడు గుళ్లో ఉండాలి..భక్తి గుండెల్లో ఉండాలి'అని సూచించారు. ప్రజల బాధలు పట్టించుకోకుండా..వ్యవసాయాన్ని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టాన్ని ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులుం డొద్దు..రాజ్యాంగం ఉండొద్దంటే..కుదరదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను గ్యారంటీగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తమ పరిధిలో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపాధి కూలీల కోసం వినియోగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటా కోసం పార్లమెం ట్‌లో తమ ఎంపీలు గళం విప్పుతారని చెప్పారు.

**పెరిగిన ధరల కనుగుణంగా కనీస వేతనం పెంచాలి : రాజ్యసభ సభ్యులు శివ దాసన్**

దేశవ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలనీ, చట్ట ప్రకారం వారం వారం వేతనాలు చెల్లించాలని రాజ్యసభ సభ్యులు శివదాసన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడిగిన వారికి పని ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రోజు కూలి రూ.300 ఏ రాష్ట్రంలోనూ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేసే దగ్గర ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని చట్టంలో ఉన్నా అది ఎక్కడా అమలు కావటం లేదని చెప్పారు. వైద్యం కోసం ప్రయివేటు ఆస్పత్రులకు వెళితే వేలాది రూపాయలను పేదల నుంచి గుంజుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయనీ, ఉపాధి కూలి పనికి పోతే రోజు రూ. 100 కూడా రావటం లేదన్నారు. ధరలను నియంత్రించటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.మోడీ విదేశీ పర్యటనలకు పెట్టే ఖర్చు, మంత్రుల ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని వివరించారు. అదే సమయంలో పేదలకోసం పెట్టే ఖర్చు తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

**చట్టం రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం : బి వెంకట్**

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నదనీ, దీని రక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. ఉపాధి పనిలో యంత్రాలను నిషేధించాలని కోరారు. అయితే దానికి విరుద్ధంగా మెటీరియల్ కాంపోనెంట్ నిధులను 49 శాతానికి పెంచి.. ఉపాధి హామీ పనులను, నిధులను ఢిల్లీలో ఉన్న మోడీ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు డైవర్ట్ చేస్తోందని వాపోయారు. కూలీలే ఉపాధి పనికి దూరంగా పోయేటట్టు కొత్త నిబంధనలను తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో రెండు సార్లు ఫొటోలు తీయటం, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయటం, బ్యాంక్ అకౌంట్‌లలో వేతనా లు వేయటం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఉపాధి జాబ్ కార్డుకు అనుసంధానం చేయటం పేరు మీద పనిచేసే కూలీల సంఖ్యను కుదించే ప్రయ త్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి నిధులివ్వకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి వేల కోట్లను పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. ఫలితంగా ఉపాధి పనికి పోతే వేతనాలు రావనే భయం కూలీలలో పెరిగిం దన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఉపాధి హామీకి సంబంధించిన సమస్యలతో కూడిన తీర్మానాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు ప్రవేశపెట్టారు. వాటన్ని టినీ దరఖా స్తు రూపంలో మంత్రి సీతక్కకు రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య తో కూడిన బృందం అందించింది. సదస్సులో వ్యకాస అఖిల భారత కమిటీ సభ్యులు మచ్చ వెంకటే శ్వర్లు, నారీ ఐలయ్య, కొండమడుగు నరసింహ, జగన్, వెంకటయ్య, సాంబశివ, ఆవుల వీరన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- డిస్కంల సీఎమ్‌డీలకు టీఎస్‌యూఈఈయూ వినతిపత్రాలు





నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిస్కంల ఉన్నతాధికారులకు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) నాయకులు సోమవారం వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్‌కు యూనియన్ ప్రధాన కార్యదర్శి వీ గోవర్ధన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జే ప్రసాదరాజు తదితరులు వినతిపత్రం ఇచ్చారు. ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ఎన్పీడీసీఎల్) సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డికి యూనియన్ అధ్యక్షులు కే ఈశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బీ వెంకట్ రాజు, ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, ఎమ్ ప్రసాద్, నాయకులు కే రమేష్, శ్రీనివాస్, కే అనిల్ కుమార్, ఆర్ శ్రీనివాస్, వర్మ, గణేష్, ఉదయ్ తదితరులు వినతిపత్రం ఇచ్చారు. ఆర్టిజన్, అన్‌మెన్, పీస్‌రేట్, సెక్యూరిటీ గార్డు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలనీ, ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతల్ని బట్టి పదోన్నతులు ఇచ్చి, రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. గృహజ్యోతి పథకం వల్ల ఉపాధి కోల్పోయిన బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలనీ, అన్‌మ్యాన్ వ్యవస్థను రద్దు చేయాలనీ, సెక్యూరిటీ గార్డులు, వాచ్ అండ్ వార్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. వీరికి సంబంధించి 26 డిమాండ్లు, రెగ్యులర్ ఉద్యోగులకు చెందిన 18 సమస్యల్ని ఆ వినతిపత్రాల్లో పేర్కొన్నారు. నిర్దిష్ట గడువులోపు సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

# రేపటినుంచి బడులు పున: ప్రారంభం

- జిల్లాలకు చేరిన యూనిఫారాలు, నోట్, పాఠ్యపుస్తకాలు
- విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా కొనసాగుతున్న బడిబాట
- అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు
- బదిలీలు, పదోన్నతుల్లో ఉపాధ్యాయులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలలు బుధవారం నుంచి పున:ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 24 నుంచి మంగళవారం వరకు పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. మంగళవారంతో సెలవులు ముగుస్తాయి. బుధవారం బడిగంట మోగనుంది. వేసవి సెలవులకు బైబై చెప్పి పిల్లలంతా బడిబాట పడతారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఈనెల ఆరో తేదీన ప్రారంభించింది. ఈనెల 19 వరకు నిర్వహిస్తారు. బడిఈడు పిల్లలతోపాటు బడిబయట ఉన్న వారిని గుర్తిస్తారు. రాష్ట్రంలో బడిబయట ప్రాథమిక (ఎలిమెంటరీ) స్థాయిలో 11,405 మంది, మాధ్యమిక (సెకండరీ) స్థాయిలో 5,278 మంది కలిపి 16,683 మంది పిల్లలు ఉన్నట్టు విద్యాశాఖ గుర్తించింది. వారి వయస్సుకు తగ్గ తరగతుల్లో చేర్పించి విద్యనందిస్తారు. ఇంకోవైపు పిల్లలను, తల్లిదండ్రులను ఆకర్షించేందుకు ఈ ఏడాది వినూత్నంగా ప్రచారాన్ని విద్యాశాఖ, సమగ్ర శిక్ష నిర్వహిస్తున్నాయి. ప్రయివేటు పాఠశాలల్లో చేరితే ఏడాదికి ఒక్కో విద్యార్థికి రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పిస్తే ఉచిత విద్య, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏడాదికి రెండు జతల బట్టలు, అర్హులైన ఉపాధ్యాయులతో ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో బోధన ఉంటుందని చెప్తున్నారు. సర్కారు బడుల్లో చదివితే డబ్బు ఆదా అవుతుందనీ, ఆ సొమ్మును పొదుపు చేయొచ్చని ప్రచారం చేస్తున్నారు. ఇది తల్లిదండ్రుల్లో ఆలోచన కలిగిస్తున్నది. సర్కారు బడుల్లో నమోదు పెరగడానికి దోహదపడే అవకాశమున్నది.




### బడుల పారిశుధ్యం ప్రశ్నార్థకం?

రాష్ట్రంలో మొత్తం 26,823 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిలో 20,680 చోట్ల ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేశారు. 17,729 పాఠశాలల్లో అవసరమైన పనులన్నీ ఆయా కమిటీలకు ప్రభుత్వం అప్పగించింది. పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, బ్లాక్ బోర్డులు, ఎలక్ట్రిక్ స్విచ్ బోర్డులు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి తాత్కాలిక మరమ్మతుల పనులన్నింటినీ ప్రభుత్వం ఈ వేసవిలోనే మొదలు పెట్టింది. ఈ పనులకు రూ.667.25 కోట్లు కేటాయించింది. అందులో ఇప్పటికే రూ.147 కోట్లు కమిటీలకు అడ్వాన్సుగా చెల్లించింది. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చేపట్టిన పనుల్లో ఇప్పటికే 70 శాతం వరకు పూర్తయినట్టు తెలిసింది. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 2019-20 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 15 వేల మంది వరకు స్వచ్ఛ కార్మికులను ప్రభుత్వం నియమించింది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకరి నుంచి ఆరుగురు స్వచ్ఛ కార్మికులు పనిచేశారు. వారికి ప్రభుత్వం నెలకు ఇచ్చే పారితోషికం రూ.2,500 మాత్రమే. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ స్వచ్ఛ కార్మికుల అవసరమున్నది. ఏడాదికి వారికయ్యే వ్యయం రూ.వంద కోట్లు మాత్రమేనని విద్యాశాఖ అంచనా వేసింది. స్వచ్ఛ కార్మికుల నియామకంపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బడుల పారిశుధ్యం ప్రశ్నార్థకంగా మారనుంది.

### పంపిణీకి నోట్, పాఠ్యపుస్తకాలు సిద్ధం

బుధవారం నుంచి పాఠశాలలు పున:ప్రారంభమవుతాయి. అదేరోజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ బడులను సందర్శించి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఒక జత బట్టలు (యూనిఫారాలు) విద్యార్థులకు అందనజేస్తారని అధికారులు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 21,19,439 మంది విద్యార్థులకు ఒక జత బట్టలు (యూనిఫారం) పాఠశాలలకు చేరినట్టు అధికారులు వివరించారు. రాష్ట్రంలోని సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా నోట్‌పుస్తకాలను ప్రభుత్వం అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఆరు నుంచి పదో తరగతి వరకు చదివే వారికి 1,11,97,976 నోట్‌పుస్తకాలను పంపిణీ చేయనుంది. ఇప్పటికే వంద శాతం వరకు నోట్‌పుస్తకాలు జిల్లాలకు చేరాయని విద్యాశాఖ అధికారులు వివరించారు. 200 పేజీల లాంగ్‌నోట్‌పుస్తకాలను అందజేస్తారు. ఇంకోవైపు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు పాఠ్యపుస్తకాలను వంద శాతం జిల్లాలకు పంపించారు. రాష్ట్రంలో 25,80,291 మంది విద్యార్థులు గతవిద్యాసంవత్సరంలో చదివారని పేర్కొన్నారు. వారి కోసం 1.43 కోట్ల పాఠ్యపుస్తకాలను ముద్రించి పంపించారు.

### కొనసాగుతున్న బదిలీలు, పదోన్నతులు

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ శనివారం నుంచి కొనసాగుతున్నది. మల్టీజోన్-1 పరిధిలో శనివారం నుంచి ఈనెల 22 వరకు, మల్టీజోన్-2 పరిధిలో శనివారం నుంచి ఈనెల 30 వరకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తవుతుంది. టెట్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తారు. హైకోర్టులో స్టే కారణంగా రంగారెడ్డి జిల్లాకు మినహాయింపు ఉంటుందని అధికారులు తెలిపారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా చేపట్టాలని ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వానికి సూచించారు. బదిలీలు, పదోన్నతుల తర్వాత కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉండే అవకాశమున్నది. ఈ ప్రక్రియ పూర్తయ్యాకే అది తెలుస్తుంది. డీఎస్సీ-2024 నియామకాల ప్రక్రియ ఆలస్యమవుతుంది. సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చేందుకు విద్యావాలంటీర్లను నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి

## నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి

- విద్యార్థులు నష్టపోకుండా రీ- ఎగ్జామ్ నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణగూడ చౌరస్తాలో నిరసన




నవతెలంగాణ-సిటీబ్యూరో

నీట్ పరీక్ష ఫలితాలు, పరీక్ష నిర్వహణపై తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని, విద్యార్థులందరికీ తగిన న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవరం రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ నారాయణగూడ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడారు. నీట్ పరీక్ష మే 5న జరిగిందని, పరీక్షకు ముందే పేపర్ లీక్ అయిందే ఆరోపణలు వచ్చినా ఎన్‌టీఏ పరీక్షలు నిర్వహించిందని విమర్శించారు. లీకేజీ అంశంలో బీహార్‌లో 13 మందిని అరెస్టు చేశారని, హర్యానాలో పరీక్ష పేపర్ తీసుకుని బయటకు వచ్చారన్నారు. ఇలాంటి అనుమానాలు అనేకమున్నా.. ప్రభుత్వంగానీ, ఎన్‌టీఏగానీ సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌టీఏ తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నీట్ పరీక్ష ఫలితాల్లో హర్యానాలో ఒకే పరీక్ష కేంద్రం ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన విద్యార్థులు 8 మందికి రెండు, మూడో ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, దేశంలోని సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితంతో ముడిపడి ఉన్న అంశమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణ, ఎన్‌టీఏ వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. నీట్ పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉన్నందున ఎవరికి 718, 719 మార్కులు రావని అలాంటిది గ్రేస్ మార్కుల పేరుతో ర్యాంకులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లడుతూ.. లక్షలాది రూపాయలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో వెచ్చించి కష్టపడి విద్యార్థులు చదువుకుంటుంటే పేపర్ లీకేజీలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, రమేష్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, శ్రీమాన్, నాగేందర్, సహాయ కార్యదర్శులు చరణ్‌శ్రీ, సహాన, నాయకులు విఘ్నేష్, సుష్మా, శ్రీరామ్, ఏసుదాస్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రైతు నిరసన

- పంట డబ్బులివ్వడం లేదంటూ పురుగు మందు డబ్బాతో వచ్చి ఆవేదన
- మంచిర్యాల జిల్లా నెన్నెలలో ఘటన



నవతెలంగాణ- మంచిర్యాల/ విలేకరులు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతుల స్వీకరణ కోసం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం మళ్లీ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైంది. వివిధ సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. ఈ క్రమంలో మామిడి పంట అమ్మి నెల రోజులైనా డబ్బులు ఇవ్వడం లేదని, అధికారులు కార్యాలయం చుట్టూ తిప్పించుకుం టున్నారంటూ ఓ రైతు మంచిర్యాల జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో పురుగుల మందు డబ్బాతో వచ్చి హల్‌చల్ చేశాడు. చిత్తాపూర్ గ్రామానికి చెందిన రామడుగు జనార్దన్ నెల కిందట మామిడి కాయలను రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో విక్రయించాడు. దానికి సంబంధించిన డబ్బులు రూ.లక్ష 50వేలు రావాల్సి ఉంది. నెల కావస్తున్నా మామిడి కాయల డబ్బులు అధికారులు ఇవ్వడం లేదని ప్రజావాణిలో తన గోడు వెళ్లబోసుకున్నాడు. వెంటనే డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలని లేదంటే ఆత్మహత్య చేసుకుంటానంటూ పురుగు మందు డబ్బా పట్టుకుని ఎంపీడీవో కార్యాలయానికి వచ్చాడు. దీనితో కార్యాలయం ఆవరణలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే స్పందించిన అధికారులు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డబ్బుల అందివ్వలేకపోయామని, వెంటనే డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకుం టామని అధికారులు చెప్పడంతో రైతు శాంతించాడు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనూ ప్రజావాణి తిరిగి ప్రారంభమైంది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమి షనర్ ఆమ్రపాలి పాల్గొని ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... మొత్తం 27 వినతులు వచ్చాయని, ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 8 విన్నపాలు వచ్చాయని తెలిపారు. వీటన్నింటినీ వారం రోజుల్లో పరిష్క రిస్తామన్నారు. సకాలంలో పరిష్కరించని పక్షంలో సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, ప్రాపర్టీ టాక్స్‌లకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో 62 అర్జీలు రాగా, మేడ్చల్ కలెక్టరేట్‌లో ప్రజావాణిలో 90 అర్జీలు వచ్చాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ శశాంక ప్రజావాణి కార్యక్రమాన్ని పున:ప్రారంభించారు. 79 ఫిర్యాదులు స్వీకరించారు.

## బాండ్ డబ్బులు ఇవ్వండి ఆర్టీసీ యాజమాన్యానికి ఎస్‌డబ్ల్యూఎఫ్ వినతి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యాసంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా ఆర్పీఎస్-2013 నాటి అరియర్స్ బాండ్ డబ్బుల్ని కార్మికులకు చెల్లించి, వారి పిల్లల చదువులకు సహకరించాలని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేసింది. ఆర్టీసీ కార్మికుల బాండ్ డబ్బుల చెల్లింపు కోసం రూ.281 కోట్లు ఇస్తున్నామని ఈ ఏడాది ఫిబ్రవరి 10న స్వయంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ప్రకటించారనీ, 4 నెలలు గడిచినా కార్మికులకు ఆ సొమ్ము చేరలేదని పేర్కొన్నారు. ఏప్రిల్ నెల ప్రారంభంలో కేవలం డ్రైవర్లకు మాత్రమే చెల్లింపులు చేశారనీ, మిగిలిన కార్మికులకు కూడా తక్షణం బాండ్ డబ్బులు ఇవ్వాలని ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు డిమాండ్ చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కేంద్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం సోమవారం ఆన్‌లైన్‌లో నిర్వహించినట్టు వారు తెలిపారు. బాండ్ డబ్బుల చెల్లింపు అంశంతో పాటు కార్మికులకు రావాల్సిన అలవెన్సుల్ని తక్షణం ప్రకటించి, అమలు చేయాలని ఆ సమావేశంలో తీర్మానం చేసినట్టు వివరించారు.

## తప్పుడు ర్యాంకులు ప్రచారం చేస్తున్న శ్రీచైతన్య, నారాయణ

- ఆ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో మొదటి ర్యాంకు తమదంటే, తమదంటూ శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలు తప్పుడు ప్రచారం చేసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఆ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాఘవశర్మ అనే విద్యార్థి జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆలిండియా ఒకటో ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. అయితే అతను తమ విద్యాసంస్థలో చదివాడంటూ శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలు పోటాపోటీగా మీడియాలో ప్రచారం చేసుకున్నాయని తెలిపారు. అలా చేసిన ఆ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

# భారతదేశానికి వ్యవసాయ రంగం చాలా కీలకం

- విద్యార్థులు ఆత్మవిశ్వాసం, అంకితభావంతో ముందుకెళ్లాలి : రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్
- ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం




నవతెలంగాణ-రాజేంద్రనగర్

దేశానికి వ్యవసాయ రంగం కీలకమని, మానవ సమాజం మనుగడకి వ్యవసాయమే ప్రధాన ఆధారమని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన వ్యవసాయ విద్యాలయం ఆరవ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరై మాట్లాడారు. వ్యవసా యానికి కీలకం విత్తనం అని, యూనివర్సిటీ మెరుగైన వంగడాల్ని రైతాంగానికి అందిస్తుండటం హర్షదాయకమని అన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగ దశలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులు.. ఆత్మవిశ్వాసం, అంకితభావంతో ముందుకెళ్లాలని సూచించారు. జీవితంలో ఒడిదుడుకులు సహజమని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రైతులు పరిశోధన, ప్రయోగ ఫలితాలని ప్రత్యక్షంగా చూస్తేనే వాటిని స్వీకరిస్తారని, శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించాలని అన్నారు. నీటి సమర్థ యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శ్రీనివాసులుశెట్టి మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన తాను ఈ వ్యవసాయ కళాశాలలోనే చదివానని, తానీ నాడు ఈ స్థానంలో ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని, త్వరలోనే ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నదని తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్'గా పరిణమించనున్నామని తెలిపారు. వ్యవసాయంతో పాటు చేపల పెంపకం, నూనె గింజల ఉత్పత్తి, ఉత్పాదకత పెరగడం, పౌల్ట్రీ రంగ అభివృద్ధితో దేశంలో ఇంద్రధనస్సు విప్లవం సాగుతుందన్నారు. రుతుపవనాల సరళిలో మార్పులు, నీటి వనరుల తరుగుదల, మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న టెక్నాలజీలు వ్యవ సాయానికి కొత్త సవాళ్లు తీసుకొస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలకి కేటాయింపులు పెరగాలని, గిడ్డంగుల నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్‌లకి ప్రాధాన్య ఇవ్వాలని సూచించారు. దేశంలో వ్యవసాయ స్టార్టప్‌ల ప్రాధాన్యం పెరిగిందని యువత ఈ అవకాశాల్ని అందుపుచ్చుకొని అగ్రిప్రెన్యూర్స్‌గా మారాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి, ఇన్‌చార్జి ఉపకులపతి ఎం. రఘునందన్‌రావు విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా 587 మందికి అండర్ గ్రాడ్యుయేట్ పట్టాల్ని, 165 మందికి పీహెచ్‌డీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాల్ని అందించారు. 11 మంది పీజీ విద్యార్థులు, 12 బంగారు పతకాల్ని, 8 మంది యూజీ విద్యార్థులు 19 బంగారు పతకాలని సాధించారు. వీరిని గవర్నర్, శ్రీనివాసులు శెట్టి, ఉపకులపతి, తదితరులు అభినందించారు. బజ్జూరి దివ్య, వెలిచాల సాయి ప్రత్యూష చెరొక ఆరు బంగారు పతకాల్ని సాధించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామిరెడ్డి, వర్సిటీ అధికారులు, బోర్డు సభ్యులు, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, విశ్వవిద్యాలయ పూర్వ ఉప కులపతులు, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్సు ఢీ కొని ఒకరు మృతి

- మరొకరి పరిస్థితి విషమం



నవతెలంగాణ-అక్కన్నపేట

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలి బంధువులు ప్రమాదం జరిగిన స్థలంలో బైటాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అక్కన్నపేట మండలం పంతులు తండాకు చెందిన కరెంటోతూ కవిత, స్వరూప, రాజు కూలీ పని కోసం సోమవారం బైకుపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కవిత (34) అక్కడికక్కడే మృతి చెందింది. రాజు, స్వరూపలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో స్వరూప పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతురాలి తరపు బంధువులంతా రోడ్డుపై బైటాయించి వారి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదుకోవాలని వారు కోరారు. ఈ క్రమంలో ఆర్టీసీ అద్దె బస్సుల యూనియన్ నాయకులు మృతురాలి అంత్యక్రియల కోసం రూ.50 వేలు కుటుంబసభ్యులకు అందజేశారు.

## పిడుగుపాటుతో యువతి మృతి



- మరో మహిళ పరిస్థితి విషమం
- పత్తి విత్తనాలు నాటుతుండగా పొలంలోనే పడిన పిడుగు
- సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కోదూరులో ఘటన

నవతెలంగాణ-రాయికోడ్

పత్తి విత్తనాలు నాటుతుండగా.. ఉరుములతో కూడిన వర్షంతో పాటు పిడుగు పడగా పొలంలోనే ఓ యువతి మృతి చెందింది. మరో మహిళ పరిస్థితి విషమంగా ఉన్నది. ఈ విషాదకర ఘటన సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని కోదూరు గ్రామంలో సోమవారం జరిగింది. స్థానిక ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు అమీరొద్దిన్.. పొలంలో సోమవారం కొందరు కూలీలు పత్తి విత్తనాలు నాటడానికి వచ్చారు. పనులు చేస్తుండగా.. ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. దాంతో కూలీలందరూ చెట్టు కిందికి వెళ్లి తల దాచుకున్నారు. అయితే ఒకే సాలు ఉండటంతో.. అది పూర్తి చేస్తే పని అయిపోతుందనే ఉద్దేశంతో రైతు అమీరొద్దిన్ కూతురు యాస్మిన్(19), మరో కూలీ అనుషమ్మ.. వర్షంలోనే పత్తి విత్తనాలు పెడుతున్నారు. ఈ క్రమంలో పొలంలో వారి పక్కనే పిడుగు పడటంతో యాస్మిన్ అక్కడికక్కడే మృతి చెందింది. అనుషమ్మకు తీవ్ర గాయాలు కావడంతో సంగారెడ్డిలోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రస్తుతానికి ఆమె పరిస్థితి విషమంగా ఉన్నది. యాస్మిన్ మృతదేహాన్ని జహీరాబాద్ మార్చురీలో భద్రపరిచినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## మిషన్ భగీరథ సర్వే నుంచి అంగన్‌వాడీ టీచర్లను మినహాయించాలి

- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐసీడీఎస్‌కు సంబంధం లేని, నష్టం కలిగించే మిషన్ భగీరథ సర్వే నుంచి అంగన్‌వాడీ టీచర్లను మినహాయించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, కోశాధికారి పి.మంగ డిమాండ్ చేశారు. ఈ మేరకు అధికారులకు నిర్దిష్టమైన ఉత్తర్వులను జారీ చేయాలని కోరారు. నిరుద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగించడం ద్వారా వారికి ఉపాధి చూపించొచ్చని సూచించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో వారు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ సర్వే యాప్‌ను మొబైల్‌లలో డౌన్‌లోడ్ చేసుకుని సర్వే చేయాలని ఒత్తిడి చేయడం సరిగాదని పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి 15 నిమిషాలు సమయం పడుతుందనీ, సిగ్నల్ లేకపోతే ఆ సమయం ఇంకా పెరిగే అవకాశముంటుందని తెలిపారు. ఒక్కో అంగన్‌వాడీ రోజుకు 25 ఇండ్లు సర్వే చేయడం ఎలా సాధ్యమవుతుంది? రోజువారీ పనులు ఎవరు చేస్తారు? అంటూ ప్రశ్నించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పాఠాలు చెప్పడం, పోషకాహారం వండిపెట్టడం, గృహాల సందర్శనలు, ఇతరత్రా పనులు చేయడానికే వారికి సమయం ఉండట్లేదని తెలిపారు. ఇలాంటి సమయంలో మిషన్‌భగీరథ సర్వే పనుల భారాన్ని వారిపై మోపడం తగదని సూచించారు. ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆశా వర్కర్లకు మే నెల పారితోషికాలు చెల్లించాలి

- వైద్యారోగ్య కమిషనర్‌కు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ఆశా వర్కర్లకు మే నెల పారితోషికాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, కోశాధికారి పి.గంగమణి డిమాండ్ చేశారు. మే 29న అందజేసిన వినతిపత్రంలోని 23 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో సోమవారం వైద్యారోగ్య కమిషనర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో సుమారు 30 వేల మంది ఆశావర్కర్లు 18 ఏండ్ల నుంచి ఎన్‌హెచ్‌ఎం స్కీమ్ ద్వారా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి నెలా రెండో తేదీనే పారితోషికాలు చెల్లిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆశాలకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి పీఎఫ్, ఈఎస్ఐ, తదితర సౌకర్యాలను కల్పించాలని కోరారు.

## గోదావరిలో మునిగి తల్లీ, కొడుకులు మృతి

- ఆంధ్రప్రదేశ్ కటుకూరు సమీపంలో ఘటన
- అశ్వారావుపేటకు చెందిన వారిగా గుర్తింపు

నవతెలంగాణ- అశ్వారావుపేట

దైవ దర్శనానికి వెళ్లిన తల్లీ కొడుకులు గోదావరిలో మునిగి మృతి చెందిన ఘటన ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా, వేలేరుపాడు మండలం కటుకూరు సమీపంలోని సోమవారం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని చిన్నంశెట్టి బజారుకు చెందిన అల్లం శెట్టి నాగేశ్వరరావు, వంటశాల నరసింహారావు కుటుంబాలకు చెందిన 11 మంది సభ్యులు రెండు ఆటోల్లో ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కట్కూరు శివాలయానికి వెళ్లారు. దర్శనం అనంతరం పిల్లలందరూ గోదావరిలో స్నానానికి వెళ్లారు. ఈ క్రమంలోనే అల్లంశెట్టి నాగమణి (45), ఆమె కుమారుడు అల్లంశెట్టి తేజ శ్రీనివాస్ (23) ఇద్దరూ కాలుజారి లోతు ప్రాంతంలో పడటంతో కుటుంబ సభ్యులు అందరూ చూస్తుండగానే కొట్టుకుపోయారు. కేకలు వేస్తూ కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారిని పిలిచారు. అప్పటికే పూర్తిగా మునిగిపోయి గల్లంతవడంతో అధికారులకు సమాచారం అందించారు.

రంగంలోకి దిగిన అధికారులు, గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికి తీశారు.

## గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలి

- టీఎస్‌డబ్లూఆర్‌టీఈఏ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బదిలీలపైనున్న నిషేధాన్ని తొలగించి, గురుకులాలల్లో బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ బాలరాజు, ఎన్ దయాకర్ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గురుకుల రిక్రూట్ మెంట్ బోర్డ్ ద్వారా కొత్తగా ఉపాధ్యాయులు, ఉద్యోగుల నియామకాలను జరపడానికి ముందే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న అన్ని క్యాడర్‌ల ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల బదిలీలు, పదోన్నతులు, పూర్తి చేయాలని కోరారు. గురుకుల సంస్థల్లో గత ఆరేండ్లుగా బదిలీలు చేపట్టలేదని తెలిపారు. 2018లో బదిలీలు జరిగాయనీ,ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించటం వల్ల అప్పటినుంచి ట్రాన్స్‌ఫర్లు జరగలేదని పేర్కొన్నారు. దీంతో ఏండ్ల తరబడి మారుమూల ప్రాంతాల్లో పనిచేయాల్సి వస్తున్నదని తెలిపారు.

## రాజీనామా లేఖ సిద్ధం చేసుకో

- మాజీ మంత్రి హరీశ్‌కు ఆది శ్రీనివాస్ సవాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీని చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పీకర్ ఫార్మట్‌లో ఆ లేఖను సిద్ధంగా ఉంచుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సవాల్ విసిరారు. సోమవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 68 లక్షల మంది రైతులకు 7,625 కోట్ల రైతుబంధును తమ ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిందని చెప్పారు. రైతు భరోసాకు విధి విధానాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఓడినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు.

# కాళేశ్వరంపై జ్యుడీషియల్ కమిషన్‌కు 54 ఫిర్యాదులు

- నివేదికకు మరింత సమయం
- మాజీ ఈఎన్సీ మురళీధర్, ఓంకార్‌సింగ్ విచారణ
- ఈఎన్సీ అనిల్ అందుబాటులో ఉండాలి : జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీపై సర్కారు నియమించిన జ్యుడీషియల్ కమిషన్ విచారణ వేగవంతమైంది. మూడు ఆనకట్టలను పరిశీలించిన కమిషన్ విచారణకు మరింత సమయం పట్టనుందని తెలుస్తోంది. బహిరంగ ఫిర్యాదులను స్వీకరించేందుకు చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఆయా తరగతుల ప్రజలు, ఇతరులు దాదాపు 54 ఫిర్యాదులు చేశారు. ఈమేరకు సోమవారం ఫిర్యాదుల పెట్టెను జస్టిస్ ఘోష్ స్వయంగా అధికారుల సమక్షంలో తెరిచి చూశారు. ఇందులో కమిషన్ పరిధిలోకి వచ్చే అంశాలతోపాటు సంబంధంలేని ఫిర్యాదులూ ఉన్నట్టు తేలింది. నిర్మాణసంబంధమైన అంశాలపై ప్రస్తుత అధికారులు, మాజీ అధికారులు, వర్కింగ్ ఏజెన్సీలను పిలిచి విచారిస్తున్నారు. వాస్తవాలను అంచనా వేసేందుకు అందరి దగ్గరా సమాచారం సేకరిస్తున్నారు. అన్ని విషయాలు అధ్యయనం చేసిన అనంతరమే పూర్తిస్థాయి నివేదిక ఇచ్చేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రయత్నాలు చేస్తున్నది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో విచారణ కొంత ఆలస్యమైన నేపథ్యంలో వేగంపెంచాలని కమిషన్ నిర్ణయించింది.

**మరింత సమయం పడుతుంది**

**మరో 18 మందికి నోటీసులు : జస్టిస్ ఘోష్**

ఎన్నికల కోడ్ నేపథ్యంలో విచారణ కొంత ఆలస్యమైందనీ, తొందరలోనే పూర్తిచేస్తామని కాళేశ్వరం జ్యుడీషియల్ విచారణ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్ తెలిపారు. ఈనెల 30లోపు విచారణ పూర్తయ్యే అవకాశం లేదనీ, మరింత సమయం పడుతుందని అన్నారు. ఆ సంగతిని ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. అన్ని అంశాలు తెలుసుకున్నాకే నివేదిక ఇస్తామన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని జలసౌధలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. సోమవారం విచారణకు ఏడుగురు అధికారులు, ఇతరులను పిలిచామన్నారు. మంగళవారం విచారణ కోసం మరో 18 మందికి నోటీసులు ఇచ్చినట్టు తెలిపారు. తొలుత సాంకేతిక అంశాలు పూర్తయ్యాకే ఆర్థికపరమైన అంశాలపై దృష్టిపెడతామన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రిపోర్టులు అందాయనీ, వాటిని పరిశీలిస్తున్నట్టు వివరించారు. బహిరంగ విచారణ పిలుపునకు దాదాపు 54 ఫిర్యాదులు అందినట్టు తెలిపారు. ఇందులో కమిషన్‌కు సంబంధంలేని అంశాలు సైతం ఉన్నాయని చెప్పారు. భూసేకరణ, నష్టపరిహారం తదితర విషయాల్లో ఫిర్యాదులు వచ్చాయనీ, వాటికి సంబంధించి ప్రభుత్వానికి ప్రత్యేకంగా సూచనలు చేస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను స్వయంగా పరిశీలించాననీ, లోపాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్టు పేర్కొన్నారు. నిపుణుల నివేదిక కూడా తనకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. విజిలెన్స్ విభాగం అన్ని వివరాలు ఇచ్చిందనీ, వాటిని సైతం పరిశీలిస్తున్నట్టు చెప్పారు. నాపని కాకపోయినా ప్రజల కోసం తగిన రక్షణ చర్యలు, మరమ్మత్తులు చేయాలని సూచించాననీ, ఇంజినీర్లు,సంస్థలు అమలుచేశాయని అన్నారు. రానున్న రోజుల్లో అన్ని విషయాలను బయటకు వస్తాయని తెలిపారు.

# తప్పేం చేయలేదు


- జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట జెన్‌కో మాజీ సీఎమ్‌డీ ప్రభాకరరావు వాంగ్మూలం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ స్టేషన్ల నిర్మాణాల్లో ఎలాంటి తప్పులు జరగలేదనీ, అవకతవకలు, అవినీతికి ఆస్కారమే లేదని టీజీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో మాజీ సీఎమ్‌డీ దేవులపల్లి ప్రభాకరరావు చెప్పినట్టు సమాచారం. పై ప్రాజెక్టులపై ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణాధికారిగా నియమితులైన జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్ ఎదుట సోమవారం ప్రభాకరరావు హాజరై, తన వాదనను వినిపించారు. పై ప్రాజెక్టుల ఒప్పందాలన్నీ ప్రభుత్వరంగ సంస్థల మధ్యే జరిగాయనీ, అవినీతి, అవకతవకలకు ఎలాంటి ఆస్కారం లేదని ఆయన స్పష్టంచేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా జస్టిస్ నర్సింహారెడ్డి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నట్టు సమాచారం. భద్రాద్రి థర్మల్ స్టేషన్‌ను సబ్ క్రిటికల్ టెక్నాలజీలో ఎందుకు నిర్మించాల్సి వచ్చింది...ఆనాడు రాష్ట్రంలోని విద్యుత్ స్థితిగతులు, అవసరాలను ఆయన కమిషన్ ఎదుట వివరించారని తెలిసింది. అలాగే 2014లో అప్పటి విద్యుత్‌శాఖ కార్యదర్శి, ప్రస్తుత రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సురేష్‌చందా కూడా కమిషన్ ఎదుట హాజరై, తన వాదన వినిపించారు. తాను కొద్దికాలమే ఆ శాఖకు కార్యదర్శిగా ఉన్నాననీ, తన హయాంలో ఎలాంటి ఒప్పందాలు జరగలేదని ఆయన వివరణ ఇచ్చినట్టు తెలిసింది. పై అంశాలపై జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య విచరణా కమిషన్ ఈ అంశాలతో సంబంధం ఉన్న 28 మంది కొత్త, పాత విద్యుత్ శాఖ అధికారులకు నోటీసులు జారీ చేసింది. వారంతా ఇప్పటికే రాతపూర్వకంగా తమ వివరణలు ఇచ్చారు. అయితే అదనపు సమాచారం, సందేహాల నివృత్తి కోసం కమిషన్ కొందరు అధికారులను ముఖాముఖి విచారణకు రావాలని ఆదేశించింది. దీనితో ప్రభాకరరావు, సురేష్‌చందా హాజరయ్యారు. మంగళవారం మాజీ ఐఏఎస్ అధికారి ఎస్‌కే జోషి, ప్రస్తుతం విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న అర్వింద్ కుమార్‌లు కమిషన్ ఎదుట హాజరుకానున్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాలపై విచారణ జరిపి మూడునెలల్లో నివేదిక ఇవ్వాలని జస్టిస్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్‌ను కోరింది. ఆ గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అయితే విచారణ పూర్తయ్యే పరిస్థితులు కనిపించట్లేదు. దీనితో మరో రెండు లేదా మూడునెలల పాటు కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# ఏపీకి రూ.5,655.72 కోట్లు తెలంగాణకు రూ.2,937.58 కోట్లు

- దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు పన్నులు వాటాల రూపంలో రూ. 1,39,750 కోట్లు




నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర పన్నుల్లో వాటా కింద ఆంధ్రప్రదేశ్ కు రూ.5,655.72 కోట్లు విడుదల అయింది. తెలంగాణకు రూ.2,937.58 కోట్లు విడుదల అయింది. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పన్నుల్లో వాటా కింద రూ.1,39,750.92 కోట్లను రాష్ట్రాలకు పంపిణీ చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌కి రూ.25,066.88 కోట్లు, బీహార్‌కు రూ.14,056.12 కోట్లు, మధ్యప్రదేశ్ కు రూ.10,970.44 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ.10,513.46 కోట్లు విడుదలయ్యాయి. ఇక ఏపికి రూ.5,655.72 కోట్లు విడుదలవ్వగా, తెలంగాణకు రూ.2,937.58 కోట్లు విడుల అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఇప్పటివరకు రూ.2,79,500 కోట్లు పంపిణీ చేసినట్టు కేంద్రం తెలిపింది.

# 'కుల సర్వే ' పై నిపుణులతో బీసీ కమిషన్ భేటీ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కుల సర్వేపై కసరత్తులు చేసేందుకు బీసీ కమిషన్ నిపుణులతో భేటీ అయింది. ఆ కార్యాచరణలో భాగంగా సోమవారం వారితో సుదీర్ఘ సమాలోచనలు జరిపింది. విధి విధానాల ఖరారుకు మేధావుల అభిప్రాయాలు తెలపాలనీ, ప్రశ్నావళి (ఫార్మాట్) లో చేర్చాల్సిన ప్రశ్నలపై సలహాలను, సూచనలను ఇవ్వాలని కోరింది. ఈ సందర్భంగా కమిషన్ పనితీరు పట్ల పీపుల్స్ కమిటీ బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. కమిషన్ చైర్మెన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావును అభినందించింది. తమ మౌఖిక అభిప్రాయాలను, లిఖిత పూర్వక ప్రతిపాదనలను పరిశీలించి, తగు విధంగా చర్యలు చేపట్టడానికి ప్రభుత్వానికి నివేదిక అందచేయాలని రాష్ట్ర బీసీ కమిషన్ ను కోరింది.

సామాజిక,ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో నిర్దిష్టంగా "కుల సర్వే"ను మొదలు పెట్టడానికి గానూ, పూర్తి స్థాయి "కార్యాచరణ ప్రణాళిక"ను రూపొందించి ఇవ్వాలని ప్రభుత్వం బీసీ కమిషన్‌ను కోరిన సంగతి తెలిసిందే. దీంతో "కుల సర్వే"కు విధి విధానాల ఖరారు, ప్రశ్నావళి రూపకల్పన, అవలంబించాల్సిన పద్ధతులు తదితరాంశాలపై రాష్ట్ర బీసీ కమిషన్ కసరత్తు చేస్తున్నది. ఈ మేరకు చైర్మెన్ కృష్ణమోహన్‌తో పాటు సభ్యులు సి.హెచ్.ఉపేంద్ర, శుభప్రద్ పటేల్, కె.కిశోర్ గౌడ్, సభ్య కార్యదర్శి శ్రీమతి బి.బాలమాయదేవీలతో పీపుల్స్ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సమావేశంలో జస్టిస్ చంద్ర కుమార్, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, ప్రొఫెసర్ ఐ.తిరుమలి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల లీకేజీలో బీజేపీ నేతల హస్తం

- గ్రేస్ మార్కుల్లో తెలుగు విద్యార్థులకు అన్యాయం :చనగాని దయాకర్




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నీట్ పరీక్షల లీకేజీ వ్యవహారంలో బీజేపీ నేతల హస్తం ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆరోపించారు. ఈ విషయంపై విచారణ జరపాలని వారు ఎందుకు కోరడం లేదని ఆయన ప్రశ్నించారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ, హర్యానా, మహారాష్ట తదితర రాష్ట్రాల విద్యార్థులకు గ్రేస్ మార్కులు ఇచ్చి తెలుగు రాష్టాల విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ ఎగ్జామ్‌ను రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. లీకేజీ వ్యవహారంపై విచారణ జరిపించాలని కోరారు. గుజరాత్ కు చెందిన పర్శురామ్ రాయ్, తుషార్‌లు కలసి ఇద్దరు 16 మంది దగ్గర రూ.10 లక్షలు తీసుకుని ఎగ్జామ్ రాయించారని విమర్శించారు. ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ శుభోద్ కుమార్ తక్షణం తొలగించాలని డిమాండ్ చేశారు. నీట్ ఎగ్జామ్‌ను నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ లో పేపర్ల సెట్‌ను మార్చి ఇచ్చారని తెలిపారు. ఒకే సెంటర్లో 8 మంది విద్యార్థులకు గరిష్ట మార్కులు రావడం పట్ల ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశం
- వర్షాలు, వరదలపై సమీక్ష

నవతెలంగాణ ప్రతినిధి-హైదరాబాద్

రానున్న వర్షాలు, వరదల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వర్షాలు, వరదలపై ముందస్తు సమీక్ష నిర్వహించారు. వానలు, వరదలు వస్తే తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మిషన్ బగీరథ పథకంలో భాగంగా కొత్త ,పాత కనెక్షన్లపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. పాత ఇండ్లను గుర్తించి కూలిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కుంటలు, చెరువులు, డ్యాంలు, రిజర్వాయర్లకు వస్తున్న వరదపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకొని, చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల పారిశుద్ధ్య, కలుషిత నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని అన్నారు. హోటళ్లు, మార్కెట్లు, దుకాణాలలో నిల్వచేసే వస్తువులపై నిఘా ఉంచాలని అన్నారు. కోళ్ళ ఫారాల యాజమాన్యాలను పారిశుద్ధ్యంపై చైతన్యం చేయాలని కోరారు. లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలను తొలగించడం, గుంతలు పూడ్చడం చేయాలని అన్నారు. నీటి నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేయడం, ఫినాయిల్ చల్లాలని సూచించారు. జిల్లా, డివిజనల్ పంచాయతి అధికారులు, మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశాలిచ్చారు. తాగు నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలనీ, ఆరోగ్య శాఖ సహకారంతో ప్రజలకు ఓఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లు అందేలా చర్యలు తీసుకుకోవాలని చెప్పారు. మహిళాశక్తి పథకం కింద పాఠశాల విద్యార్థుల యూనిఫారాల కుట్టే పని దాదాపు పూర్తయిందన్నారు. స్కూళ్ల ప్రారంభంలోనే విద్యార్థులకు యూనిఫారాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్ కమిషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమీషనర్ షఫియొద్దీన్, ఇంజినీర్ ఇన్ చీఫ్ కపాకర్ రెడ్డి తదితర జిల్లా, రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

## మంత్రులకు శాఖల కేటాయింపు



(మొదటిపేజీ తరువాయి)

కేటాయించారు. నర్సాపురం బీజేపీ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మకు ఉక్కు, భారీ పరిశ్రమల శాఖను కేటాయించారు.

కేంద్ర క్యాబినెట్ మంత్రుల శాఖల వారీగా..

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ- పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, ఆటోమిక్ ఎనర్జీ, స్పేస్

1. రాజ్‌నాథ్ సింగ్ - రక్షణ
2. అమిత్ షా - హోం
3. నితిన్ జైరామ్ గడ్కరీ - రోడ్డు రవాణా, రహదారుల
4. జెపి నడ్డా - ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, రసాయనాలు, ఎరువులు
5. శివరాజ్ సింగ్ చౌహాన్ - వ్యవసాయం, రైతుల సంక్షేమ, గ్రామీణాభివృద్ధి
6. నిర్మలా సీతారామన్ -ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు
7. సుబ్రహ్మణ్యం జైశంకర్ - విదేశీ వ్యవహారాలు
8. మనోహర్ లాల్ -హౌసింగ్, పట్టణ వ్యవహారాలు, విద్యుత్
9. హెచ్‌డి కుమారస్వామి - భారీ పరిశ్రమలు, ఉక్కు
10.పియుష్ గోయల్ - వాణిజ్యం, పరిశ్రమలు
11. ధర్మేంద్ర ప్రధాన్ - విద్యాశాఖ
12. జితన్ రామ్ మాంఝీ - సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు
13. రాజీవ్ రంజన్ సింగ్ - పంచాయతీ రాజ్ శాఖ, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు
14. సర్బానంద సోనోవాల్ - ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలు
15. వీరేంద్ర కుమార్ - సామాజిక న్యాయం, సాధికారత
16. కింజరాపు రామ్మోహన్ నాయుడు - పౌర విమానయాన శాఖ
17. ప్రహ్లాద్ జోషి - వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ, కొత్త పునరుత్పాదక ఇంధన శాఖ
18. జువల్ ఓరం -గిరిజన వ్యవహారాలు
19. గిరిరాజ్ సింగ్ - జౌళి శాఖ
20. అశ్విని వైష్ణవ్ - రైల్వేశాఖ, సమాచార, ప్రసార మంత్రి, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
21. జ్యోతిరాదిత్య సింధియా -కమ్యూనికేషన్స్ మంత్రి, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
22. భూపేందర్ యాదవ్ - పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు
23. గజేంద్ర సింగ్ షెకావత్ ..సాంస్కృతిక శాఖ, పర్యాటక
24. అన్నపూర్ణా దేవి -మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి
25. కిరణ్ రిజిజు- పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, మైనారిటీ వ్యవహారాలు
26. హర్దీప్ సింగ్ పూరి- పెట్రోలియం, సహజ వాయువు శాఖ
27. మన్సుఖ్ మాండవియా -కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ, యువజన వ్యవహారాలు, క్రీడలు
28. జి. కిషన్ రెడ్డి - బొగ్గు, గనుల శాఖ
29. చిరాగ్ పాశ్వాన్ - ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు
30. సిఆర్ పాటిల్ - జలశక్తి శాఖ

స్వతంత్ర హోదా మంత్రులు

1. రావు ఇంద్రజిత్ సింగ్- స్టాటిస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్, ప్రణాళికా,సాంస్కృతిక
2. జితేంద్ర సింగ్- సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్ సైన్స్, పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్
3. అర్జున్ రామ్ మేఘ్వాల్- న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాలు
4. జాదవ్ ప్రతాప్ రావు- ఆయుష్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
5. జయంత్ చౌదరి- స్కిల్ డెవలప్‌మెంట్

## పీఎం కిసాన్‌పై తొలి సంతకం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తరువాత మోడీ తొలి సంతకం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్)పై చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత నిధుల విడుదల ఫైలుపై ప్రధాని మోడీ సంతకం చేశారు. దీనివల్ల 9.3 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరనుంది. రూ.20 వేల కోట్లును రైతుల ఖాతాల్లో జమచేయనున్నారు. కిసాన్ సమ్మాన్ నిధి ఫైలుపై సంతకం చేసిన అనంతరం ప్రధాని మోడీ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతుల సంక్షేమం కోసం తమవంతు కృషి చేస్తామన్నారు.

**ప్రధానిగా అధికారిక బాధ్యతలు చేపట్టిన మోడీ**

దేశ ప్రధానమంత్రిగా వరుసగా మూడోసారి నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం రాత్రి ప్రమాణ స్వీకారం చేసిన ఆయన, సోమవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ)లో మోడీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కేంద్ర మంత్రి వర్గం సమావేశమైంది.

## పీఎంఎవై కింద మరో మూడు కోట్ల ఇండ్లు

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఎవై) కింద పేదలకు మరో మూడు కోట్ల ఇండ్ల నిర్మాణానికి సాయం అందించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానిగా మోడీ బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలి మంత్రివర్గం సమావేశం 7 లోక్‌కల్యాణ్ మార్గ్ లోని ప్రధానమంత్రి నివాసంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు జరిగింది. మోడీ మంత్రివర్గ సహచరులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, నిర్మలా సీతారామన్, జ్యోతిరాదిత్య సింధియా, మనోహర్ లాల్ ఖట్టార్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, గిరిరాజ్ సింగ్, మన్సుఖ్ మాండవీయ, హర్దీప్ సింగ్ పురి, కె.రామ్మోహన్ నాయుడు, జి.కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎడ్‌సెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఎడ్ కోర్సులో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం గతనెల 23న నిర్వహించిన ఎడ్‌సెట్ రాతపరీక్ష ఫలితాలు మంగళ వారం విడుదల కానున్నాయి. ఆ ఫలితాలను మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఉన్న ఉన్నత విద్యామండలి కార్యాలయంలో టీజీసీహెచ్‌ఈ చైర్మెన్ ఆర్ లింబాద్రి, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జీ వైస్ చాన్సలర్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విడుదల చేస్తారని ఎడ్‌సెట్ కన్వీనర్ టి మృణాళిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్‌కు 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారనీ, వారిలో 29,463 (87 శాతం) మంది హాజరయ్యారు.

## పీజీఈసెట్ రాతపరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు ఉదయం 96.22 శాతం, మధ్యాహ్నం 89.43 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈ/ఎంటెక్‌తోపాటు ఎంఫార్మసీ, ఎంఆర్క్, ఫార్మా-డీ(పీబీ) కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే పోస్టు గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ( పీజీఈసెట్) రాతపరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. 19 సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం ఈనెల 13 వరకు ఆన్‌లైన్‌లో ఆ పరీక్షలు జరుగుతాయి. ఈ మేరకు పీజీఈసెట్ కన్వీనర్ ఎ అరుణకుమారి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిరోజూ రెండు విడతల్లో పరీక్షలను నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఉదయం మొదటి విడత ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 వరకు, రెండో విడత మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. మొదటి రోజు సోమవారం ఉదయం విడతకు 7,461 మంది దరఖాస్తు చేస్తే, 7,179 (96.22 శాతం) మంది హాజరయ్యారని వివరించారు. 282 (3.78 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం విడతకు 5,477 మంది దరఖాస్తు చేయగా, 4,898 (89.43 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. 579 (10.57 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పీజీఈసెట్ రాతపరీక్షలను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ రెక్టార్ కె విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు, పీజీఈసెట్ కోకన్వీనర్ బి రవీంద్రారెడ్డి, కోఆర్డినేటర్ బి సత్యనారాయణ తదితరులు పర్యవేక్షించారని వివరించారు.

## వంశీ రామరాజుకు అమెరికా తెలుగు వారి సత్కారం



నవతెలంగాణ-కల్చరల్

వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సాంస్కృతిక రంగ వజ్రోత్సవం అమెరికా లోని చార్లెట్ నగరంలోని హిందూ సెంటర్‌లో అమెరికాలో స్థిరపడిన తెలుగు వారు నిర్వహించారు చర్లెట్ ఇండియా అసోసియేషన్ వ్యవస్థాపకుడు అల్బీనియ నగర పూర్వ కౌన్సిలర్ గుణ ఎస్.కొమ్మరెడి, కొమ్మా రెడ్డి శ్రీనివాస్ రావులు వంశీ రామరాజు కు స్వర్ణ కంకణం బహుకరించి సాంస్కృతిక సేవా సమ్రాట్ బిరుదుతో సత్కరించారు వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఐ లకు ఆప్తునిగా తెలుగుదనానికి విదేశీ తెలుగు వారికి వారధిగా రామరాజు సేవ అపురూపం అన్నారు.

## లెక్చరర్స్ కాలనీ నూతన అధ్యక్షుడిగా కొప్పుల



నవతెలంగాణ-హాయత్ నగర్

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ వాసులు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా శివ కోటేశ్వరరావు,బుచ్చి రెడ్డిలు ఉండి ఎన్నికలు నిర్వహించారు.అధ్యక్షుడిగా కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చింత పల్లి కష్ణయ్య,ఉపాధ్యక్షుడుగా భీమిడీ వెంకట్ రెడ్డి, మాదగోని రవి కుమార్,సంయుక్త కార్యదర్శి గా కాన్రెడ్డి ప్రభాకర్ రెడ్డి,వనం సుదర్శన్, కార్య నిర్వాహక కార్యదర్శి నాతి రామస్వామి గౌడ్,కోశాధికారి గా మోసళ్ళ సంతోష్ రెడ్డిలు ఎంపికయ్యారు.కాలనీ వాసులు విష్ణు వర్ధన్ రాజు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలంటూ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-సంతోష్ నగర్

సంతోష్ నగర్ మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కార్మికులు తమ న్యాయమైన కోరికల పరిష్కారం కోసం సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. క్రీడా కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మె జరుగుతోంది. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్రీడా ప్రాంగణం ముందు పెద్ద ఎత్తున దిక్కులు పిక్కటిల్లేలాగా నినాదాలు చేశారు.కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, క్రీడలో రెగ్యులర్ పనులు చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, క్రీడా కార్మికులకు యూనిఫామ్, షూలు ఇవ్వాలని, అదేవిధంగా రెగ్యులర్ ఉద్యోగుల తో సమానంగా కాంట్రాక్టు కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే క్రీడా డైరెక్టర్ విపి సింగ్ క్రీడా కార్మికుల సమస్యలను సహృదయంతో పరిశీలించి పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం.. సంవత్సరంలో 30 రోజులు పని చేసిన కార్మికులకు బోనస్ ఇవ్వాలని, కానీ వీరు చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు. సంవత్సరానికి వారి వేతనంలో 8.33 శాతం బోనస్సు ఇవ్వాలని సీఐటీయూ డిమాండ్ చేస్తోందన్నారు. సీఐటీయూ యూనియన్ గౌరవాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, యూనియన్ అధ్యక్షులు మీసాల శ్రావణ్ కుమార్, యూనియన్ కావలి శ్రీకాంత్, రఘునందన్, ప్రభాకర్, రావుల రాజు, టీ. రాములు, దర్శన్, గణేష్, శ్రీకాంత్, యాదయ్య, సిబ్బంది పెద్దలు నాయ కులు, కార్యకర్తలు, కార్మికులు చంద్రకళ, సుశీల, అండాలు, లక్ష్మి, యాదమ్మ, రమణమ్మ, నరసమ్మ, అనిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు

# అప్రమత్తంగా ఉండాలి

- చలివేంద్రాలు కొనసాగించాలి
- జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి
- వర్షాకాల ప్రణాళికపై ఎండీ సమీక్ష





నవతెలంగాణ-సిటీబ్యూరో

వర్షాకాలం నేపథ్యంలో నగరవాసులకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వర్షాకాల ప్రణాళికపై సమీక్ష సమావేశంలో సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ డివిజన్ల వారీగా వాటర్ లాగింగ్, స్టాగ్నింగ్ పాయింట్లను గుర్తించి నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రోడ్లపై సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. పని ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, డీప్ మ్యాన్ హెూల్స్‌కు గ్రిల్స్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంకా ఏవైనా గ్రిల్స్ బిగింపు పనులు పెండింగ్ లో ఉంటే వాటిని వెంటనే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. కలుషిత నీటిపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యమిస్తూ, మిగిలిన వాటిని కూడా సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి, సోషల్ మీడియాల్లో వచ్చే ఫిర్యాదులపైనా దృష్టి సారించాలని వివరించారు. ఈఆర్టీ టీమ్స్ బందాలపై ఆరా తీశారు.

**శాంపిల్ కలెక్షన్..టెస్టింగ్**

వర్షాకాలంలో కలుషిత నీటి సరఫరా అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు తగు మోతాదులో క్లోరిన్ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు. శాంపిల్ కలెక్షన్, పరీక్షల్లోనూ జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు.

**చలివేంద్రాల కొనసాగింపు**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాల్ని కొనసాగించాలని ఎండీ స్పష్టం చేశారు. జన సంచారం ఎక్కువగా ఉండే ఆస్పత్రులు, బస్టాండ్లు లాంటి ప్రాంతాల్లో చలివేంద్రాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు తాగునీరు సరఫరా చేస్తూ ప్రజలకు సేవలందించాలని చెప్పారు.

**రెవెన్యూపై ఆరా**

బోర్డు రెవెన్యూ కలెక్షన్‌పై డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్‌ను ఎండీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ల వారీగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు పరిశీలించారు. ఎప్పటికప్పుడు బిల్లులు వసూలు చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గహ వినియోగదారులతో పాటు వాణిజ్య కనెక్షన్లపై ఫోకస్ చేయాలన్నారు. ముఖ్యంగా మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి పెట్టి వసూలే చేయాలన్నారు. ఎంతో కాలంగా బిల్లులు చెల్లించని వినియోగదారులకు ఫోన్ చేసి మాట్లాడాలన్నారు. పెండింగ్ బిల్లులున్న ప్రభుత్వ కార్యాలయాల అధిపతుల్ని కలిసి వసూలు చేసుకోవాలని వివరించారు. ఈ సమీక్షలో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కష్ణ, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కారించాలి

- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కుర్మల్ గూడ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ ప్రజల సమస్యలను పరిష్కారించాలని కోరుతూ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాంప్లెక్స్‌లో ఖాళీగా ఉన్న భవనాలను ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక వైద్యశాల అంగన్ వాడి కేంద్రం కోసం కేటాయించాలని, అలాగే ఈ విద్య సంవత్సరం నుండి అక్కడి పాఠశాలలోనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వైద్యం సైతం అక్కడే నిర్వహించేలా చూడాలని వినతి పత్రం అందచేసినట్టు తెలిపారు.





## నీట్ అవకతవకలపై విచారణ జరపాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్

నవతెలంగాణ-తుర్కయంజాల్

నీట్ పరీక్ష ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని, పరీక్షను మళ్ళీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ డిమాండ్ చేశారు. తుర్కయంజాల్‌లో నిర్వహించిన సమావేశంలో శంకర్ మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలన్నారు. జూన్ 4న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో, నీట్ పరీక్ష ఫలితాలు ఎన్‌టీఏ ప్రకటించిందని మండిపడ్డారు. ముందుగా జూన్ 14న ఫలితాలని, ప్రకటించి ముందుగానే ఎలాంటి సమాచారం లేకుండా ఫలితాలు వెల్లడించడంపై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రధానంగా ఎన్.టి.ఎను తీసుకువచ్చినప్పటి నుండి దాని పారదర్శకతపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గత పరీక్షలలో ఎన్.టి.ఎ. చేసిన ఘోర తప్పిదాలు, అవకతవకలు మళ్ళీ పునరావతం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.వీటిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## శివారు కాలనీలకు మంచి నీటి వసతి కల్పించాలి

- వాటర్ వర్క్స్ ఎండిని కోరిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

శివారు కాలనీల కు మంచి నీటి వసతి కల్పించాలని మెట్రో వాటర్ వర్క్స్ ఎండి. సుదర్శన్ రెడ్డిని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కోరారు. ఎండీని సోమవారం వాటర్ వర్క్స్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను వారి దష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ప్రధానంగా గతంలో దాదాపు 80 కిలోమీటర్ల మేర నూతన వాటర్ పైప్ లైన్లతో పాటు సుమారు రూ. 50 కోట్లతో యూ.జీ.డి.మంజూరు చేయించి పనులు ప్రారంభించామని, అలాగే ఎలక్షన్ ముందు ఆయా కాలనీవాసులకు ఇచ్చిన హామీ మేరకు అదనంగా సుమారు రూ. 20 కోట్లతో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రయినేజీ మంజూరు చేయించినట్టు తెలిపారు.దానికి తోడుగా మరో 18 కిలోమీటర్ల మేర అదనపు వాటర్ పైప్ లైన్స్ మంజూరు చేయాలని గతంలో కోరినట్టు చెప్పారు. అందుకు స్పందించి అవి కూడా మంజూరు చేస్తానని ఎండీ హామీనిచ్చారు మొత్తంగాను అదనంగా నియోజకవర్గానికి రూ. 40 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. నిధులు మంజూరు చేయడం జరిగిందని,అట్టి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయిన ఎండీ తెలిపారు.దానికి సుధీర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,కటికరెడ్డి అరవింద్ రెడ్డి,శ్రీనివాస్ నాయక్,సుజిత్ పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-బడంగ్ పేట్

వర్షాకాలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలనిచ అసంపూర్తిగా నిలిచి పోయిన అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులపై సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలోని జిల్లెల్లగుడలోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గతంలో జరిగిన అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన పనుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హెచ్ ఎండీఏ, ఎస్ఎన్‌డీపీ నాలాలు, ప్రధాన రహదారాలు, ఇంటర్నల్ రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు వంటి పలు అంశాలపై చర్చించారు. ఎక్కడైన అభివృద్ధి పనులు పూర్తికాకపోతే వాటిని కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ రఘు, డీఈఈ యాదయ్య,జ్యోతి, ఏఈ వినీల్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు జే. భారతమ్మ కొమరయ్య యాదవ్, భీమిడి స్వప్న జంగారెడ్డి, లిక్కి మమతా కష్టారెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## సీతా ప్రనూష ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

- కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

నీట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సీతా ప్రనూష ఇంకా బాగంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ కార్పొరేటర్, ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనిలయ టౌన్షిప్ లో నివసిస్తున్న సంతోష-కష్ణ దంపతుల కుమార్తె సీతా ప్రనూషకు నీట్-2024 ఫలితాలలో అత్యధిక మార్కులు 640 సాధించిన శుభ సందర్భంగా సోమవారం కార్పొరేటర్ వారి ఇంటికి వెళ్ళి ఆమెకు పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీత ప్రనూష కషి, పట్టుదలతో చదువుకొని నీట్ ఫలితాల్లో 640 మార్కులు సాధించటం హర్షనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఉన్నత చదువులు చదివి గొప్ప డాక్టర్ అయ్యి ప్రజలకు సేవ చేయా, శ్రీనిలయ కాలనీకి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిలయ కాలనీ పెద్దలు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బొట్టు వెంకటేష్,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



- మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి
- బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-బడంగ్‌పేట్

గత ఆరునెలలుగా ఎన్నికల కోడ్ ఉన్నందున బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అభివద్ధి పనులు ఆగిపోయాయని, ప్రస్తుతం కోడ్ ముగిసినందున పనులు వేగవంతం చేయాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. వర్షాకాలాన్ని దష్టిలో పెట్టుకొని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ సోమవారం డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కమిషనర్ రఘు, అధికారులతో కలిసి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత కౌన్సిల్ సమావేశంలో రూ.40 కోట్ల నిధులతో చేపట్టే అభివద్ధి పనులను పూర్తి చేసేందుకు తీర్మానం చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్ల కోసం రూ.12 కోట్లు, డ్రయినేజీల నిర్మాణం కోసం రూ.10 కోట్లు, బీటీ రోడ్లకు రూ.2 కోట్లు, కమ్యూనిటీ హల్ కోసం రూ. 1కోటి 70 లక్షల రూపాయలతో పూర్తి చేయడం జరిగిందన్నారు. వాటికోసం ప్రస్తుతానికి ఉన్న కార్పొరేషన్ బడ్జెట్ దష్టిలో పెట్టుకుని రూ.12 కోట్లతో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలం దృష్ట్యా సానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడలని సూచించారు. హెచ్ఎండీఏ నిధుల ద్వారా రోడ్ల నిర్మాణం మూడు దఫాలుగా పూర్తి చేయనున్నట్టు, అదే విధంగా నాలుగు చెరువుల నిర్మాణం త్వరలోనే పూర్తి చేయనున్నట్టు అధికారులు తెలిపారు. ఎస్ఎన్‌డీపీ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, కొన్ని కోర్టు కేసు వల్ల మధ్యలో నిలిచాయని, వాటిని సైతం త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నాలాలు శుభ్రం చేయాలని, విధి దీపాలను సైతం త్వరితగతిన ఏర్పాటు చేయాలని మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ లు జ్యోతి రెడ్డి, యాదయ్య హెచ్ ఎండబ్ల్యూ డీఈఈ హరీశ్, ఆర్ ఓ చంద్ర శేఖర్ రెడ్డి, ఏఈఈ లు బిక్కు నాయక్, వినీల్ గౌడ్,అర్.ఓ.చంద్ర శేఖర్ రెడ్డి, మేనేజర్ నగేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులివ్వాలి



- సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ

నవతెలంగాణ-హాయత్ నగర్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ డిమాండ్ చేశారు. హయత్ నగర్ ఎంఈఓ కార్యాలయం(హాయత్ నగర్) ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ నుంచి బిల్లులు రాకపోవడంతో మధ్యాహ్నం భోజన కార్మికులు అప్పులు చేసి వడ్డీలు కట్టలేక ఇప్పటికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తిరిగి 12వ తేదీ నుంచి స్కూల్స్ ప్రారంభమవుతున్నాయని, మళ్లీ ఏ విధంగా పిల్లలకు భోజనం వండి పెట్టాలని ఆవేదన పడుతూ ధర్నా చేస్తున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎన్నికల స్వార్థం కోసం పిల్లలకి బ్రేక్‌ఫాస్ట్ పెట్టాలని ఒత్తిడి చేసి పెట్టించారు కానీ ఇప్పటివరకు బిల్లులు రాలేదన్నారు. గుడ్ల పైసలు అక్టోబర్ నుండి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన రెండు వేల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. ఎన్ని ఇబ్బందులు పడతారో తమకు తెలియదు పిల్లలకు మాత్రం వండి పెట్టాలని పాఠశాల ఉపాధ్యాయులు ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సకాలంలో బిల్లులు వచ్చే విధంగా చూడాలని కోరారు. ఈరోజు కోడిగుడ్డు మార్కెట్‌లో ఏడు రూపాయలకు దొరికితే ప్రభుత్వం 5 రూపాయలే ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మమ్మ నిర్మలమ్మ అలివేల మంజుల నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## సన్మానంతో బాధ్యత పెరిగింది

- ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ ఎస్. రామచంద్ర రావు

నవతెలంగాణ - చైతన్యపురి

సామాజిక సేవలను గుర్తించి అమెరికన్ తెలుగు సంఘం అట్లాంట (ఆటా) సభల సందర్భంగా ఎస్ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఎస్ రామచంద్ర రావును ఆట అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ తమ ట్రస్ట్ తరఫున చేస్తున్న సేవలను ఆట గుర్తించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని, అదేవిధంగా మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా తమ ట్రస్ట్ ద్వారా పేదలకు ఉపయోగపడే విధంగా మరిన్నికార్యక్రమాలు నిర్వహిస్తూ వారిని ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆట ప్రతినిధులు జ్ఞానేశ్వర్, విలాస్, కొంపల్లి శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జరిమానా కట్టనందుకు హత్య



నవతెలంగాణ-హాయత్ నగర్

కుల పెద్దల సమక్షంలో ఒప్పుకున్న నష్ట పరిహారం కట్టనందుకు గాను తండ్రి,కొడుకులు కలిసి ఓ వ్యక్తి ని కర్ర, పార తో దాడి చేయగా అతను మృతి చెందిన ఘటన హాయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లా పూర్ మెట్ మండలంలోని మునగానూర్ గ్రామంలో ఉన్న వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న ముద్దంగుల జ్యోతి, కృష్ణలు వడ్డెర పనిగా జీవనోపాధి సాగిస్తున్నారు.గత నెలలో జ్యోతితో ఆమె అన్న రాములు,అతని కొడుకు బాలు వచ్చి అసభ్యంగా ప్రవర్తించారు. ఇది గమనించిన ఆమె భర్త కృష్ణ రాములును కర్రతో కొట్టగా అట్టి పంచాయతీని వారి వడ్డెర కుల పెద్దల సమక్షంలో పెట్టారు. దాంతో అప్పనంగా గొడవ పడ్డాడని కృష్ణకు కుల పెద్దలు రూ. 4వేల జరిమానా విధించారు. దాని విషయంలో మళ్ళీ ఈనెల 9న రాములు, బాలుతో పాటు మరో వ్యక్తి డబ్బులు అడగ్గా వారి మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో కృష్ణపై వారు ముగ్గురు కలిసి కర్ర,చేతి పారతో కృష్ణ కుడి కన్ను పై, తలపై దాడి చేయగా ఉస్మానియా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అయితే చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## ఫిట్‌నెస్ లేని విద్యాసంస్థల బస్సులపై కఠిన చర్యలు

- 15 ఏండ్లు దాటిన, ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్
- డీటీసీ చంద్ర శేఖర్ గౌడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనెల 12 నుంచి పాఠశాలలు పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులను రవాణా చేసే విద్యాసంస్థల బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండా లని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(డీటీసీ) మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 11,922 విద్యా సంస్థల బస్సులుంటే ఇప్పటి వరకు కేవలం 8,917 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాయని, మిగిలిన 3,005 బస్సులు సంబంధిత రవాణాశాఖ కార్యాలయంలో ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలన్నారు. 15 ఏండ్లు దాటిన విద్యా సంస్థల బస్సులు ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై తిరగరా దని, ఆ బస్సులతో పాటు ఫిట్‌నెస్ లేని బస్సుల్లో విద్యార్థు లను రవాణా చేస్తే ఆ వాహనాలను సీజ్ చేయడమే కాకుం డా యాజమాన్యాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుం టామని డీటీసీ హెచ్చరించారు. బస్సు మంచి కండిషన్‌లో ఉంచడంతో పాటు అనుభవజ్ఞులైన, 60ఏండ్లు మించని డ్రైవర్లను నియమించుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లాలో 5,725 బస్సులకు 4,363 బస్సులు, మేడ్చల్-మల్కాజిగిరిలో 5,985 బస్సులకు 4,468 బస్సులు వికారాబాద్ జిల్లాలో 212 బస్సులకు 86 బస్సులు మాత్రమే ఫిట్‌నెస్ కలిగి ఉన్నాయని, మిగిలిన బస్సులు త్వరలో ఫిట్‌నెస్ చేసుకోవాలని తెలిపారు. ఫిట్‌నెస్ చేసుకోకుండా ఎట్టి పరిస్థితులలో బస్సులను రోడ్లపై తిప్పరాదని సూచించారు. త్వరలో విద్యాసంస్థల యాజమాన్యాలతో, డ్రైవర్లతో సమావేశం నిర్వహిస్తామని డీటీసీ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.





## బీజేపీ ఎంపీకి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-సంతోష్ నగర్

బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్‌కు స్థానిక నాయకులతో హైదరాబాద్ భాగ్యనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, మాజీ మేయర్ సుభాష్ చంద్రజీ, స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కృషి, అభిమానంతో ప్రజలు ఎన్నుకొని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.
నవతెలంగాణ - చైతన్యపురి



## ఘనంగా సమత యాదవ్ జన్మదిన వేడుకలు



**నవతెలంగాణ-బోడుప్పల్**

బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆమెను మేడ్చల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆశీర్వాదించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు శివ యాదవ్, వల్లపు ఐలేష్ యాదవ్, రాసాల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడి బాటను విజయవంతం చేయాలి : ఎంపీడీవో



**నవతెలంగాణ-కీసర**

ప్రభుత్వం అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమాన్ని కీసర మండలంలో అన్ని శాఖ అధికారుల సహకారంతో విజయవంతం చేయాలని కీసర ఎంపీడీవో గ్యామ అన్నారు. సోమవారం కీసర మండల పరిషత్ కార్యాలయం లో వివిధ శాఖల అధికారులతో బడిబాట కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. బడిడీడు పిల్లలను బడిలో చేర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి శశిధర్, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం



**నవతెలంగాణ-బోడుప్పల్**

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పీర్జాదిగూడ మేయర్ జక్కవెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని కమిషనర్ త్రిలేశ్వర్ రావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతి పత్రాలను స్వీకరించారు. సుమారు 32 అర్జీలు వచ్చాయని, అందులో పలు సమస్యలను తక్షణమే పరిష్కరించామని పేర్కొన్నారు. మిగతా వాటిని ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ భిక్షపతి, టీపీవో అలీ పాషా, ఎలక్ట్రికల్ ఏఈ హరినాథ్, జలమండలి వెంకటేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ పాల్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## మాల్స్ ఎదుట పార్కింగ్ నియంత్రించాలి



- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ట్రాఫిక్ పోలీసులతో కలిసి పర్యటన

**నవతెలంగాణ-కాప్రా**

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో వ్యాపార సముదాయాలు (మాల్స్), దుకాణాల ఎదుట కొనుగోలుదారులు తమ వాహనాలను రోడ్డుపై అడ్డగోలుగా పార్కింగ్ చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పాదచారులు అవస్థలు పడకుండా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌పై నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరారు. సోమవారం కుషాయిగూడ పోచమ్మ గుడి నుంచి డీమార్ట్, శివసాయి నగర్, వాసవీ శివనగర్ రహదారిలో స్థానికులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి కాలినడకన పర్యటించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించి పలు సూచనలు చేశారు. వీకెండ్స్, సెలవు రోజుల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో కుషాయిగూడ పోచమ్మ గుడి డీమార్ట్, వాసవీ శివనగర్ దారిలో వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తున్నారని గుర్తించారు. దీంతో పోచమ్మ గుడి డీమార్ట్ వరకు 200 మీటర్ల దారిలో రాకపోకలకు అరగంట పైనే సమయం పడుతుండగా పాదచారులు నడవలేని స్థితి తెలిపారు. ట్రాఫిక్‌తో అంబులెన్స్ వచ్చినా దారి ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, కుషాయిగూడ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ ప్రతినిధులు నాయకులు ఎంపల్లి పద్మారెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, నాగేశ్వరరావు, కనకరాజు గౌడ్, నరసింహారెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, కనకయ్య, గంప కృష్ణ పాల్గొన్నారు.

## నీట్, యూజీ ఫలితాల అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి




- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టీ. సత్యప్రసాద్

**నవతెలంగాణ-కాప్రా**

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్, యూజీ ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టీ. సత్యప్రసాద్ అన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈనెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720 మార్కులకు గాను 720 మార్కులు సాధించారని తెలిపారు. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొన్నదని పేర్కొన్నారు. హర్యానాలోని ఓ పరీక్షా కేంద్రంలోని ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో 8 మందికి 720 మార్కులకు 720 మార్కులు రావడంతో ప్రశ్నాపత్నం లీక్ అయ్యిందా? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంతమంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టీఏ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం స్పష్టత ఇవ్వలేదన్నారు. కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాలలో చాలా సెంటర్లలో పేపర్ ఆలస్యంగా రావడం వల్ల విద్యార్థులు సమయం కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేస్ మార్కుల ఇవ్వడంపై ఎన్టీఏ వివరణ సంతృప్తికరంగా లేదని, విద్యార్థులు ఎంత సమయం కోల్పోతే ఎంత గ్రేస్ మార్కులు ఇచ్చారో ప్రతిపాదిక వివరించాలని డిమాండ్ చేశారు. నీట్ యూజీ పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టీఏ నివృత్తి చేయాలన్నారు. అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్టుగా భావిస్తామని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మెడికల్ కాలేజీలకు పర్మిషన్లు ఇస్తుందని, దీని వలన తక్కువ ర్యాంక్ వచ్చిన వారికి మెడిసిన్ సీట్లు వస్తున్నాయని ఆరోపించారు. దీంతో క్వాలిటీ వైద్యం అందే ఛాన్స్ తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, నేతలు రమ్య, భవిత, మధురిమ, కీర్తన, భారత్, నగేష్, విద్య తదితరులు పాల్గొన్నారు.

# జీపీ కార్మికుల 7 నెలల వేతనాలు చెల్లించాలి




- తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్
- కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో వినతి

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 7 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు 3-7 నెలల వరకు జీతాలు బకాయిలు ఉన్నట్టు తెలిపారు. ఇంత కాలం జీతం రాకపోతే కార్మికులు ఎలా బతకాలి అని ప్రశ్నించారు. కార్మికుల రోజువారి జీవనం గడవడమే కష్టమైతున్నట్టు తెలిపారు. జీతభత్యాలతో పాటు వారికి ఇవ్వాల్సిన సబ్బు, నూనె, చెప్పులు, బట్టలు వెంటనే ఇవ్వాలని లేదంటే సమ్మె చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్, గ్రామపంచాయతీ జిల్లా నాయకులు ముత్యాలు బాబు, లక్ష్మయ్య, నరసింహ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## అర్జీలను త్వరగా పరిష్కరించాలి



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- ప్రజావాణికి 90 అర్జీలు

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సోమవారం ప్రజావాణికి 90 అర్జీలు వచ్చానట్టు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### సమస్యలను పరిష్కరించాలని
## మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే మర్రి వినతి



**నవతెలంగాణ-మల్కాజిగిరి**

మల్కాజిగిరిలోని అన్ని డివిజన్లలో, బస్తీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో కలిసి మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. మౌలాలి డివిజన్‌లోని ఆర్టీసీ కాలనీలో గల రోడ్డు సమస్యను పరిష్కరించాలన్నారు. వినాయక్ నగర్‌లోని దీన్‌దయాల్ నగర్, సంతోషి మాత ఆలయం సమీపంలో ఉన్న బాక్స్ డ్రయినేజీ సమస్య, వివిధ కాలనీల్లో నిలిచిపోయిన డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపర్చాలన్నారు. బలరాం నగర్, సీతారామ కాలనీల్లో డిసిల్టింగ్ పనులు చేపట్టాలని కోరారు. రైల్వేలైన్ల సమీప ప్రాంతాల్లో భూగర్భ పైప్లైన్ పనుల కోసం రైల్వే అధికారులతో అనుమతులు తీసుకోవాలన్నారు. చెరువుల్లో దోమల ఫాగింగ్, కలుషిత నీటి సరఫరా సమస్యలపై ప్రజల నుంచి ప్రజా ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. బీటీ, సీసీ రోడ్లు, ప్యాచ్ వర్క్‌లు, పలు కాలనీల్లో బాక్స్ డ్రయినేజీ, స్టార్మ్ వాటర్ డ్రయినేజీ, సీసీరోడ్లు, బీటీ రోడ్లు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కూడలిల సుందరీకరణ, వంటి పలు అభివృద్ధి పనుల గురించి చర్చించి అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం, టెండర్ వేశాక మధ్యలో ఆగిపోయిన పనుల పునరుద్ధరణకు, జరుగుతున్న పనుల గురించి చర్చించారు. పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్‌ను డిలీస్ట్‌లో పెట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు, ఈఈ లక్ష్మణ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ యాదవ్, డీఈ లౌక్య, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీకాంత్, నవీన్, సత్యలక్ష్మి, సృజన శ్రీదివ్య, జ్యోతి, మధురిమ, వివిధ శాఖల మున్సిపల్ అధికారులు, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంత రావు, కరంచంద్, మేకల రాము యాదవ్, అమినుద్దీన్, ప్రభాకర్ గౌడ్, శివకుమార్, శ్యామ్, సతీష్, బాలకృష్ణ, భాగ్యానంద్, ఉస్మాన్, ఇబ్రహీం, మహేష్, సూర్య ప్రకాష్, మారుతి ప్రసాద్, నరసింగరావు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, బస్తీ, కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

- జీహెచ్ఎంసీ అధికారులతో కార్పొరేటర్ బన్నాల గీత సమావేశం



**నవతెలంగాణ-ఉప్పల్**

వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. సోమవారం చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వివిధ శాఖ అధికారులతో మాట్లాడుతూ.. వర్షాకాలంలో డ్రయినేజీ సమస్యలు వస్తున్నాయని, మంచి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్ల పైన వర్షం నీరు నిలువ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు. విద్యుత్ అధికారులు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు నాలా పూడికతీత పనులను పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్‌తో ఆలస్యమైన పనులను మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. శానిటేషన్ డిపార్టుమెంట్ వారు గార్బేజ్ నిలువలు తొలగించాలని, గార్బేజ్ స్థావరాల్లో తరచూ బ్లీచింగ్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డీఈ నిఖిల్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్, జలమండలి అధికారులు డీజీఎం రజనీకాంత్, ఏజీఎంలు సత్యనారాయణ, అసిఫ్ అలీ, శానిటేషన్ డీఈ చందన, సూపర్‌వైజర్ రాజేశ్వర్ రెడ్డి, విద్యుత్ ఏఈ నిఖిల్, లైన్‌మన్ బాలచందర్ ఉన్నారు.

## నృత్య తరంగణి అవార్డు అందుకున్న మోక్షాధృతి



**నవతెలంగాణ-ఘట్కేసర్**

శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచి తన నృత్యంతో ఆహుతులు, అతిథులు, గురువులను మెప్పించిన మోక్షాధృతి నృత్య తరంగిణి అవార్డును అందుకుంది. నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తులో తెలంగాణ రాష్ట్ర 10వ వార్షికోత్సవ సాంస్కృతిక సంబురాలు, సరాగాలలో భాగంగా శ్రీమహతి అకాడమీ, తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిర్వహించిన నృత్య ప్రదర్శనలో శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్‌కు చెందిన మోక్షాధృతి అత్యుత్తమ ప్రదర్శన నిర్వహించి నృత్య తరంగిణి అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా నాట్య గురువు డాక్టర్ జాన్సీ రామ్, మహతి అకాడమీ చైర్మెన్ డాక్టర్ జయశ్రీశర్మ, తెలంగాణ కళా జాగృతి ఫౌండేషన్ సెక్రెటరీ ఎం. రామదాసులు మోక్షాధృతిని అభినందించి ఆవార్డును అందజేశారు. మరెన్నో వేదికలపై నృత్య పరిమళాలను అందించి మంచి ఉజ్వల భవిష్యత్ కు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలకు చెందిన కళాకారులు, నాట్య గురువులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 'నీట్'పై విచారణ జరిపించి రీ ఎగ్జామ్ నిర్వహించాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



**నవతెలంగాణ-మేడ్చల్**

నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి రీ ఎగ్జామ్ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 4వ తేదీన దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లవడు తున్న సమయంలో నీట్ పరీక్షా ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ ప్రకటించిందన్నారు. ముందు జూన్ 14న ఫలితాలు వెల్లడిస్తామని చెప్పి ఎలాంటి సమాచారం లేకుండా 4వ తేదీన ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా ఆందోళనలు మొదలైయ్యాయని తెలిపారు. ఎన్టీఏ పారదర్శకతపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు. గత పరీక్షలలో ఎన్టీఏ చేసిన తప్పిదాలు, అవకతవకలు మళ్లీ పునరా వృతం అవుతున్నాయని గుర్తుచేశారు. ఎంబీబీఎస్-బీడీఎస్ గ్రాడ్యుయేట్ స్థాయి ప్రవేశ పరీక్షలో మొత్తం మార్కులు 720 ఉంటాయని, ప్రతి సరైన సమాధానానికి నాలుగు మార్కులు ఇస్తారని పేర్కొన్నారు. ప్రతీ తప్పు సమాధానానికి మొత్తం మార్కుల నుంచి ఒక మార్కు తీసివేస్తారని తెలిపారు. సమాధానం లేని ప్రశ్నలు గుర్తించబడవని, అలాంటప్పుడు 719, 718 వంటి మార్కులు పొందడం గణితశాస్త్రంలో సాధ్యం కాదన్నారు. కానీ అలాంటి సందర్భాలు ఈ ఫలితాల్లో కనిపించాయన్నారు. ఈ ఏడాది గ్రేస్ మార్కింగ్ కోసం ఎన్టీఏ క్యాజ్‌వలుగా ఒక ప్రకటనలో తెలిపిందన్నారు. కానీ ప్రరీక్షకు ముందు ప్రచురించిన మార్గదర్శకాలలో ఎక్కడా గ్రేస్ మార్కింగ్ విధానం గురించి ప్రస్తావించలే దని స్పష్టం చేశారు. ఒకే సెంటర్ నుంచి వరుసగా రూల్ నంబర్లు ఉన్న విద్యార్థులు ఒకే మార్కులను పొందారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. యాధృచ్ఛికంగా 720కి 720మార్కులు వచ్చిన అభ్యర్థులు ఇక నుంచి ఆయా ప్రయివేట్ కాలేజీలలో అడ్మిషన్ తీసుకోవాల్సి వస్తుందన్నా రు. మోదీ ప్రభుత్వ హయాంలో ఎన్ఎంసీ, ఎన్టీఏలు సంయుక్తంగా వైద్య విద్యను ప్రయివేటీకరించిన తీరు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి



**నవతెలంగాణ-ఘట్కేసర్**

కేంద్ర మంత్రిగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ మాధ వనేని రఘునందన్‌రావుతో కలిసి రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గొంగల్ల బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిపై నిత్యం ట్రాఫిక్ జామ్.. ఇబ్బందుల్లో ప్రజలు



**నవతెలంగాణ-అల్వాల్**

హైదరాబాద్, కరీంనగర్ హైవే రాజీవ్ రహదారిపై ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాజీవ్ రహదారి నుంచి హకీంపేట్ బస్టాప్ వరకు ప్రతీ రోజు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ఈ సమస్యపై పలు రాజకీయ పార్టీలు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణానికి హామీ ఇచ్చినా ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తుండటంతో రోడ్డు పక్కన ఉన్న చెట్లు రోడ్డుపై పడే ప్రమాదం పెరిగింది. పెరిగిన చెట్లతో గతంలో ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించి రోడ్లపై వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రమాదాలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కు శుభాకాంక్షల వెల్లువ



**నవతెలంగాణ-అల్వాల్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్ కుమార్‌ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావులు సోమవారం ఢిల్లీలోని ఘోరి అపార్టుమెంట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాణిక్యరెడ్డి మేడ్చల్ జిల్లా కార్యదర్శి, నగేష్, రాజిరెడ్డి, జేఎస్ఆర్, శ్రీనివాస్ రెడ్డి, జగన్, మాణయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పుష్పగుచ్చాలు ఇచ్చిన మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరేష్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

**నవతెలంగాణ, బేగంపేట**

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో విశ్రా విద్యార్థుల ప్రభంజనం



**నవతెలంగాణ - మీర్‌పేట్**

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బాలాపూర్ విశ్రా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ హరిహారనాథ్ శర్మ మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మా కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తూ ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన వి భాను ప్రకాష్ నాయక్-29 ర్యాంకు, జి శ్వేత-ర్యాంకు-1230,ఎం శృతి ర్యాంకు-1569, వై శివాని ర్యాంకు- 5054,భాను ప్రకాష్ ర్యాంకు- 7049,కాసు కసి తనీష్ ర్యాంకు-10561 సాధించారని పేర్కొన్నారు. ఈ ర్యాంకులు ఒకే బ్రాంచ్ నుండి కేవలం 150 మందిలోనే 6ర్యాంకులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా కళాశాలలో ఉన్నత ప్రమాణాలతో ఒత్తిడి లేని విద్యా బోధన ఉన్నందున వల్లనే ఇది సాధ్యం అయ్యిందని, అధ్యాపకులు, విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం చేస్తున్నందుకు గర్విస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలకు కారణమైన అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
మంగళవారం | జూన్ 11, 2024 | www.navatelangana.com

## 'లక్కీ అరేబియన్ మండి' రెస్టారెంట్ ప్రారంభం



**నవతెలంగాణ-కుత్బుల్లాపూర్**

జీడిమెట్ల 132 డివిజన్ సుచిత్ర - కుత్బుల్లాపూర్ ప్రధాన రహదారిలో మహమ్మద్ ఖలీల్, మహమ్మద్ ఇరాజ్, మహమ్మద్ రియాజ్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "లక్కీ అరేబియన్ మండి" రెస్టారెంట్‌ను సోమవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనాన్ని భోజనం ప్రియులకు అందించి నపుడు వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ జగన్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, సమ్మయ్య నేత, కాలే గణేష్, నరేందర్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్ చెరువులో వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి చూడగా.. అతనికి సంబంధించిన ఆనవాలు ఏమీ లేకపోవడంతో ఆ వ్యక్తి ఎవరనేది తెలియకుండా ఉందన్నారు. అతని వయసు 25 నుంచి 30 సంవత్సరాలు ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## రానున్న 3 నెలలు జాగ్రత్తగా ఉండాలి

- వర్షాకాల ప్రణాళికలను సిద్ధం చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- మున్సిపల్ కమిషనర్లతో సమావేశం



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

వర్షాకాలం సమీపిస్తున్నందున రానున్న మూడు నెలలు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్లను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్నందున ముందస్తుగా వర్షాకాల ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేయాలన్నారు. ఎమర్జెన్సీ బందాలను అప్రమత్తం చేసి వరద నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. మ్యాన్ హెూల్స్, కంట్రోల్ రూమ్, నాళాల పూడికతీత పనులు, ఎమర్జెన్సీ బందాల గురించి మున్సిపల్ కమిషనర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాళాలల్లో ఉన్న పూడిక పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డ్రయినేజీ లంతా క్లీన్‌గా ఉంచాలని తెలిపారు. డిజాస్టర్ టీములను రెడీగా ఉంచాలన్నారు. అవసరమైన బేసిక్ ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉండే విధంగా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. డ్రయినేజీ మూతలు ఓపెన్ చేయకూడదనీ, ఓపెన్ చేసి ఉన్నా.. మూతలను బయట పెట్టకుండా వెంటనే మూసేయాలన్నారు. ఎక్కడైనా మ్యాన్ హెూల్‌లు, నాలాలు ఓపెన్ చేసి ఉంటే బ్యానర్ తయారు చేసి డేంజర్ బోర్డు అని తెలియజేసేలా సూచిక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీకి అనుసంధానంగా కనెక్షన్ ఇవ్వాలన్నారు. చెరువులు ఉన్నచోట ఎఫ్‌టీఎల్. బౌండరీలను ఏర్పాటు చేసి, పిల్లర్లు కట్టి పేయింట్ వేయాలన్నారు. ప్రతిరోజూ మున్సిపల్ కమిషనర్లు తనిఖీలు చేపట్టాలన్నారు. డిజాస్టర్ టీములను అలర్ట్‌గా ఉంచాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య ఎదురుకాకుండా వర్షం నీరు రోడ్లమీద పడగానే వెళ్లే విధంగా మ్యాన్ హెూల్‌లో ఉన్న చెత్తను తొలగించాలని తెలిపారు. ఎమర్జెన్సీ బందాలను ఏర్పాటు చేసి ఏర్పడిన సమస్యను అధిగమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నివారణా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాల రోజు..
## నీట్ ఫలితాలు వెల్లడించడంపై అనుమానాలు

- తెలంగాణ విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపకపోవడం విద్యార్థులను మోసం చేయడమే
- విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం
- నవతెలంగాణ విద్యార్థి శక్తి అధ్యక్షుడు పవన్ కుమార్



**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

ఎన్నికల ఫలితాలు వెల్లడించిన రోజునే, నీట్ ఫలితాలు ప్రకటించడంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) అక్రమాలకు పాల్పడిందని నవతెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్రఅధ్యక్షుడు పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 3వ సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి, సంబరాలు చేసుకోవడం కాదు.. ముందు మే 5వ తేదిన జరిగిన నీట్ పరీక్షల ఫలితాలు, ముందుగా మే 14న ప్రకటిస్తాం అని తెలిపి, చడీ చప్పుడూ లేకుండా సరిగ్గా ఎన్నికల ఫలితాలు వెల్లడించే తేది రోజునే, నీట్ ఫలితాలు ప్రకటించడం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) అక్రమాలకు పాల్పడింది అని అనుమానించారు. అంతే కాకుండా ఉత్తరాది రాష్ట్రాల వారికి గ్రేస్ మార్కులు ప్రకటించి, తెలంగాణ విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపకపోవడం విద్యార్థులను మోసం చేయడం, సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. నీట్ పరీక్ష పత్రం లీక్ అయిందని చెప్పినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు కూర్చోవడం సమంజసం కాదని.. ఇప్పటికైనా ఆడంబరాలు సంబరాలు చేసుకోవడం పక్కన పెట్టి, 23లక్షల విద్యార్థుల ఆవేదనను పట్టించుకుని, తక్షణమే సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించా లన్నారు. నీట్ పరీక్షను రద్దు చేయడమే కాకుండా ఎన్‌టీఏ సంస్థని కూడా రద్దు చేసి, నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని కోరారు. ఒకవేళ విద్యార్థులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని మరో ఉద్యమానికి సిద్ధం అని నవ తెలంగాణ విద్యార్థి శక్తి (ఎన్‌టీవీఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఈ.పవన్ కుమార్ డిమాండ్ చేశారు.

## సమాజ హితం కోసం కృషి చేయాలి




- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

సమాజ హితం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్‌లోని బాల వికాస పాఠశాలలో, చదువుతున్న చెవిటి, మూగ విద్యార్థులకు సహస్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.. ఉచితంగా కంటి అద్దాలను విద్యార్థులకు ఎమ్మెల్యే అందజేశారు. ఉచితంగా చెవిటి, మూగ విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని, ఎంతో మందికి ఆదర్శప్రాయులుగా నిలిచరన్నారు. చెవిటి, మూగ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. సమాజం కోసం ఏదో ఒక రూపంలో సేవ చేయాలని, ఇతరలుకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 130 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అందచేయడం జరిగిందని తెలిపారు. 1000 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం, సమాజ హితం పాటుపడుతున్న సహస్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సహస్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కృష్ణ కిషోర్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, జిల్లా గణేష్, ఆంజనేయులు, బాబు మోహన్ మల్లేష్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ. వివేకానందని సోమవారం కలిసి పలు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలక్షన్ల కారణంగా శంకుస్థాపన జరిగి ప్రారంభించని అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తిచేసి, నూతన పనులను చేపట్టి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

## గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి సంతోష్
- కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో వినతి



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో గుర్తింపు లేని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యా హక్కు చటాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. 1-7వ తరగతి వరకు పర్మిషన్ తీసుకుని 8,9,10 వ తరగతులు నడిపిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓపెన్ పర్మిషన్ తీసుకుని సీబీఎస్సీ పేరిట రూ.లక్షలు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటి వరకు గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రయివేటు, కార్పొరేట్, సీబీఎస్సీ విద్యాసంస్థలు అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాకముందే అడ్మిషన్ పేరిట విద్యార్థుల నుంచి రూ.లక్షలు దోపిడీ చేసుకుంటున్నా విద్యాధికారులు మాత్రం స్పందించడం లేదన్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అపార్ట్‌మెంట్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో పాఠశాలలను నడిపించడం విద్యా హక్కు చట్టానికి విరుద్ధమని తెలిసినా పర్మిషన్ ఇస్తున్న విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పేద, బడుగు బలహీన విద్యార్థులకు 25 శాతం ఉచిత నిర్బంధ విద్య కేటాయించాల్సిన ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఒక బ్రాంచ్‌పై పర్మిషన్ తీసుకుని కార్పొరేట్ విద్యాసంస్థలు నాలుగు నుంచి పది విద్యాసంస్థలు నడుపుతున్నా విద్యాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాల బిల్డింగ్‌లోనే హాస్టల్ కూడా నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, లేని పక్షంలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్, జిల్లా నాయకులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ప్లే స్కూళ్లలోనే సులభతర విద్య..



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్
- శ్రీ ఇందిరా ప్లే స్కూల్ ప్రారంభం

**నవతెలంగాణ-జగద్గిరిగుట్ట**

చిన్నారి విద్యార్థులు ప్లే స్కూళ్లలోనే విద్యను సులభతరంగా అర్థం చేసుకోగలరని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఆదివారం సాయంత్రం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మ నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన"శ్రీ ఇందిరా ప్లే స్కూల్"ను స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆడుకునే వయసులో సరదాగా విద్యను ప్రారంభించడంలో ప్లే స్కూళ్ళు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. విద్యార్థుల మనోభావాలకనుగునంగా ఉపాధ్యాయులు విద్య బోధించాలని సూచించారు. స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని పాఠశాల యాజమాన్యానికి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాగ్గేయకారులు, ప్రముఖ గాయకులు దరువు అంజన్న, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మెన్ వేణు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మానంద చారి, రవీందర్ రెడ్డి, దాసు, వివేక్, మనోజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాంబే కాలనీ సమస్యలను పరిష్కరిస్తా



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**నవతెలంగాణ-కూకట్‌పల్లి**

వాంబే కాలనీ సమస్యలను పరిష్కరించి, సుందరంగా తీర్చి దిద్దుతా అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆల్విన్ డివిజన్ ఆల్విన్ కాలనీ పరిధిలోని వాంబే కాలనీలో రోడ్డు డ్రయినేజీ లైన్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి వాంబే కాలనీలో పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వాంబే కాలనీలో కొన్నిచోట్ల బిల్డింగ్ల మధ్యలో నూతన డ్రయినేజీ లైన్ నిర్మించి, ప్రధాన లైన్‌కు కలిపి డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులకు తెలియచేసారు. కాలనీలో చాలాచోట్ల మట్టికుప్పలు ఉన్నాయని, వాటిని తొలగించకుంటే రానున్న వర్షాకాలంలో కుత్బుల్లాపూర్ నుంచి వచ్చే వరద నీటితో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కాబట్టి వెంటనే మట్టికుప్పలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కాలనీలో అవసరమైన సీసీ రోడ్డు కొరకు ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. అతి త్వరలో వాంబే కాలనీలోని డ్రయినేజీ సమస్య పరిష్కరించి, మట్టి కుప్పలు తొలగించి, సీసీ రోడ్లు నిర్మించి, చెట్లు పెట్టి కాలనీని సుందరంగా తీర్చిదిద్దుతానని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎఇ శ్రావణి, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఆర్.పి నాగేశ్వర్ నాయక్, ఎంటమాలజీ సూపర్‌వైజర్ డి.నరసింహులు, సూపర్‌వైజర్ శివ, ఎస్.ఎఫ్.ఎ సుదర్శన్, వెంకట్ రెడ్డి, వాంబే కాలనీ వాసులు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాం
## బహుజనులకు ఆమోద యోగ్యంగా ఉండాలి



- కూకట్‌పల్లి మండల కన్వీనర్ పరశురామ్

**నవతెలంగాణ-బాలానగర్**

ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర చిహ్నానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తూ బాలానగర్ మండల రెవెన్యూ అధికారికి, కూకట్‌పల్లి మండల కన్వీనర్ పరశురామ్ వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మసమాజ్ పార్టీ సూచించిన తెలంగాణ రాష్ట్ర చిహ్నాం బహుజనులందరి ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ఆమోదయోగ్యంగా ఉండబోయే విధంగా చిహ్నాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి కన్వీనర్ గొట్టే సురేష్ మహారాజు మాట్లాడుతూ.. 93శాతం బహుజనుల రాజ్యం కోసం ఆత్మగౌరవ పోరాటం చేసిన సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న, సమ్మక్క సారలమ్మలు, బహుజనుల రాజ్యాన్ని స్థాపించడం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన త్యాగధనులు అన్నారు. అదేవిధంగా ప్రపంచ మేధావి, జ్ఞానానికి ప్రతీక, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుకు ఉస్మానియా యూనివర్సిటీని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోలో ఈ చిహ్నాంలో ఉండడం బహుజనుల ఆత్మగౌరవ ప్రతీకగా భావించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, తాండ్ర శ్రీనివాస్, కంటోన్మెంట్ కంటెస్టడ్ ఎమ్మెల్యే అభ్యర్థి గుండేటి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రికి కేటాయించిన స్థలాన్ని
## మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు హ్యాండోవర్ చేశారా లేదా...

- సీపీఐ(ఎం) నాయకులు కృష్ణ నాయక్, సీపీఐ సలహాదారులు శివప్రసాద్

**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

కేపీహెచ్‌బీ కాలనీ 5వ ఫేజ్‌లో ఆస్పత్రికి కేటాయించిన స్థలాన్ని హౌసింగ్ బోర్డు వారు మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు వారికి హాండోవర్ చేశారా లేదా వివరాలు తెలియజేయాలని కోప్ స్వచ్ఛంద సంస్థ, సీపీఐ సలహాదారులు శివప్రసాద్, సీపీఐ(ఎం) నాయకులు కృష్ణ నాయక్‌లు కోరారు. సోమవారం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మెన్, హౌసింగ్ కమిషనర్‌లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ 5వ ఫేసులో 2023 జూన్ 10వ తేదిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణానికి ఆనాటి తెలంగాణ రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారన్నారు. సంవత్సరంలోపు ఈ ఆస్పత్రిని నిర్మించి, ప్రజలకు అంకితం చేస్తామని చెప్పారన్నారు. నేటికి సంవత్సరం కాలము పూర్తి అయినది కానీ, ఇంతవరకు ఆ ఆస్పత్రి నిర్మాణం మొదలుపెట్టలేదు కదా అక్కడ శిలాఫలకం కూడా తీసివేయడం జరిగిందన్నారు. ఆ స్థలమంతా రాళ్ల రప్పలతో నిండిపోయి ఉందన్నారు. ఇంతవరకు ఆ యొక్క స్థలం హౌసింగ్ బోర్డ్ అధికారులు మెడికల్ డిపార్ట్‌మెంట్ వారికి హ్యాండోవరు చేయలేదని ఆ కారణము చేతనే ఆస్పత్రి పనులు ముందుకు సాగలేదని తెలిసిందన్నారు. హాస్పిటల్ కట్టటానికి ఆ స్థలము శాంక్షన్ అయిందా లేదా, కడతారా కట్టరా అని తెల్చి చెప్పాలన్నారు. గతంలో అఖిలపక్షి కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసిన సంగతి అందరికీ తెలుసని, ఆ యొక్క నిర్మాణం నేటి వరకు జరగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి ఆరు నెలలు అయినా కూడా ఇంత వరకు ఆ హాస్పిటల్ నిర్మాణం గురించి మాట మాత్రం కూడా మాట్లాడలేదన్నారు. కాలనీలో శాంక్షన్ అయిన హాస్పిటల్‌లు త్వరలో నిర్మించాలని, కాలనీ వాసులు కోరుతున్నా రని తెలిపారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు నాయ కులు అనేక స్వచ్ఛంద సంస్థల సభ్యులు, కాలనీ వాసులు కలిసి హాస్పిటల్ కోసం ఉద్యమించామన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వచ్చింది చాలా సంతోషం... మరి 100 పడకల హాస్పిటల్ నిర్మాణం విషయములో కాంగ్రెస్ ప్రభుత్వం కాలనీవాసులకు న్యాయం చేయాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి..
## పేదలకు ఆరోగ్య ప్రదాయిని..



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

**నవతెలంగాణ-బాలానగర్**

ముఖ్యమంత్రి సహయ నిధి పేదలకు ఆరోగ్య ప్రదాయిని అని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన సంగెపుల బక్కయ్య గత కొంతకాలం నుంచి అనారోగ్యానికి గురయ్యారు. ఈ కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ ప్రాంతానికి చెందిన బక్కయ్య కుమారుడు శ్రీకాంత్ కూకట్‌పల్లి సీనియర్ నేత గొట్టి ముక్కల వెంకటేశ్వరరావును కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ద్వారా నిమ్స్ ఆస్పత్రికి పంపించి ఎస్టిమేషన్ తెప్పించుకుని ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి రూ.1 లక్ష 75 వేలు మంజూరయ్యాయి. విషయాన్ని అతని కుమారుడు శ్రీకాంత్‌కు తెలిపి, బాలానగర్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యానికి గురైన బక్కయ్య కుటుంబానికి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బక్కయ్య కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ మల్లిగారి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి



- కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్

**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

నాలా పూడికతీత పనులను రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. అల్లాపూర్ మూసాపేట డివిజన్ పరిధిలోని రామారావు నగర్, కబీర్ నగర్, పాండురంగ నగర్, స్నేహపురి కాలనీ ప్రాంతాల్లోని పలు నాలాలను కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక వర్షపాతం నమోదైన సందర్భంలో ఈ నాలా పక్కన ఉన్న ప్రాంతాలు ముంపునకు గురయ్యేవి దీంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో నాలా పక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిటైనింగ్ వాల్ తోపాటు పైన స్లాబ్ వేసి పూర్తిగా మూసివేయాలన్నారు. లేనిపక్షంలో వర్షాకాలంలో దోమల ముసిరి ప్రజలు వ్యాధిన పడే అవకాశం ఉందన్నారు. అవసరమైన పక్షంలో నాలాల నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మణ్, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, పోటీ చేసిన కార్పొరేటర్లు సయ్యద్ బాబు, గోపాల్ రెడ్డి, గోపి శెట్టి రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సతీష్ గౌడ్ డివిజన్ నాయకులు నరసింహ యాదవ్, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## శారీరక సామర్థ్య క్రీడా నైపుణ్య పరీక్షలు ప్రారంభం

**నవతెలంగాణ-ఓయూ**

శాతవాహన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో టీజీ పీఈసెట్ 2024లో భాగంగా సోమవారం అభ్యర్థులకు శారీరక సామర్థ్య, క్రీడానైపుణ్య పరీక్షలు ప్రారంభమయ్యాయని టీజీ పీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 478 విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని...344-బి.పి.ఇడి.. 134 డి.పి.ఇడి. కోర్సులలో ప్రవేశానికి నిర్వహిం చిన పరీక్షలలో పాల్గొన్నారని చెప్పారు. మొదటి రోజు పురుష అభ్యర్థులకు, మహిళా అభ్యర్థులకు వేర్వేరుగా 100 మీటర్లు, 800 మీటర్లు, షాట్‌పుట్, లాంగ్ జంప్, హై జంప్, ఒక విభాగంలో నైపుణ్య పరీక్షను(వేర్వేరుగా) నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్. ఎం. వరప్రసాద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ ఆచార్య జె.ప్రభాకర్ రావు, విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డా. నజీముద్దీన్ మునావర్, రాష్ట్రంలోని వివిధ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలల ఆచార్యులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్కు సంబంధించిన కోచ్ లు, పరీక్షల నిర్వహణాధికారులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం ప్రారంభం



**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

రహమత్ నగర్ మెయిన్ రోడ్, మధురానగర్ పోలీస్ స్టేషన్ పక్కన గల కమర్షియల్ బిల్డింగ్ లో, ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూమ్ ను స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎగ్బాల్, మన్సూర్ ,శ్రీనివాస్ గౌడ్ , తదితర కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.




ఫిర్యాదులను

## సకాలంలో పరిష్కరించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- తిరిగి ప్రారంభమైన ప్రజావాణి

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందునమూ డు నెలల తర్వాత తిరిగి సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ ప్రజల నుంచి మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆమ్రపాలి విన్నపాలు స్వీకరించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఎన్నికల కోడ్ ఉన్నందున జీహెచ్ఎంసీలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి ప్రతి సోమవారం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 27 విన్నపాలు వచ్చాయని దాంతో పాటు ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 8 విన్నపాలు వచ్చాయని, వీటన్నిం టినీ వారం రోజుల్లో పరిష్కరించడం జరుగుతుం దన్నారు. సమస్యలను సకాలంలో పరిష్కరించని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుం టామన్నారు. కమిషనర్ ఆమ్రపాలి మాట్లాడుతూ సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ప్రాపర్టీ టాక్స్‌లకు సంబంధించిన విన్నపాలు ఎక్కువగా వచ్చిన నేపథ్యంలో వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజావాణి విన్నపాలను అధికారులు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కే.శ్రీవాత్సవ, శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, గీత రాధిక, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, యాదగిరి రావు, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్ చీఫ్ ఎంటమాలజీ డాక్టర్ రాంబాబు, ట్యాక్స్ వాల్యు యేషన్ ఆఫీసర్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో మొదలైన ప్రక్షాళన..!

- జీహెచ్ఎంసీలో, జలమండలిలో భారీగా బదిలీలకు రంగం సిద్ధం
- ప్రతి విభాగం నుంచి ఆరా..

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రక్షాళన మొదలైట్లు తెలుస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, జలమండలిలో పెద్దఎత్తున బదిలీలకు రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే భారీగా మార్పులు చేర్పులు ఉండబోతున్నాయని ప్రచారం జోరందుకున్న విష యం తెలిసిందే. ఎన్నిక కోడ్ ఈనెల 6తో ముగియడంతో జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డులో చాలా ఏండ్ల తర్వాత భారీగా బదిలీలకు అధికారులు సమాయత్తం అవుతున్నారని తెలిసింది. ఒకే చోట మూడేండ్ల కంటే ఎక్కువ కాలం పని చేస్తున్న వారిని బదిలీ చేయాలన్న నిబంధనలున్నా, వాటి అమల్లో ఉన్నతాధికారులు చూసీచూడనట్టు వ్యవహరిం చారన్న విమర్శలున్నాయి. జీహెచ్ఎంసీ, వాటర్‌బోర్డులో గత ప్రభుత్వ హయంలో చాలా మంది అధికారులకు అప్పటి బడా నాయకులతో ఉన్న పరిచయాలతో ఒకే చోట తిష్ట వేసి కూర్చున్నారు. అందులో కొంత మంది అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కున్నప్పటికీ వారిని అప్పటి ప్రభుత్వంలో బదిలీ చేసేందుకు సాహసం చెయ్యలేదు. జీహెచ్ఎంసీలోనైతే ఒక్క చిన్న కంప్యూటర్ ఆపరేటర్, శానిటేషన్ సూపర్ వైజర్‌ను బదిలీ చేస్తే అప్పటి మున్సిపల్ మంత్రి పేషి నుంచి లేదా సీఏంఓ నుంచి కాల్ వచ్చేది. దాంతో ఉన్నతాధికారులు చిన్న స్థాయి జూనియర్ అసిస్టెం ట్‌ను సైతం బదిలీ చేయలేక పోయారన్న ఆరోపణ లున్నాయి. ఏండ్లకు ఏండ్లుగా పాతుకుపోయిన అధికా రులు ఇప్పటికీ చక్రం తిప్పుతున్నారంటే పరిస్థితి ఎలావుందో అర్థం చేసుకోవచ్చు.




**ప్రతి విభాగం నుంచి ఆరా..**

చాలా ఏండ్ల తర్వాత జీహెచ్ఎంసీలో పూర్తిస్థాయిలో ప్రక్షాళన మొదలైంది. మూడేండ్ల కంటే ఎక్కువ కాలం ఒకే సీటును పట్టుకొని వేలాడుతున్న వారిని బదిలీ చేసేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ సిద్ధమయ్యారు. కొద్దిరోజుల క్రితమే అడిషనల్ కమిషనర్ అడ్మిన్‌ను (దీర్ఘకాలికంగా పనిచేస్తున్న) లిస్టును తయారుచేసి తనకు ఇవ్వాలని ఆదేశించినట్టు తెలిసింది. కమిషనర్ ఆదేశాలతో జీహెచ్ ఎంసీలోని ప్రతి విభాగంపైనా ప్రత్యేక దృష్టి సారించారు. ఎవరు ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారు, ఏ క్యాడర్‌లో పనిచేస్తున్నారు, డిప్యుటేషన్‌పై వచ్చి ఎన్నేండ్లయింది, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరు అనే తదితర అంశాల పైన అధికారులు ఆరా తీస్తున్నారు. క్షేత్రస్థాయిలో బదిలీలు జరిగితే కొంత మేరకు అవినీతికి కూడా చెక్‌పడే అవకాశం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

**అప్పుడే జోరుగా పైరవీలు**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం పర్మనెంట్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిబ్బంది కలిపి 27 నుంచి 28 వేల మంది వరకు పనిచేస్తున్నారు. వీరిలో 18,500 శానిటేషన్ వర్కర్లు, 950 సూపర్ వైజర్లు, 500 నుంచి 800 మంది ఆపరేటర్లు, 500 మంది వరకు జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, 400 మంది సూపరింటెండెంట్లు, సుమారు 100 మంది అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, 20 మంది జాయింట్ కమిషనర్లు, 20మంది మెడికల్ ఆఫీసర్లు, 30 మంది డిప్యూటీ కమిషనర్లు ఇలా వీరందరినీ బదిలీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్టు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో చర్చ జరుగుతోంది. అయితే తమను కూడా బదిలీ చేస్తారని తెలుసుకున్న కొంతమంది పైరవీలు మొదలు పెట్టినట్టు తెలిసింది. మరికొంత మందైతే అదే పోస్టులో కొనసాగేలా పావులు కదుపుతున్నారు.

### ఏండ్లకు తరబడి సీట్లు వదలని 'జలమండలి' ఉద్యోగులు

హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్ (జలమండలి)లోని వివిధ డివిజన్ల పరిధిల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు, సిబ్బంది ఏండ్ల తరబడి ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. వాటర్ బోర్డులోని సెక్షన్లు, డివిజన్లు, సర్కిళ్లతోపాటు ప్రధాన కార్యాలయంలో వందలాది మంది అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారు. మూడేండ్లకుపైగా ఒకే చోట విధులు నిర్వహించే ఉద్యోగులను, సిబ్బందిని తప్పని సరిగా బదిలీ చేయాలి. కానీ బోర్డులో క్షేత్రస్థాయిలో ఈ నిబంధన అమలు కావడం లేదని ఆరోపణలున్నాయి. ముఖ్యంగా టీజీలు, ఎస్పీలు, సూపర్ జనరల్ పర్సస్ ఉద్యోగులు, జీపీలు(జనరల్ పర్సన్ ఎంప్లాయిస్) తదితర ఉద్యోగులను బదిలీ చేయడం లేదు. ముఖ్యంగా వర్క్ ఇన్‌స్పెక్టర్లు, మీటర్ రీడర్లు, లైన్‌మెన్స్, మీటర్ ఇన్‌స్పెక్టర్లు, సీవరేజ్ ఉద్యోగులు ఇలా ఒకే చోట డివిజన్లు, సెక్షన్లలో దాదాపు 15 నుంచి 20 ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తుండడంతో వీరు ఆడిందే ఆటగా పాడిందే పాటగా కొనసాగుతోంది. కొంత మంది సిబ్బందైతే అధికారుల మాటలను సైతం లెక్కచేయడం లేదని తెలిసింది. విధి నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పైరవీలకు పెద్దపీట వేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఇదిలావుండగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నా వారు కొద్దిరోజులకే తిరిగి యధా స్థానంలో పోస్టింగ్‌లు తెచ్చుకుంటున్నారని ఆరోపణలున్నాయి. మరికొందరైతే తాములేనిదే పనులు ముందుకు సాగవనే ధోరణిలో వ్యవహరిస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు

- రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులకు స్థానికుల ఫిర్యాదు

**నవతెలంగాణ-బంజారాహిల్స్**



ప్రభుత్వ స్థలంలో అక్రమ తవ్వకాలు చేపట్టడంతో అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకెళ్తే.. సోమాజిగూడలోని దుర్గానగర్ కాలనీలో మైసమ్మ ఆలయం ఉంది. స్థానికంగా పలు కుటుంబాలకు ఆలయం పక్కనుంచే వచ్చే పోయే దారి ఉంది. ఆలయంతో పాటు ఈ దారి ప్రభుత్వ స్థలంలో ఉంది. ఆలయం నిర్వహిస్తున్న వ్యక్తి తమదే ఆలయం అన్న కోణంలో అక్కడి ఇతర కుటుంబాలకు ఆటంకం కలిగించేలా స్థానికులు రాకపోకలకు ఉపయోగించే దారిని మూసివేస్తూ ట్యాంక్ పేరుతో తవ్వకాలు ప్రారంభించాడు. ఆక్రమణతో ఇంటికి దారి మూత పడిన పలు కుటుంబాలు పోలీసులకు రెవెన్యూ జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వర్షాల నేపథ్యంలో తవ్వకాల కారణంగా నీరు చేరి ఆ మార్గంలో రాకపోకలు సాగించే పిల్లలు అందులో పడిపో యి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో అధికారులు వెంటనే చొరవ తీసుకుని తవ్విన గుంతను పూడ్చి న్యాయం చేయాలని కోరారు. అధికారులు స్పందించి తవ్వకాలు వెంటనే ఆపేయాలని ఆదేశించారు.

## హమాలీ రేట్లు పెంచాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్
- సివిల్ సప్లై కార్యాలయం ముందు హమాలీల నిరసన

**నవతెలంగాణ-బంజారాహిల్స్**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ పంజాగుట్ట ఎర్రమంజిల్ కాలనీలోని పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యాలయం వద్ద హమాలీలు వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ రేట్లు పెంచాలని, హమాలీ కార్మికులకు ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం, పీఎఫ్, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా నియమించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దుచేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.



ఇదిలా ఉండగా కార్యాలయం ముందు బైఠాయించి శాంతియుతంగా నిరసన చేస్తున్న హమాలీలను పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా తాము కమిషనర్‌ను కలిసిన తర్వాతే ఇక్కడి నుంచి వెళ్తామని కార్మికులు అలాగే కూర్చున్నారు. అదే సమయంలో కార్యాలయం నుంచి బయటకు వెళ్తున్న కమిషనర్ వారి వద్దకు వచ్చి వినతి పత్రాన్ని స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సభ్యులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## తలసాని శంకర్ యాదవ్ కన్నుమూత

- పలువురు ప్రముఖుల నివాళులు

**నవతెలంగాణ-బేగంపేట్**



మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్(61) సోమవారం తెల్లవారు జామున మరణించారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున పరిస్థితి విషమించి మృతి చెందారు. శంకర్ యాదవ్ ప్రస్తుతం మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఆయన బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా పని చేశారు. హమాలీల అసోసియేషన్ అధ్యక్షుడిగా కార్మికుల సమస్యల పరిష్కా రానికి ఎంతో కృషి చేశారు. శంకర్ యాదవ్ మరణ వార్త తెలుసుకున్న వెంటనే మోండా మార్కెట్, బోయిన్ పల్లి మార్కెట్‌లకు చెందిన పలువురు వ్యాపారులు, కార్మికులు పెద్ద ఎత్తున వెస్ట్ మారేడ్ పల్లిలోని రాధికా కాలనీలో గల శంకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. శంకర్ యాదవ్ మృతదేహానికి నివాళులు అర్పించారు. తన సోదరుడి మృత దేహం చూసి తలసాని శ్రీనివాస్ కన్నీటి పర్యంతమైనారు.

**పలువురు ప్రముఖుల సంతాపం**

తలసాని శంకర్ యాదవ్ మృతి వార్త తెలియగానే పలువురు ప్రముఖులు వారి నివాసానికి చేరుకుని సంతాపం తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. మాజీమంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, మహమూద్ అలీ, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కాలేరు వెంకటేష్, మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్‌లు ఎర్రోళ్ల శ్రీనివాస్, అనిల్ కూర్మాచలం, రజనీ సాయిచంద్, మేడే రాజీవ్ సాగర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్, గడ్డం శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బీఆర్ఎస్ ఇన్‌చార్జి నివేదిత, బీజేపీ నాయకులు చీకోటి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహా, రాంబాబు యాదవ్, వివిధ పార్టీల నాయకులు శంకర్ యాదవ్‌కు నివాళ్లర్పించి సంతాపం తెలిపారు.



## కులగణన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి

**నవతెలంగాణ-ఓయూ**

ఎన్నికల కోడ్ ముగిసినందున బీసీ కులగణన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జీ వో నెం 26ను తీసుకువచ్చి రూ.150 కోట్ల బడ్జెట్ కేటాయించిందని గుర్తు చేశారు.కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాల ని కోరుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్, ఎంబీసీ అధ్యక్షుడు బడేసాబ్,నర్సింహా పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించిన జీఐఏ ఇండియా

**నవతెలంగాణ- జూబ్లీహిల్స్**

టైలర్ల కోసం జ్యువెలరీ మర్చండైజింగ్" కోర్సును ప్రారంభించడంతో ఎడ్యుకేషన్ పోర్ట్‌ఫోలియోను జీఐఏ ఇండియా విస్తరించింది. ఈ కొత్త కోర్సు లో చేరేవారికి సమర్థవంతమైన ఆభరణాల వ్యాపార వ్యూహాల కళ, విజ్ఞాన శాస్త్రంలో పరిజ్ఞానంను జీఐఏ అందిస్తుంది. జూబ్లీహిల్స్ లోని కార్యాలయంలో ఈ కోర్సును సోమవారం ప్రారం భించారు. ఈ కోర్సును భారతదేశంలోని నగల రిటైల్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి రూపొందించారు. అవసరమైన మర్చండైజింగ్ కాన్సెప్ట్‌లతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి రూపొందించిన ఈ కోర్సు, ఆభరణాల వ్యాపారులకు, వారి వ్యాపార లక్ష్యాలకు అనుగుణంగా వ్యూహాలను రూపొందించడానికి , అమ్మకాల విజయానికి తగిన శక్తినిస్తుంది. నగల వ్యాపార యజ మానులు, వ్యాపారులు, రిటైల్ సేల్స్ సిబ్బంది, కేటగిరీ /సెక్షన్/ ఫ్లోర్ మేనేజర్లు, స్టోర్ మేనేజర్లు కొత్తగా ప్రారంభించిన ఈ కోర్సులో నమోదు చేసుకోవచ్చు, ఇది వారానికి నాలుగు రోజుల పాటు ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు రిమోట్ లెర్నింగ్ ద్వారా నిర్వహి స్తారు. అలాగే జీఐఏ ఇండియా ముంబై క్యాంపస్‌లో ఉద యం 9 నుంచి సాయంత్రం 5 వరకు ఒక రోజు షెడ్యూల్ చేసిన ప్రాక్టికల్ సెషన్ కూడా ఉంటుంది. మొదటి బ్యాచ్ సోమవారం, జూన్ 10, 2024న ప్రారంభమవుతుంది.

రిటైలర్ల కోసం జ్యువెలరీ మర్చండైజింగ్ కోర్సు భారతీయ ఆభరణాల లక్ష్య వినియోగదారులను అర్థం చేసుకునే వివరాలను అన్వేషిస్తుంది కోర్సులో చేరిన వారికి వినియోగదారుల పోకడలు, ప్రాధాన్యతలు, కొనుగోలు అలవాట్లను గుర్తించడానికి , మూల్యాంకనం చేయడానికి తగిన సాధనాలను అందిస్తుంది. ఈ పరిజ్ఞానంతో, జువెల్లర్స్ తాము లక్ష్యంగా చేసుకున్న వినియోగదారు విభా గాలను సమర్థవంతంగా చేరుకోవడానికి, సంభాషిం చడానికి తమ వ్యాపార వ్యూహాలను అనుకూలీకరించవచ్చు, తద్వారా అమ్మకాలు, కస్టమర్ అనుభవాన్ని మెరుగు పరచవచ్చు. మొత్తం అభ్యాస అనుభవంపై బలమైన ప్రాధాన్యతతో, విద్యార్థులు కోర్సు పూర్తయిన తర్వాత కూడా కేస్-స్టడీస్, గ్రూప్ డిస్కషన్‌లలో పాల్గొనవచ్చు.

"నేటి పెరుగుతున్న పోటీ మార్కెట్‌లో నగల రిటైలర్‌లు విజయం సాధించాలంటే, మర్చండైజింగ్ కళను ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో తెలుసుకోవడం చాలా అవసరం. కోర్సు లో చేరిన వారు కోర్సు బ్లెండెడ్ మోడ్ ఆఫ్ లెర్నింగ్‌ను ఉపయోగి ంచుకోవచ్చు . తమ వ్యాపారం, వృత్తిపరమైన బాధ్యతలను సమతుల్యం చేసుకోవచ్చు, "అని జీఐఏ ఇండియా, ఎడ్యుకేషన్ అండ్ మార్కెట్ డెవలప్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ అపూర్వ దేశింగ్కర్ అన్నారు.



## ఘనంగా టీకేఆర్ జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ - మీర్ పేట్**

మాజీ ఎమ్మెల్యే, టీకేఆర్ విద్యాసంస్థల అధినేత తీగల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మీర్ పేట్‌లోని క్యాంపు కార్యాలయానికి నియోజకవర్గంలోని మహేశ్వరం, కందుకూర్ మండలంలోని వివిధ గ్రామాలతో పాటు బడంగ్ పేట్, మీర్ పేట్ కార్పొరేషన్, ఆర్ కె పురం, సరూర్ నగర్ డివిజన్ల, తుక్కుగుడ మున్సిపాలిటీ ప్రజలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలివచ్చి బొకేలతో, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గజ మాలలతో ఘనంగా సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయానికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు ప్రజలు, అభిమానులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మీర్ పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, స్థానిక కార్పొరేటర్లు ముద్దా పవన్, గజ్జల రామచందర్, జిల్లెలగూడ మాజీ ఉప సర్పంచ్ సిద్దాల బాలప్ప, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





**బడంగ్‌పేట్ :** తీగల కృష్ణారెడ్డిని టి.కే.అర్.కళాశాలలోని పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు రాళ్ళగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, బండారు మనోహర్,ఎర్ర మహేశ్వరి జైహింద్,ఎస్.బాలు నాయక్ లు కలిసి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి బొకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్.. మొక్కలు నాటిన బాలు

**నవతెలంగాణ-ఓయూ**

బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, విద్యార్థి నాయకుడు డా. తుంగ బాలు తన పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా యూనివర్సిటీలోని సరస్వతి అమ్మవారి దేవాలయ సన్నిధిలో మొక్కలు నాటారు. తెలంగాణ సాధించిన తర్వాత తెలంగాణలో గ్రీనరి పర్సెంటెజ్ పెరిగిందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ హరితహారంలో భాగంగా కోట్లాది మొక్కలు నాటి గ్రీన్ తెలంగాణగా తీర్చి దిద్దారని చెప్పారు. కేసీఆర్ అడుగు జాడలో నడుస్తూ జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను తీసుకువచ్చి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరి అందరిని భాగస్వామ్యం చేసి మొక్కలు పెట్టడం, వాటిని పరిరక్షించడం లో అవగాహన పెంచారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చాప భాస్కర్ గారు, పార్టీ రాష్ట్ర నాయకులు కొంపెల్లి నరేష్, పులి శ్రీకాంత్, వెంకటేష్, మన్నే ప్రభాకర్, తుంగ అక్షయ్ కుమార్, వినోద్, నవీన్ ఓయూ విద్యర్థులు పాల్గొన్నారు.



## తలసాని శంకర్‌కు ఎమ్మెల్యే పద్మారావు నివాళ్లు

**నవతెలంగాణ-ఓయూ**

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, బోయినపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ తలసాని శంకర్ యాదవ్ మతి పట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మారేడుపల్లిలోని ఆయన నివాసంలో శంకర్ యాదవ్ భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. తనకు శంకర్ యాదవ్‌తో దశాబ్దాల వ్యక్తగత అనుబంధం ఉందని, ఆయన మరణం తీరని లోటని నివాళులర్పించారు. మోండా మార్కెట్, బోయిన పల్లి మార్కెట్ లతో పాటు తెలంగాణా వ్యాప్తంగా వివిధ మార్కెట్లలో సమస్యల పరిష్కారానికి శంకర్ యాదవ్ కృషి చేశారని కొనియాడారు.



## కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

**నవతెలంగాణ - జూబ్లీహిల్స్**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని జూబ్లీహిల్స్ బీజేపీ నాయకులు, జిల్లా ప్రెసిడెంట్ ఎన్ గౌతమ్ రావు, నాయకులు లంకల దీపక్ రెడ్డి, అట్లూరి రామకృష్ణ, ప్రేమ్ కుమార్, గంగరాజు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.



# తలసాని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**

మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్‌కు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లు నివాళులు అర్పించారు. మోండా మార్కెట్ చైర్మెన్‌గా వ్యవహరిస్తున్న తలసాని శంకర్ యాదవ్ మరణ వార్త తెలుసుకున్న వారు, సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని రాధికా కాలనీలో గల శంకర్ యాదవ్ నివాసానికి చేరుకొని నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు.

# యువతి అదృశ్యం



**నవతెలంగాణ-సంతోష్ నగర్**

యువతి అదృశ్యమైన సంఘటన సోమవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మహబూబ్ నగర్ జిల్లా, వనపర్తి తాలూకా చీమన గుంటపల్లి గ్రామానికి చెందిన గొర్ల ప్రభాకర్ కుటుంబ సభ్యులతో హైదరాబాద్, సైదాబాద్ డివిజన్ సరస్వతి నగర్ లో నివసిస్తున్న ప్రభాకర్ కుమార్తె గొర్ల పద్మ ఈనెల 6న ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం చుట్టుపక్కల ఈ ప్రాంతాల్లో వేతికించడంతో పాటు తెలిసిన వారికి ఫోన్‌లో ఆరా తీసిన ఫలితం శూన్యం.. స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఆశ్రయించారు. బాధితుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 18న జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

- 13న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, విత్‌డ్రా
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఈ నెల 18వ తేదీన మత్స్యశాఖ జిల్లా సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ తెలిపారు. అదే రోజు ఫలితాలు వెలువడనున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఎన్నికల అధికారి నాగలింగాచారి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 13వ తేదీన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ఉంటుంది. ఈ నెల 18వ తేదీన ఎన్నికలు, అదే రోజు ఫలితాలు విడుదలవుతాయి. ఈ ఎన్నికలను మేడ్చల్ గ్రామంలోని అలంకరణ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో నిర్వహించనున్నారు.

# నాణ్యత లోపించిన పదార్థాలు విక్రయించిన బేకరీకి జరిమానా..




- నవతెలంగాణ వార్తకు స్పందన

**నవతెలంగాణ-దుండిగల్**

నాణ్యత లోపించిన పదార్థలు విక్రయిస్తున్న బేకరీలపై ఈ నెల 8న నవతెలంగాణ రాసిన కథనానికి స్పందన లభించింది. నాణ్యత లోపించిన పదార్థలు విక్రయిస్తున్న ఓ బేకరీకి దుండిగల్ మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. నిత్యం మనం తినే ఆహార పదార్థాలు ఆరోగ్యాలకు సంబంధించిది కనుక అవి విక్రయించే వ్యాపారస్తులు నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వినియోగదారుల అభిరుచుల మన్నలను పొందాలని దుండిగల్ మున్సిపల్ మేనేజర్ నరసింహులు తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని కేవీఆర్ వ్యాలీలో గల ఓవెన్ అండ్ స్పైస్ బేకరీలో ఇటీవల నాణ్యత లోపించిన కేక్ విక్రయించడంతో బాధిత కుటుంబీకుడు అస్వస్థతకు గురి అయిన విషయం తెలిసిందే. బాధితుడు దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌క ఫిర్యాదు చేయడంతో సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపల్ మేనేజర్ నరసింహులు నేతృత్వంలో ఓవెన్ అండ్ స్పైస్ బేకరీలో తనిఖీ నిర్వహించారు. విచారణ చేపట్టి సదరు యజమానికి రూ. 15,000 జరిమానా విధించారు. అదేవిధంగా పక్కనున్న టిఫిన్ సెంటర్‌లో 120 మైక్రాన్స్ కలిగిన ప్లాస్టిక్ సంచులు ఉపయోగించవలసి ఉండగా, 60 మైక్రాన్స్ కలిగిన క్యారీ బ్యాగ్‌లు ఉపయోగించడంపై రూ. 500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా మేనేజర్ నరసింహులు మాట్లాడుతూ వినియోగదారులకు ఆహార పదార్థాలు నాణ్యతతో, అభిరుచులకు తగినట్లు విక్రయిస్తే వినియోగదారులు వాళ్లంతట వాళ్లే మన దగ్గరకు వస్తారని తెలిపారు. అంతేకాకుండా వ్యాపారం మరింత అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. హోటళ్లే కానీ, ఏ ఇతర దుకాణాలైనా తినే ఆహార పదార్థాల విషయంలో వ్యాపారస్తులు లాభార్జన ధ్యేయంగా చూడరాదని హెచ్చరించారు. నాణ్యత లోపిస్తే వినియోగదారులు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో ఏ దుకాణాలైనా ప్రజలు నిత్యం తినే పదార్థాల విషయంలో శ్రద్ధ వహించకపోతే, చర్యలు తప్పవని ఏకంగా సీజ్జేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో మేనేజర్ నరసింహులు, ఎస్సై అంజయ్య, ఇన్వాల్మెంట్ ఇంజనీరింగ్, సాత్విక్, సిబ్బంది క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావుకు పూర్వపు పాత్రికేయుల ఘన నివాళులు



**నవతెలంగాణ-బంజారా హిల్స్**

ఈనాడు అధిపతి చెరుకూరి రామోజీరావు పత్రికా, రంగంలోనే గాక వివిధ రంగాల్లో తనదైన ముద్ర వేశారని, తెలుగు రాష్ట్రాలకేకాక దేశవ్యాప్తంగా తనదైనముద్ర వేశారని ఈనాడు పూర్వపాత్రికేయు అంతేవాసుల సమావేశంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. మోజీరావు మృతికి సంతాపంగా సమావేశంలో తీర్మానం ఆమోదించారు. రామోజీరావు వంటి పాత్రికేయదిగ్గజం తెలుగువారందరికీ ఆదర్శమంటూ, ఆతీర్మానంలో కీర్తించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్, ఎ.రజాహుస్సేన్, మండవ దుర్గాకుమార్, పాశం యాదగిరి, వినయ్ కుమార్, చెన్నయ్య, సుందర సాయి, ఇస్మాయిల్, హేమసుందర్,ఈనాడు బ్యూరో చీఫ్ వేణుగోపాల్,ప్రభృతులు తదితరులు మాట్లాడుతూ..వృత్తికీ,వ్యాపారాన్ని ఆయన ఒకేగాట కట్టలేదన్నారు. ధైర్యంగా వార్తలు రాసేలాపాత్రికేయులకు 'ధైర్యం' ఇచ్చేవారన్నారు. ఈనాడులో పని చేయడమంటే గర్వంగా ఫీలయ్యే లావుండేదన్నారు. ఒకటోతేదీనే జీతాలిచ్చిన ఏకైక సంస్థ ఈనాడు, రామోజీరావు మరిచి పోలేని అన్నారు. సభ ఆద్యంతం సభ ఏర్పాటుకు కృషిచేసిన వారందరికీ విశ్వేశ్వరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

---

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CHOUTUPPAL :: YADADRI BHONGIR DISTRICT AT: CHOUTUPPAL IA NO.197 OF 2015 O.S.No. 241 OF 2021**

Between:
Goshika Laxmaiah ...petitioner/Plaintiff
AND
Kodam Eashwaramma & Others ....Respondents/Defendants

To,
Goshika venkataiah S/o. late sathaiah age about 73 years occ; Pvt employe, R/o. new Maruti Nagar, kothapet, Hyderabad.

Please take notice that the plaintiff had filed suit for partition And separate position against the defendants therein O S NO.241 OF 2021 on the file of Hon'ble junior civil judge choutuppal,yadadri Bhongiri district And the Hon'ble court was pleased to order for paper publication for your appearance as such as your hereby informed to appear before honorable court personally are through your advocate on 20.06.2024 at 10.30 am or otherwise the matter will be decided. Heance the Notice.

**S.NARENDAR REDDY**
**T.MOHAN**
**MD.KHAYYUM PASHA**
Advocates,Choutuppal, Yadadri Bhongir Dist. Cell:9848947872.

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT : HAYATHNAGAR O.S.NO: 404 OF 2024**

**Between:**
V.Lavanya ...Plaintiff
AND
All concerned ...Defendant

To,
All Concerned (Defendant)
Whereas the above named Plaintiff filed above suit seeking relief of Declaration, Declaring the Plaintiff as absolute owner in respect of Schedule Property i.e. Plot No.125 admeasuring 195 Square Yards or 163.04 Square Meters, in Survey No.398, Situated at Torrur Village, Hayath nagar Mandal, R.R. District and bounded by **North** : 30' Wide Road, **South** : Plot No. 125, **East** : Neighbour's Land & **West** : 25' Wide Road by virtue of will dated 20.08.2019, executed by her Late Grandfather namely K.Syamsundar Rao who died on 23.08.2021.
Hence if any person/s or institution/s have any kind of objection whatsoever, may hereby summoned to appear in above court in person or by a Pleader duly Instructed and able to answer all material questions relating to the suit or who shall, be accompanied by some person able to answer all such questions **on the 4 th Day of July, 2024 at 10-30 A.M.** in the forenoon to answer the claim and further you are hereby directed to file within 30 days of notice of this Summon a written statement of your Defence and to produce on the said day all documents in your possession or power upon which you base your Defence. Take Notice that in default of appearance and to file written statement of any interested parties within thirty days the suit will be heard and determined in absence.

**//By the order of the court.//**
**V.NAOTHAM RAO**
**Advocate**
O/o 23-5-977, Murad Mahal, Shahalibanda, Hyderabad Ph.No. 9347082227
Counsel For the Plaintiffs

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. DISPUTE.NO: 1178 OF 2022**

**BETWEEN:**
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2nd Floor Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S.-500097., rep by its Authorised Signatory Sri.Moguthala Mahendar. PGT-05J-04 ...DISPUTANT

VERSUS

1.Ramesh Dasari, S/o.Ushaiah, R/o.H.No: 6-11-102, New Weaker Section Colony, Shivarampally, Rajendranagar, Ranga Reddy District-500052., Occ: Sub-Inspector of Police, ID No.198405623 1, O/o.Cyberabad City Commissionarate, Hyd.
2.Nagesh Gudise, S/o.G. Ramulu, R/o.Plot No.247, Sai Baba Nagar, Kismatpur, Rajendranagar, Hyd., Occ: Police Constable, ID No1417 573, Olo. Police Station, Rajendra nagar, Cyberabad, Hyd
3.Devaji, S/o.Mogulaji Late, R/o. H.No.1-79, Thirumalagiri ,Hanwada, Mahaboobnagar Dist-509334., Occ: Police Constable, ID No.14 18171, O/o. Police Station, Rajendranagar, Cyberabad, Hyd
4.Lalitha Dasari, W/o.Dasari Ramesh, H.No:6-11-102, New Weaker Section Colony, Shivarampally, Rajendranagar, Ranga Reddy Dist-500052.
5.Vijaya Lakshmi Tholkatte, W/o. Sathaiah, R/o.H.No:2-23/2, Yenkepally, Manneguda, Ranga Reddy District-501101.
....OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.63,204-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
Sd/-
**VADYALA SRINIVAS REDDY**
**Advocate**
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

---

## PUBLIC NOTICE

It is hereby informed to General Public that my client Samala Raji Reddy S/o Samala Narasimha Reddy R/o 2-16, Turkaguda, Ibrahimpatnam, Rangareddy has entered into Agreement of Sale to purchase Open Plot No.54 admeasuring 440 Square Yards , in Survey Nos. 16,17 situated at Mansoorabad (V), Saroornagar(M), Rangareddy District and bounded by:- **North:**40 ft Road, **South:** Plot No 37, **East:** Plot No 55 and **West:** Plot No 53 from Dayanand Rajaram Kadakuntla S/o Rajaram Kadakuntla who is owner and possessor of the said Open Plot Mansoorabad(V), Saroornagar(M), Ranga Reddy District and paid substantial sale consideration to him as advance and part of the sale consideration.
If any person or persons, firm or company has any sort of claim, right, or interest over the above-mentioned property, He, She / they may contact the undersigned with necessary documentary proof within (7) days from the date of publication of this notice, failing which my clients will complete the sale transaction and thereafter no claim will be entertained.

Sd/- BHOOMANANDHAM GANJI ADVOCATE. Cell:9392552949

---

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT :: AT: KUKATPALLY O.S.No.320 OF 2022**

**BETWEEN :**
Syed Nizamuddin ...Plaintiffs
AND
Gandla Santhosh and ors ...Defendants

TO,
1.M/s.S.V.S.Associates, Represented by its Managing Partner Sri Rangapally Narsimha s/o Late Sri Rangapally Sailu, aged 41Yrs., Occ:Business, Office Himayath nagar, office at 3-6-136/6 Street No.17, Hyd
2.Khaja Siraj Uddin s/o Late Sriu Khaja Shareef Uddin aged 57 Yrs Occ:bussiness, R/o H.No.0.8-1- 3 98/PM/211 , Paramount Colony, Tolichowki, Golconda, Hyd
3.K.Krishnaveni w/o K.Srihari Raju, Aged about 55 Yrs., occ: housewife, R/o.1-98/5/25 Pathrika Nagar, Madhapur, Serilingampally Mandal, R.R. District.

**NOTICE**

TThe Petitioners/Plaintiffs filed the above case, in which the suit schedule property is situated part and parcel of Plot bearing No. Plot No.39/ Western Part, in Sy No.78, admeasuring 150 Sq. Yds., situated at Madhapur Village, Serilingampally Mandal, R.R.District, BOUNDED BY:North: Plot No.26 South: 30'Wide Road East: Part of Plot No.39 West: Plot No.38 Property is coming up for appearance of the respondents for hearing and the case stands posted on 09.07.2024. Therefore, you may appear before the Hon'ble VI Additional District Judge, Ranga Reddy District **on 09.07.2024,** either in person or through your advocate without fail. Please take notice that in case of your absence the case may be heard and decided exparte. This is for favour of intimation.

**//BY ORDER OF THE COURT//**
**A.RAJESHWAR REDDY**
**ADVOCATE**
Off: # 5-35/97/A, Beside Weight Bridge, Near Kukatpally Courts, Prashanthnagar, Kukatpally, H Y D, Dial : 92463676 44

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. DISPUTE.NO: 606 OF 2022**

**BETWEEN:**
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, having its registered Office at # Plot No.10, 2nd Floor Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised Signatory Sri. Moguthala Mahendar. PGL-2R-35 ...DISPUTANT

VERSUS

1.Kamlu Chauhan Mudavath, S/o. M Ram Chandar, aged 36 years, R/o.H.No.4-81, Jainallypur Thanda, Boyapally, Mahaboob nagar District-509001., Occ:Police Constable, EmpCode: 6201 (40), O/o.Telangana PoliceGreyhounds Department, Rajendranagar, Hyd-500030.
2.Kethavath Ramu, S/o.K.Govind, aged 38 yrs, R/o.Flat No. 207, Manchanpally Enclave, Abhyu daya Nagar, G.R Nagar, Bandla guda Jagir Near Don Bosco School R R Dist-500086, Occ: Police Constable, EmpCode.601 6 (2495), O/o. Telangana Police Greyhounds Department, Rajendranagar, Hyd-500030.
3.Rathod Subhash, S/o.R Kishan, aged 45 yrs, R/o.B.No.2, Q.No-24 Police Firing Range, Near NIRD, Premavathipet, Rajendra Nagar R R Dist-500030., Occ: Police Constable, Emp Code: 2276 (263) O/o.Telangana PoliceGreyhounds Department, Rajendranagar, Hyd-500030.
4.Thejavath Nandhu, S/o. T.Laxman, aged 37 yrs, R/o.Flat No.5098/1, Manchirevula, Near Police Academy, Puppalguda, Rajendra Nagar R R Dist-500075 Occ: Police Constable, Emp Code : 6154 (759) O/o.Telangana Police Greyhounds Department, Rajendranagar, Hyd-500030.
5.Syed Atheeq Ahmed, S/o.Syed Ahmed, aged 37yrs, R/o.F.No.404 Ushodaya Residency, Gandham guda, Near HP Petrol Bunk, Peeramcheruvu, Himayathsagar Mandal, RR Dist-500008., Occ:Police Constable, Emp Code: 6147 (878), O/o.Telangana Police Greyhounds Department, Rajendranagar, Hyd-500030.
6.Mudavath Shakuntala, W/o.M.K Chauhan, aged 33 yrs, R/o.H.No. 4-81, Jainallipur Thanda, Boyapally, Mahaboobnagar District-509001., Occ: Business. ....OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.6,86,612-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKA TPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
Sd/-
**VADYALA SRINIVAS REDDY**
**Advocate**
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

---

**IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD. O.S.No. 2021 of 2024**

**Between:**
Smt. G Kamala & others ...Plaintiffs
And
To all concerned &another ...Defendants

To,
All Concerned

**NOTICE**

Please take notice that the above named Plaintiffs have filed the above suit to Declare the Plaintiffs as Legal Heirs of Late Sri.G. Malhar Rao, and the same is posted on 18-06-2024. That if any person/s has got any kind of objection in the above matter may appear before the Hon'ble Court **on 18-06-2024 at 10.30 A.M.** either personally or through an Advocate, failing the matter will be decided on the material available.

**//By the Order of the Court//**
**Ms.Sheetal Jain**
**Advocate**
Office at: 15-1-662, Ratan Towers, Goshamahal Road, Hyderabad Phone: 7989540162
Counsel for the Plaintiffs

---

**IN THE COURT OF THE HON'BLE XV ADDITIONAL DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT :: AT: KUKATPALLY O.S.No.319 OF 2022**

**BETWEEN :**
Syed Nizamuddin ...Plaintiffs
AND
Gandla Santhosh and ors ...Defendants

TO,
1.M/s.S.V.S.Associates, Represented by its Managing Partner Sri Rangapally Narsimha S/o Late Sri Rangapally Sailu, aged 41Yrs., Occ: Business, Office Himayath nagar, office at 3-6-136/6 Street No.17, Hyd
2.Khaja Siraj Uddin S/o.Late Sriu Khaja Shareef Uddin aged 57 Yrs Occ:bussiness, R/o.H.No.0.8-1-3 98 /PM/211 , Paramount Colony, Tolichowki, Golconda, Hyd
3.K.Krishnaveni w/o K.Srihari Raju, Aged about 55 Yrs., occ: housewife, R/o 1-98/5/25 Pathrika Nagar, Madhapur, Serilingampally Mandal, R.R. District.

**NOTICE**

The Petitioners/Plaintiffs filed the above case, in which the suit schedule property is situated part and parcel of Plot bearing No. Plot No.39/ Western Part, in Sy No.78, admeasuring 150 Sq. Yds., situated at Madhapur Village, Serilingampally Mandal, R.R.District, BOUNDED BY:North: Plot No.26 South: 30'Wide Road East: Part of Plot No.39 West: Plot No.38 Property is coming up for appearance of the respondents for hearing and the case stands posted on 09.07.2024. Therefore, you may appear before the Hon'ble VI Additional District Judge, Ranga Reddy District **on 09.07.2024,** either in person or through your advocate without fail. Please take notice that in case of your absence the case may be heard and decided exparte. This is for favour of intimation.

**//BY ORDER OF THE COURT//**
**A.RAJESHWAR REDDY**
**ADVOCATE**
Off: # 5-35/97/A, Beside Weight Bridge, Near Kukatpally Courts, Prashanthnagar, Kukatpally, H Y D, Dial : 92463676 44

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. DISPUTE.NO: 1177 OF 2022**

**BETWEEN:**
M/s.PUDAMI CHIT FUNDS PVT.LTD Jillelaguda, a company registered under the Companies Act.1956, having its registered Office at # Plot No.10, 2nd Floor Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised Signatory Sri. Moguthala Mahendar.PGL-05G-20 .....DISPUTANT

VERSUS

1.Ravinder Nath Thaker, S/o.T.Laxmi Shankar, R/o.H.No:13-6-219, Kumar jiguda, Karwan, Hyd-500028., Occ: Office Subardinate, Emp No.10490 54, O/o.Administrative Officer, SB, Anti-Corruption Bureau, Telangana, ACB Office, Banjarahills,Hyd-500034
2.Venkatesham, S/o.Venkaiah, R/o. H.No:11-24-788, Nallgutta, Ramgop alpet, Secunderabad-500003., Occ: Office Subardinate, Emp No.25800 02, O/o.Administrative Officer, SB, Anti-Corruption Bureau, Telangana, ACB Office, Banjarahills,Hyd-500034
3.Mohammed Mohsin, S/o.Late. Yousuf, R/o.H.No.8-2-676/1/B/7/26, Sri Ram Nagar, Banjarahills, Hyd-500034., Occ:Office Subardinate, Emp No.2600516, O/o.Administrative Officer, SB, Anti-Corruption Bureau, Telangana, ACB Office, Banjarahills, Hyd-500034.
4.Devender Gopu, S/o.Gopu Narayana, R/o.H.No:30-265/8/14-15, Flat No.302, Sai Charan Arcade, Venkateshwara Nagar, Old Safilguda Neredmet, Hyd-500056., Occ:Police Constable, Emp No.1502393, O/o. Administrative Officer, SB, AntiCorruption Bureau, Telangana, ACB Office, Banjarahills, Hyd-500034.
5.Nagalingam Gummadidala, S/o. Veeraiah, R/o.H.No.2-93/4/H/27, Taranagar, Masjid Road, Serilingampally, Ranga Reddy District-500019., Occ: Office Subardinate, Emp No.25 79964, O/o.Administrative Officer, SB, Anti-Corruption Bureau, Telangana, ACB Office, Banjarahills, Hyderabad-500034...
...OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.66,611-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
Sd/-
**VADYALA SRINIVAS REDDY**
**Advocate**
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

---

## CHANGE OF NAME

**I Bhukya Chaitra D/o Mohd Abdul Mukram, Bhukya Saraswathi.** age above 19 yrs R/o Flat No:502, B-Block Govt Quaters Asmanghad, Malakpet, Hyderabad-500036, TS. Do here by declare that I have change my name **Bhukya Chaitra to Shahreen Banu.**

---

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKJAGIRI DISTRICT, AT:KUKATPALLY O.S.NO.218 OF 2024**

**BETWEEN:**
PADMARAJU RAGHAVENDRA VARMA And others ...PLAINTIFFS
AND
ALL CONCERNED And another ...DEFENDANTS

To
D-1 ALL CONCERNED

**NOTICE**

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as the Legal Heirs of Late Padmaraju Syamala, W/o Padmaraju Raghavendra Varma who died on 7.07.1998 against the Defendants which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 26.06.2024 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

**[BY ORDER OF THE COURT]**
**Sd/-**
**KATTA SANKARAIAH, V.JAYA SIMHA, Advocates,**
Plot No.19/1, Road No.25, Vivekanandanagar Colony, Kukatpally, Hyderabad – 500 072.

---

**IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE : R.R.DISTRICT : AT IBRAHIMPATNAM : O.S.NO. 146 OF 2023**

Between :
G. Buchaiah ....Plaintiff
AND
U. Prabhu Kumar & others ...Defendants

To
Uppalapati Prabhu Kumar S/o U.J.V. Prasad, aged 45 years, occ: Business, R/o. H.No. 38-108/C, A.N.Colony, Sainikpuri X Road, Secunderabad ....Defendant No.1

Please take notice that the Plaintiff herein has filed a suit for Declaration to declare the alleged Regd., Agreement of sale - cum - General Power of Attorney (with possession) vide document No.743/2010, dated 17-2-2010 in respect of land bearing Sy.No. 368/A/1/1, measuring Ac.1-20 gts., situated at Thummaloor Village, Maheshwaram Mandal, R.R. District, vide O.S.No.146/ 2023, on the file of the Hon'ble Prl. Senior Civil Judge, at Ibrahim patnam and the same is posted on 21-6-2024 for your appearance and counter in the matter. As such, any person or persons have any sort of objection in respect of said claim of the Plaintiff may approach the Hon'ble Court at 10-30 A.M., on the above said date, otherwise the Hon'ble Court will pass appropriate orders based on the materials available on record.

**//BY ORDER OF COURT//**
**A. SRINIVAS KUMAR**
**Advocate**
# Near MRO Office, Opp: Library, Ibrahimpatnam, R.R.Dist. Pin code : 501 506
Ph: 9948772999, 9348007999

---

**BEFORE THE HON'BLE III DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT: HYDERABAD, CHANDRA VIHAR, HYDERABAD E.A.No.6 OF 2024 IN C.C.No.28OF 2023**

**BETWEEN:**
Peddapalli Satya Prasad ...Petitioner/Complainant
V/s
SahitiInfratec Ventures India Private Limited Rep. by its Managing Director, B. Lakshmi Narayana and 5 others ...Respondents/Opp.parties

**NOTICE**

To.
1.B.Lakshmi Narayana, S/o. B.Anjaneyulu,Occ: Managing Director of SahitiInfratec Ventures India Private Limited,R/o.1-98/9/17, Plot No.77,Flat No.501, Harsha Abhitat, Jai Hind Layout, Madhapur Hyd-500031.Also at O/o.Plot No.1222, 8-2-293/82/A/1222/F4, 4th Floor, SahitiSrestha, Road No.36, Jubilee Hills,Shaikpet Mandal Hyderabad-500033. (Opp.Party No.2)
2.B.Parvathi, Occ: Director of SahitiInfratec Ventures India Private Limited, R/o.1-98/9/17, Plot No.77, Flat No.501, Harsha Abhitat, Jai Hind Layout, Madhapur, Hyderabad-500031. Also at O/o.Plot No.1222,8-2-293/82/A/1222/F4, 4th Floor, SahitiSrestha, Road No.36, Jubilee Hills, Shaik petMandal Hyderabad-500033. (Opp.Party No.3)

Whereas the Complainant/ Petitioner herein have filed the above mentioned E.A. against the Opp. Parties No.1 to 6. The Opp. Parties No.1, 4, 5, & 6 were set exparte and the Opp. Parties No.2 & 3 have not received the summons/notice by this Hon'ble Forum/R.P.A.D covers returned and this Hon'ble Forum has ordered to substitute service through this Paper Publication for your appearance **on 05-07-2024 at 10.00 AM**. be present in person or through your advocated, failing which the case will be set exparte against both of you accordingly.

**//BY THE ORDER OF THIS HON'BLE FORUM//**
**Ch.VENKATESWARLU**
**P. Suresh Kumar, Advocates**
Resident of H. No.3-18-110/401, Sai Krishna Residency, Pragathi Nagar, Ramanthapur, Hyderabad-13.Cell:8074740526

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. DISPUTE.NO:1173 OF 2022**

**BETWEEN:**
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at # Plot No.10, 2nd Floor Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised Signatory Sri.MoguthalaMahendar PGT-07J-31 ...DISPUTANT

VERSUS

1.Prem Kumar Donthula, S/o.Late Raju, R/o.H.No: 6-137, Weeker Section Colony, Medchal,Medchal -Malkajgiri District-501401., Occ: Office Subardinate, Emp No.1079 503, O/o.TSSPDCL, Habsiguda Circle, Uppal X Roads, Uppal, Hyd-500039.
2.Yashwanth Pabba, S/o.P.Ravi Shankar, R/o.H.No.2-129/103/11 /A, New Vijayapuri Colony, Uppal, Hyd-500039., Occ: Sub-Engineer, Emp No.01080133, O/o.TSSPDC L, Habsiguda Circle, Uppal X Roads, Hyd-500039.
3.Vishal Aerra, S/o.A.Narsing Rao, R/o.H.No.1-82, S.C.Colony, Near Community Hall, Nagaram, Keesara Mandal, Medchal-Malkaj giri District500083., Occ: Office Subardinate, Emp No.01080231, O/o.TSSPDCL, Habsiguda Circle, Uppal X Roads,Uppal, Hyd-500039.
4.N.Krishna Chaitanya, S/o. Venkateshwar Rao, R/o.H.No:2-3-411/9/1, Krishna Nagar Colony, Macha Bollaram, Alwal, Secunderabad-500010., Occ: Artisan, Emp No.05100946, O/o.TSSPDCL, Habsiguda Circle, Uppal X Roads, Uppal, Hyd-500039.
5.Babu Cherukommu, S/o.Ch. Shiva Lingam, R/o.H.No:4-50/73, Datta Sai Nagar, Bandlaguda, Keesara Mandal, Medchal-Malkaj giri District-500083., Occ:Record Asst, Emp No. 01043891, O/o. TSSPDCL, Habsiguda Circle, Uppal X Roads, Uppal, Hyd-500039 ....OPPONENTS.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 3,59,676-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E.KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
Sd/-
**VADYALA SRINIVAS REDDY**
**Advocate**
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

---

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.G.STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. DISPUTE.NO: 609 OF 2022**

**BETWEEN:**
M/s.PUDAMI CHIT FUNDS PVT. LTD., Jillelaguda, a company registered under the Companies Act. 1956, having its registered Office at #Plot No.10, 2nd Floor Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., T.S-500097., rep by its Authorised Signatory Sri.Moguthala Mahendar. PGT-06J-07 ...DISPUTANT

VERSUS

1.Ibrahim Ali Syed, S/o.Syed Ahmed Ali, aged 34 yrs, R/o. H.No.18-8-244/A/25, Fathe Shah Nagar, Edi Bazar Hyd Telangana-500023., Occ: Record Assistant, Emp Code: N-02-14-128, O/o. College of Veterinary Scince, PVNRTVU, Rajendra Nagar, Hyd-500030.
2.R.Purushotam, S/o.R.Jangaiah, aged 55yrs, R/o.H.No.12-1-4-490/ 40/33/12, Huda Colony, Asif Nagar, Humayun Nagar, Mehdi patnam, Hyd-5000028., Occ: Supertendent Emp Code:N-14-04 -076, O/o.College of Veterinary Scince, PVNRTVU, Rajendra Nagar, Hyd-500030.
3.D.Vijaya Bhaskar, S/o.D.Laxmi Narayana, aged 51 yrs, R/o.H.No. 20-5-6-148/12/A, Manikyamma Colony, RajendraNagar, Ranga Reddy District-500030., Occ: Record Assistant, Emp Code:N-0 2-14-079, O/o.College of Veterinary Scince, PVNRTVU, Rajendra Nagar, Hyd-500030. .
4.Iftekar Ahmed, S/o.Nazeer Ahmed, aged 44 yrs, R/o.H.No.1-2-367, Doodh Bowli, Palam Road, Bahadurpura, Hyd-500064., Occ: Record Assistant, Emp Code: N-02-14-156, O/o.College of Veterinary Scince, PVNRTVU, Rajendra Nagar, Hyd-500030.
5.Md Khader Rajendra , S/o.Md Abbas, aged 45 yrs, R/o.H.No.5-0 1-124, Premavathipet, Nagar, Hyd-500030., Occ: Record Assistant, Emp Code: N-02-14-132 , O/o. College of Veterinary Scince, PVNRTVU, Rajendra Nagar, Hyd-500030. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,97,410-00 the same is posted to **Date: 23-07-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKA TPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

**(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**
Sd/-
**VADYALA SRINIVAS REDDY**
**Advocate**
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59.98488 72146
COUNSEL FOR THE DISPUTANT

---

## DOCUMENT LOST

I, T. Ajay Kumar, S/o. Late T. Shanker Rao, R/o. H.No.16-11-1/5/8, Saleem Nagar Colony, Malakpet, Hyderabad. Lost my original document bearing No. 8296 of 1999 Dt. 24-12-1999, Plot No.80/A, Sy.No.54 Part, Jillalaguda, SRO, Champapet. I lossed my documents at 2pm at Suraram SRO.
*If any one found contact:*
**9866211222**

---

**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT :: AT: KUKATPALLY O.S.No.26 OF 2023**

**BETWEEN :**
Sri P. krishnaiah ...Plaintiffs
AND
Bharath Reddy ...Defendants No. 4

TO,
1.Mr.Bharath Reddy S/o not known to the plaintiff Aged: Major, Occ: Business, R/o Sereilingampally Village and Mandal, Ranga Reddy District.

**NOTICE**

The Petitioners/Plaintiffs filed the above case, in which all the part and parcel of the property Plot No. No.331, admeasuring 300 Sq. Yds., equivalent to 250.8 Sq. Mtrs., in Sy.Nos. 11/19, 11/20 and 11/21 situated at Khanamet Village, the then Kondapur Gram Panchayat, Rajendranagar Taluk now under Serilingampally Municipality, R.R. District, BOUNDED BY:: North PLOT NO.330 South: PLOT NO.332 East: 30' ROAD West: PLOT NO.344, which is more fully described in Schedule Property is coming up for appearance of the respondents for hearing and the case stands posted on 26.06.2024. Therefore, you may appear before the Hon'ble VI Additional District Judge, Ranga Reddy District **on 26.06.2024,** either in person or through your advocate without fail. Please take notice that in case of your absence the case may be heard and decided exparte. This is for favour of intimation.

**// BY ORDER OF THE COURT //**
**A.RAJESHWAR REDDY**
**ADVOCATE**
Off: # 5-35/97/A, Beside Weight Bridge, Near Kukatpally Courts, Prashanthnagar, Kukatpally, H Y D, Dial : 92463676 44

---

**IN THE COURT OF THE HONOURABLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT : KUKATPALLY O.S.No: 124 OF 2023**

**Between**
**B. Jaya Raj and others** ...Petitioners/Plaintiffs
**AND**
**S.Shivraj and others** ...Respondents/Defendants

To,
**1. S Shivraj**, S/o. Late S Sayanna, Age about 50 years, Occ : Pvt. Service, R/o. H.No.3-105, Dargar Hussain Shavali Golconda Post, Ranga Reddy District
**2. S. Ramulamma,** W/o. Late S Sayanna, Age about 66 years, Occ : Housewife, R/o. H.No.3-105, Dargar Hussain Shavali Golconda Post, Ranga Reddy District
**3. S. Shanker,** S/o. Late Sandaiah, Aged about 72 years, Occ : Pvt Employee
**4. S Upender**, S/o. S Shanker, Aged about 44 years, Occ : Pvt Employee
**5. S. Ganesh**, S/o. S Shanker, Aged about 41 years, Occ : Pvt Employee
**6. S. Narsimha**, S/o. Late S Sandaiah, Aged about 64 years, Occ : Service
**7. S. Surya Prakash**, S/o. S Narsimha, Aged about 38 years, Occ : Pvt. Employee, **Sl.No.3 to 7** are R/o. H.No.3-111/A, Dargah Hussain Shavali Golconda Post, Ranga Reddy District.
**8. S. Ratnamma,** D/o. Late S Pentaiah (W/o. P Saguri), Aged about 66 years, Occ : Housewife, R/o. H.No.120, Madhuranagar, Raidurg, Golconda Post, Hyderabad.
**09. S. Shantamma,** D/o Late Pentaiah (W/o. G Swamy), Aged about 61 years, Occ : Housewife, R/o. 8-168/2, Temple Alwal, Near Railway Station, Secunderabad.
**10. S. Ranamma,** D/o. Late S Pentaiah (W/o G Narsimha), Aged about 61 years, Occ : Housewife, R/o. H.No.4-53, Chinnamangalaram, Moindabad, Ranga Reddy District.
**11. S. Sujatha,** D/o. Late S Pentaiah (W/o late S Balaiah), Aged 51 years, Occ : Housewife, R/o. H.No.4-53, Chinnamangalaram, Moindabad. Ranga Reddy District.
**12. Shamlet Pandu,** S/o. Late Yellaiah, Aged about 52 years, Occ : Employee, R/o. 3-109, Serilingampally, Raidurga Golconda, Hyderabad – 500 008.
**13. Shamlet Srinivas**, S/o. Pandu S, Aged about 36 years, Occ : Business, R/o. 3-109/2, Darga, Sherlingampally, Golkonda, Hyderabad – 500 008.
**14. S. Krishna**, S/o. Late Dasulu S, Aged about 41 years, Occ : Student, R/o. 3-109, Dargah Hussan Shavali, Golconda Post, Raidurg, Hyderabad.
**15. S. Manemma,** D/o Late S Yellaiah (W/o N Yadaiah), Aged about 54 years, Occ : Housewife, R/o. H No.8-209/1, Madhuranagar Colony, Serlingampally Mandal, Ranga Reddy District.
**16.Shyamlet Kamalamma,** W/o Late Sayanna @ Musalolla Age 73 years, Occ :Housewife, R/o. H.No. 2-6-251, Jaipuri Colony, Nagole, Uppal (R.R.Dist).
**17. S. Ravinder Kumar**, S/o S. Sayanna @ Musalolla Age 48 years, Occ : Business, R/o. H.No. 2-6-251, Jaipuri Colony, Nagole, Uppal (R.R.Dist).
**18. Smt. Dobbala Laxmidevi,** W/o. Venkata Swamy, Age 59 years, Occ : Housewife, R/o. H.No.1-9-113/27/F/356, Vidayanagar, Nagamchkunta, Hyderabad.
**19. Shamlet Jayalakshmi,** W/o S Shyam Rao, Aged 45 years, Occ : Housewife, R/o.H.No.3-111, Harijan basthi, Raidurga Hussain ShawdidugaSerilingampally, Hyderabad-500008.
...Respondents/Defendants

That the Plaintiffs have filed the above suit for specific Performance against the Defendants, and you have been avoiding to receive the summons from the Honourable court and that the Honourable Court was pleased to issue notice to the Defendant No.1 to 7 , Defendant No.9-19 and Defendant No.21 by way of substituted service, by way of publication of notice in news paper.

Therefore, you are hereby directed to appear before the said Honourable court on **28-06-2024 at 10.30 A.M** either in person or through your counsel failing which the matter will be decided by the court as per law in your absence.

**(BY THE ORDER OF THE COURT)**
Sd/-**N.Bhujanga Rao**,Advocate,
Flat No.101, Padmavathi Towers Street No.19, Tamaka, Secunderabad-17.

12

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

మంగళవారం | జూన్ 11, 2024 | www.navatelangana.com




కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు ఇచ్చిన రామ్ గోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. నవతెలంగాణ, బేగంపేట



కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు యశ్వంత్ -నవతెలంగాణ,అంబర్‌పేట

## బీఆర్ఎస్‌కు ప్రవీణ్ పటేల్ చేసిన సేవలను మరువలేం



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ పార్టీకి రాగుల ప్రవీణ్ పటేల్ అందించిన సేవలు మరువలేమని పార్టీకి తనకు వ్యక్తిగతంగా తీరనిలోటని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎస్వీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన రాగుల ప్రవీణ్ పటేల్ దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. రాగుల కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈ.విజయ్ కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, రామారావు యాదవ్, అడ్వకేట్ మధుసూదన్‌రెడ్డి, సతీష్ బాబ్లీ, అంజనేయులు, మహేష్ ముదిరాజ్ తదితరులున్నారు.

## నీట్, యూజీ ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలి



- ఇంటర్మీడియట్ మార్కుల ఆధారంగా సీట్లను కేటాయించాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా వైద్య కళాశాలల్లో సీట్లను కేటాయించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్ నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి 'వై' జంక్షన్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, నీట్ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ..ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు నాయుడు రెండు తెలుగు రాష్ట్రాల్లోని 1.40 లక్షల మంది నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల పక్షాన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ నెల 4వ తేదీన నీట్ 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందన్నారు. హర్యానాలోని పరీక్షా కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్క పక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నాపత్రం లీక్ అయ్యిందా? లేక మాస్ కాపీయింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. కొంత మంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెబుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. 720 మార్కులకుగానూ నీట్ యూజీ పరీక్షను పెన్, పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగెటివ్ మార్కులు ఉన్నాయన్నారు. ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి నాలుగు మార్కులు, తప్పు సమాధానానికి ఒక నెగెటివ్ మార్కు ఉంటుందని, అటువంటి పరిస్థితిలో ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు. ఎవరైనా ఒక ప్రశ్నను వదిలివేస్తే, 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయని, ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతో పాటు తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులు వస్తాయని, కానీ ఈసారి నీట్ యూజీ పరీక్షలు కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు తమకు వ్యక్తమవుతున్నాయన్నారు. గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20 నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులు ఉన్నారన్నారు. నీట్ పరీక్షలో కొన్ని సెంటర్లలో విద్యార్థులు సమయం కోల్పోవడం వల్ల వారు నష్టపోకూడదనే గ్రేస్ మార్కులు ఇచ్చామని ఎన్టీఏ వివరించిందని, అయితే ఏ ప్రాతిపదికన ఎంత గ్రేస్ మార్క్ ఇచ్చారో మాత్రం ఎన్టీఏ స్పష్టత ఇవ్వలేదన్నారు. కోర్టుకు వెళ్లిన విద్యార్థులకు మాత్రమే గ్రేస్ మార్కులు ఇచ్చారని, మిగతా విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయించకపోవడం పట్ల విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. నీట్ యూజీ పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్టీఏ నివృత్తి చేయాలని, అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరూ భావిస్తారని వారు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో స్కామ్ జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.ఫలితాలను పది రోజులు ముందుకు జరిపి జూన్ 4కే ఆగమాగంగా విడుదల చేశారని, ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన రోజే ఈ ఫలితాలను విడుదల చేయాల్సిన అవసరం ఎందుకొచ్చిందో తెలియడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా మెడికల్ కాలేజీలకు పర్మిషన్లు ఇస్తుండడంతో తక్కువ ర్యాంక్ వచ్చినోళ్లకు మెడిసిన్ సీట్లు వస్తున్నాయని ఆరోపించారు. దీంతో క్వాలిటీ వైద్యం అందే ఛాన్స్ తక్కువగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్, షబీనా, పూజా, కిరణ్మయి, నేహా, ప్రమోద్, కిరణ్, తన్మయి, మురహరి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తన కార్యాలయంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల విద్యాసాగర్ తన జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు ప్రస్తుత రాజకీయాలపై ప్రత్యేకంగా చర్చించారు.
-నవ తెలంగాణ - ముషీరాబాద్



మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి ఆధ్వర్యంలో అలీకేఫ్ చౌరస్తా వద్ద సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, బిక్షపతి, మైలారం రాజు, తిరుపతి గుప్తా, ఎమ్మెస్ రెడ్డి, మనోజ్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. -నవతెలంగాణ-అంబర్‌పేట

మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ మృతి చెందడంతో ఆయన మృతదేహం వద్ద అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నివాళులర్పించారు.
-నవతెలంగాణ,అంబర్‌పేట



# నాలాకు పరిష్కార మార్గమే లేదా.. ?

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

పాతబస్తీలోని శివగంగా నగర్, శివాజీ నగర్. ఛత్రినాక గుండా ప్రవహిస్తున్న నాలా బస్తీ వాసులకు ప్రాణ సంకటంగా మారింది. నాలాకు రెండు వైపులా ఉన్న ఇండ్లు వర్షం నీళ్లతో, డ్రయినేజీ నీళ్లతో నిండిపోతాయి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి నాలా మరమ్మతుల, విస్తరణ పనులను జీహెచ్ఎంసీ అధికారులు లక్షల రూపాయలు వెచ్చించి గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. కానీ నాలాకు పరిష్కార మార్గాన్ని మాత్రం చేయలేకపోతున్నారు. రాజన్న బావి నుంచి ఛత్రినాక వరకు ఈ నాలాపై ఎన్నిసార్లు రోడ్డు వేసినా అది తూతూ మంత్రం గానే ఉంటుంది. నాలాకు రెండువైపులా నివసించే వాళ్లు తమ ఇంటి వైపు వర్షాకాల సమయంలో మురుగు నీరు వర్షం నీరు రాకుండా కట్టలు కట్టుకున్నా వాటి పైనుంచి నీటీ ఉధత ఎక్కువగా ఉండటంతో ఆ కట్టలు దాటి నీరు ఇండ్లలోకి వస్తుంటాయి. వర్షాకాలం సాయంకాలం వర్షం పడిందంటే తమ ప్రాంతం నుంచి రోజు వారి









పనుల కోసం బయటికి వెళ్లిన వ్యక్తులు ఇంటికి రావడమే ఉండదని స్థానికులు చెబుతున్నారు. వేరే ప్రాంతాల్లో ఉండి మరుసటి రోజు ఇంటికి రావాల్సి వస్తుందని వారు అంటున్నారు.

నాలాకు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాలకు కరెంట్ షాక్ కూడా వచ్చి ఇబ్బందులు పడుతున్నామని బస్తీవాసులు చెబుతున్నారు. ఈ బెడదను తట్టుకోలేక శివగంగా నగర్, శివాజీ నగర్ ప్రాంతాలలో సొంత ఇల్లు గల వాళ్లు ఇల్లు అమ్ముకొని వేరే ప్రాంతాలకు తరలి వెళ్తున్నారు. మరికొందరు ఇక్కడ ఇండ్లను అద్దెకి ఇచ్చి వేరే ప్రాంతాల్లో అద్దెకు ఇల్లు తీసుకొని నివసిస్తున్నారు. గత్యంతరం లేక ఉన్నవాళ్లు హరిగోస పడుతున్నారు. ఓట్లు అడగడానికి ప్రజాప్రతినిధులు వస్తారు కానీ ఈ సమస్యకు పరిష్కారం చేయమంటే మాట దాటవేస్తారని బస్తీవాసులు చెబుతున్నారు వర్షాకాలం వచ్చిందంటే తూ తూ మంత్రంగా ఏవో పనులు చేసి వదిలేస్తారని అంటున్నారు. వర్షాకాలంలో కింది ఫ్లోర్‌ను వదిలేసి పై ఫ్లోర్ కి మారి జీవనం గడుపుతున్న కుటుంబాలు ఉన్నాయి. 8 సంవత్సరాల క్రితం నాలా విస్తరణ పనులను జరిపారు కానీ ఫలితం ఏమీలేదని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంజన్ బౌలి, గాంధీనగర్, నవాబ్ సాబ్ కుంట, మైలార్దేవపల్లి చెరువు నుండి వచ్చే నీరు మొత్తం రాజన్న బావి ఫలక్‌నుమ కాలేజ్ వెళ్లే రూటు వద్ద ఒక్కసారిగా వచ్చి ఉధతి పెరిగి ఆ వర్షం నీరు డ్రయినేజీ నీరు కలిసి ఏకధాటిగా వచ్చి నాలా లోపల నుంచి కాకుండా ఉప్పొంగి శివగంగా నగర్ శివాజీ నగర్ ఛత్రినాక లలితాబాద్ ఉప్పుగూడ ప్రాంతాల గుండా చిన్నపాటి వాగులా ప్రవహిస్తున్నది. ఆ సమయంలో నాలుగైదు గంటల పాటు ఎక్కడ ట్రాఫిక్ జామ్ అయిపోతుంది. ఈ సమస్య సుమారు గత 25, 30 సంవత్సరాల నుంచి అలాగే ఉందని దీనికి పరిష్కార మార్గమే లేదా అని బస్తీవాసులు వాపోతున్నారు.

### డ్రయినేజీ వాసన వస్తోంది



150 గజాలలో మేము సొంత ఇల్లు కట్టుకున్నాం. అయితే వర్షాకాలంలో ఇక్కడ ఉండాలంటే ఈ డ్రయినేజీ నీరు వర్షం నీరు కలిసి కంపు కంపుగా ఉంటోంది. దాంతో మా పిల్లల అనారోగ్యాల పాలవుతున్నారు. ఎక్కడికి వెళ్లాలన్నా రావాలన్నా వర్షాకాలంలో ప్రాణ సంకటంగా మారింది. ఇల్లుని అమ్మేసి బడంగ్ పేట ప్రాంతంలో ఇల్లు తీసుకొని అక్కడ నివసిస్తున్నాం. సరైన రేటు రాకున్నా ఎంత వచ్చినా సరే అని తక్కువ రేటు అమ్మేసి వేరే ప్రాంతానికి తరలి వెళ్లాం.
-శోభారాణి, శివాజీ నగర్

### మొత్తం నీళ్లుఇండ్లలోకి వస్తాయి



30 సంవత్సరాల నుంచి ఇక్కడే ఇల్లు కట్టుకొని ఉన్నాం. మా గోస ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావటం లేదు. వర్షం వచ్చిందంటే మొత్తం నీళు ఇండ్లలోకి వస్తాయి. సామాన్లు బియ్యం ఉప్పు పప్పు అన్ని తడిసిపోతాయి .అన్ని బిల్డింగ్ పైన పెట్టుకొని జీవనం గడుపుతాం. మా ఆయన మా కొడుకు బయటికి పని మీద వెళితే వర్షం పడిందంటే ఆరోజు ఇంటికి రారు మా బంధువుల ఇంట్లో పడుకొని తెల్లారి వస్తారు. ఈ నాలా సమస్యకు పరిష్కారం ఎప్పుడు జరుగుతుందో ఏమో మాకు అర్థం కావడం లేదు. -ఇందిరా,శివగంగా నగర్

### వర్షాకాలం వచ్చిందంటే పెద్ద సమస్య



వర్షాకాలం వచ్చిందంటే మాకు పెద్ద సమస్య. స్కూల్‌కు పిల్లలను తీసుకెళ్లాలంటే వీలుకాదు. మా వారు జాబ్‌కు వెళ్లి వచ్చేటప్పుడు ఇటు రావాలంటే బైక్ రాదు. మొత్తం నీళ్లే వస్తాయి. ఇంట్లోకి పిల్లల్ని పెట్టుకొని బిక్కు బిక్కున గడుపుతున్నాం. ప్రభుత్వ అధికారులు ఎంతమంది వచ్చినా ఏం చేసినా దీనికి పరిష్కార మార్గమే చూపించడం లేదు. రెండేండ్ల క్రితం మొత్తం ఇంట్లోకి నీళ్లు వచ్చేసి బట్టలు, విలువైన వస్తువులు, సామాన్లు అన్ని తడిసిపోయి నానా బీభత్సంగా మారింది. అప్పుడు లోతట్టు ప్రాంతాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ద్వారా పదివేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. కానీ అవి మాకు రాలేదు. ఏం ఆర్థిక సాయం కూడా అందలేదు. -రమ్య శివగంగా నగర్ గుడిని గహిణి)

### విద్యుత్ స్తంభంతో భయంగా ఉంది



మా ఇంటికి అనుకొని ఒక విద్యుత్ స్తంభం ఉంది. దానికి కరెంట్ పాస్ అవుతుంది. ప్రాణ భయంతో ఇక్కడ బస్తీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ నాలా సమస్యలను తట్టుకోలేక మేము ఇక్కడి నుంచి ఇల్లు ఖాళీ చేసి మెహదిపట్నంలో నివాసం ఉంటున్నాం.ఇక్కడ కనిపించే స్తంభానికి కరెంటు షాక్ వస్తుంది వర్షాకాలంలో.
-శంకర్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఉద్యోగి

## 'భవన నిర్మాణానికి వాడే ముడి సరుకుల ధరలను తగ్గించాలి'



- తెలంగాణ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం 1979ను అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టాలను పెంచిన తర్వాత నిర్మాణ రంగంలో వాడే ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని వెంటనే తగ్గించాలని తెలంగాణ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది.యూనియన్ రాష్ట్ర ఉప కార్యదర్శి చెట్టు కింది శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం హిమాయత్ నగర్ లోని యూనియన్ కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా మోటార్ సైకిల్‌లను అందజేయాలని, పెండింగ్ లో ఉన్న క్రైమ్ నిధులను విడుదల చేయాలని, వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల అడ్డాలపై కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు చట్ట భద్రత కల్పించి, 60 ఏండ్లు నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.యూనియన్ 3వ మహా సభలను జులై 5, 6వ తేదీలలో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.నరసింహ, నాగరాజు, యండి.హైమద్, కాశయ్య, మహమ్మద్ షరీఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 'కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందించాలి'



నవతెలంగాణ-అంబర్‌పేట

పేదలకు కార్పొరేట్ వైద్య చికిత్సలు అందించాలని రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి 'ఇండో జపనీస్ సీటీఓ క్లబ్ 10వ సమ్మిట్' వ్యవస్థాపకులు కేర్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ అధిపతి (హెడ్) డాక్టర్ సూర్య ప్రకాశావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ఉరుకుల, పరుగుల జీవితంలో శారీరక శ్రమ తగ్గిందన్నారు. దీనితో గుండె జబ్బులు వయస్సుతో నిమిత్తం లేకుండా వస్తున్నాయని తెలిపారు. గుండె జబ్బులకు ఆరోటిక్ స్టెనోసిస్కు చికిత్స చేసే విధానంలో సమగ్ర మార్పులను టీఏవీఐలు చేసిందన్నారు. ఈ సాంప్రదాయ శస్త్ర చికిత్సలకు సురక్షితమైన, ప్రత్యామ్నాయాన్ని దీని ద్వార అందిస్తున్నట్టు చెప్పారు. ఇవి నగరంలోని పలు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. దేశంలోనే పేరు ఎన్నికల పలు ఆస్పత్రులు రాష్ట్రంలో ఉన్నాయని వారికి ప్రభుత్వం వారి ప్రోత్సహిందని ఆయన చెప్పారు. వైద్యలతో పాటు రాష్ట్రంలో పలు కార్పొరేటర్ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. వీటిని గ్రామీణ ప్రాంత అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంచాలన నిర్వాహులను ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు: హర్కర్ వేణుగోపాల్రావు మాట్లాడుతూ ఇలాంటి సదస్సు మరిన్ని నిర్వహించి యువ వైద్యలకు ప్రత్యేక అంశాల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండదండులు అందిస్తుందని ఆయన చెప్పారు. సదస్సు నిర్వాహకులు కేర్ హాస్పిటల్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.సూర్యప్రకారావు బృదం పాల్గొన్నారు.

## 'జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఉత్తర్వులు జారీ'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

హైదరాబాద్ జిల్లాలోని ప్రయివేట్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇస్తూ జిల్లా విద్యా శాఖధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల్లో రాయితీ ఇచ్చే విధంగా చూడాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే), తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) జిల్లా విభాగం అధ్యక్షులు శిగ శంకర్, కార్యదర్శి ఖాజా అబ్దుల్ హమీద్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు ఎ.రాజేష్ హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణికి వినతిపత్రం అందజేశారు. విద్యాశాఖ అధికారి సోమవారం హెచ్‌యూజే అధ్యక్షులు శిగ శంకర్, కార్యదర్శి ఖాజా అబ్దుల్ హమీద్, ఎ.రాజేష్‌లకు సర్క్యూలర్ అందచేశారు. హైదరాబాద్ జిల్లాలోని అర్హులైన పాత్రికేయులు జిల్లా విద్యా శాఖాధికారులు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ వినతిని మన్నించి సర్క్యులర్ జారీ చేసిన విద్యా శాఖాధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి



- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్యామ్, కంచనపల్లి శ్రీను

నవతెలంగాణ-ముషీరాబాద్

నీట్ పరీక్ష 2024 ఫలితాలు, నిర్వహణపై విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున, నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ నిర్వహించి, విద్యార్థులందరికీ న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్యామ్, కంచనపల్లి శ్రీను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యానగర్ మార్క్స్ భవన్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నీట్ పరీక్ష మే5న జరిగిందని ఈపరీక్ష జరగడం కంటే ముందు పేపర్ లీక్ జరిగిందనే ఆరోపణలు వచ్చినా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్షలు నిర్వహించిందన్నారు. బీహార్‌లో ఈ పై అంశంలో 13మందిని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. హర్యానాలో పరీక్ష పేపర్ తీసుకుని బయటకు వచ్చారని తెలిపారు. ఇలాంటి అనుమానాలు ఉన్నా కేంద్ర ప్రభుత్వం, ఎన్.టి.ఎ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. నీట్ పరీక్షలో నెగటివ్ మార్కింగ్ ఉన్నందున ఎవరికీ 718,719 మార్కులు రావని అలాంటిది గ్రేస్ మార్కుల పేరుతో ర్యాంకులు ఇచ్చారని మండిపడ్డారు. పేపర్ లీకేజీలను బీజేపీ ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, గడ్డం గౌతమ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



### నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య


నీట్ పరీక్ష అవకతవకలతో 20 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దీనిపై సీబీఐ విచారణ జరిపించి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్ బీసీ భవన్‌లో నీట్ పరీక్ష విధానంపై బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణలు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలపై దృష్టి సారించిన సమయంలో నీట్ పరీక్షా ఫలితాలు బయటకు వచ్చాయని తెలిపారు. నీట్ పరీక్ష ఫలితాలు 14న రావాల్సింది కానీ ఎలక్షన్ రిజల్ట్ రోజుని హడావిడిగా విడుదల చేశారని ఆరోపించారు. నీట్ అనేది అతి కష్టమైన పరీక్ష ప్రతి సంవత్సరం కేవలం ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధిస్తారని, కానీ ఈసారి మాత్రం ఏకంగా 67 మంది ఆల్ ఇండియా లెవెల్ లో ఫస్ట్ ర్యాంక్ ఎలా సాధించారని ప్రశ్నించారు. రెండు, మూడు ర్యాంకులు సాధించిన వారు మొత్తం 720 మార్కులకు గాను 719 718 సాధించారని, నీట్ పరీక్ష చరిత్రలో ఇటువంటి ఫలితాలు ఎప్పుడూ రాలేదన్నారు. ఇలాంటి అవకతవకలపై పాల్పడిన వారినిన శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నీల వెంకటేష్, రాజ్ కుమార్, మోడీ రాందేవ్, రామకోటి, మణికంఠ, హరీష్, శివ, వినోద్ తదితరులు పాల్గొన్నారు

### అంబర్‌పేటలో..

నీట్ అవకతవకాలపై సమగ్ర విచారణ జరిపించి రీ ఎగ్జామ్ నిర్వహించాలని, విద్యార్థి జన సమితి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవా రం మాట్లాడు తూ. జూన్ 4న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన సమయంలో నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించడం వెనుక అంతరాయం ఎంటని ప్రశ్నించారు. ఈ ఘటన పై పారదర్శకంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## నాణ్యమైన విద్యను అందించాలనే పాఠశాలలను స్థాపించాం'

- రాక్ వుడ్స్, విజయ్ మేరీ, శాంతినికేతన్ హైస్కూల్స్ విద్యా సంస్థల డైరెక్టర్ ఎ.రిత్విక్ రెడ్డి




నవతెలంగాణ-హిమాయత్ నగర్

పేద, మధ్య తరగతికి చెందిన కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పాఠశాలలను స్థాపించామని రాక్ వుడ్స్, విజయ్ మేరీ, శాంతినికేతన్ హైస్కూల్స్ విద్యా సంస్థల డైరెక్టర్ ఎ.రిత్విక్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదని, వారి జీవితాల్లో వెలుగులు నింపి, బంగారు భవితకు పూల బాటలు వేసే విధంగా మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేసుకుంటూ ఉన్నత విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ప్రపంచ స్థాయిలో ఆంగ్ల మాధ్యమానికి ఉన్న డిమాండ్ ను బట్టి పూర్తిగా కంప్యూటరైజ్డ్, ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నామని, ప్రతి విద్యార్థికి అత్యుత్తమ ఉపాధ్యాయ బృందంతో నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందుకు గతేడాది పదో తరగతి ఫలితాలే నిదర్శనమన్నారు. భవిష్యత్తులో ఇంతకంటే మంచి ఫలితాలు సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను విద్యార్థి దశ నుంచే సైన్స్ పై అవగాహన కల్పించి వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ పాఠశాలలు నగరంలోని హిమాయత్ నగర్, కాచిగూడ, దోమలగూడ, బోయిన్ పల్లి ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. 2024-25 అడ్మిషన్లకై ఫోన్ నెంబర్.8790156389 సంప్రదించగలరని ఆయన కోరారు.

# పండ్లను తింటున్నారా?

శారీరక ఆరోగ్యం కోసం పండ్లు తినాలని సూచిస్తుంటారు ఆరోగ్య నిపుణలు. పండ్లు తినడం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, ఇతర పోషకాలు అందుతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి, మెరిసే చర్మం కోసం పండ్లను క్రమం తప్పకుండా తినాలని సూచిస్తారు. అయితే, పండ్లు తినడమే కాదు.. వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను పూర్తి స్థాయిలో పొందడానికి కొన్ని నియమాలు పాటించాల్సి ఉంటుంది. మరి పండ్లు ఎలా తినాలి? అనే కీలక వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం..

- పండ్లను జ్యూస్‌గా చేసుకుని తాగడం కంటే.. వాటిని సహజ రూపంలోనే తినేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. వీటిని నేరుగా తినడం వలన శరీరానికి అవసరమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పూర్తి స్థాయిలో అందుతాయి. పండు పూర్తిగా తినడం వల్ల.. వాటిని ప్రయోజనాలు పొందడంతో పాటు, దాని రుచిని కూడా ఆస్వాదించొచ్చు.
- చాలా మంది భోజనం చేసిన వెంటనే పండ్లను తింటారు. కానీ, అలా చేయొద్దని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. భోజనం



చేసిన వెంటనే పండ్లు తినడం వల్ల యాసిడ్ రిఫ్లక్స్, అజీర్తి, బరువు పెరగడం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పండ్లను లంచ్ గానీ, డిన్నర్ తరువాత గానీ వెంటనే తీసుకుంటే వాటి ప్రయోజనాలను పొందలేరు.
- గింజలు కూడా ముఖ్యం: కొన్ని పండ్లలో గింజలు కూడా ఉంటాయి. వాటిని తప్పకుండా తినాలని సూచిస్తున్నారు నిపుణులు. ఈ గింజలు మంచి పోషకాలు కలిగి ఉంటాయని చెబుతున్నారు.
- పండ్లు ఎప్పుడు తిన్నా తాజా వాటినే తినాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. తాజా పండ్లు మంచి రుచితో పాటు.. ఆరోగ్యాన్ని ఇస్తాయి. పాడైన పండ్లు తినడం వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. తాజా పండ్లలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి.
- ఒకే రకమైన పండ్లు కాకుండా.. వివిధ రకాల పండ్లను తినాలి. తద్వారా అన్ని రకాల పండ్లలో ఉన్న పోషకాలు శరీరానికి అందుతాయి. రోజూ కనీసం కొన్ని పండ్లు తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుంది.

# ఎమ్మెల్సీగా చరిత్ర సృష్టించారు



**శశి యాదవ్... విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాటం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఐప్వా నాయకురాలిగా మహిళా హక్కుల కోసం గళమెత్తారు. ప్రస్తుతం ట్రేడ్ యూనియన్ నాయకురాలిగా నిత్యం ప్రజలతో మమేకమై అట్టడుగు వర్గాల గొంతుకయ్యారు. ఇటీవల బీహార్ రాష్ట్రంలో యంయల్ పార్టీ నుండి తొలిసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన మహిళగా చరిత్ర సృష్టించారు. ఆర్జేడీ, కాంగ్రెస్ ఆమెకు పూర్తి మద్దతు ప్రకటించారు. సుదీర్ఘకాలం పోరాటాలు చేసిన అనుభవంతో ఓ ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించేందుకు ప్రణాళికను రూపొందించుకుంటున్న ఆమె పరిచయం నేటి మానవిలో.**

**శశి** యాదవ్ 1969 నవంబర్ 4న జంషెడ్పూర్‌లో జన్మించారు. తండ్రి చంద్రశేఖర ప్రసాద్, తల్లి నిర్మల. శశి ఇంటర్మీడియట్ వరకు విద్యను అభ్యసించారు. భాగల్పూర్‌లోని సాహెబ్ గంజ్ స్వస్థలం. ఆమె తండ్రి చంద్రశేఖర ప్రసాద్ నక్సల్ బరి ఉద్యమ నాయకుడు. యంయల్ పార్టీ ప్రముఖ నేత, కార్మిక ఉద్యమ నాయకుడు. ఆయన రచయిత కూడా. లేబర్ మూమెంట్ ఆఫ్ జంషెడ్ పూర్ అనే పుస్తకాన్ని రాశాడు. తల్లి మహిళా సంఘం ఐప్వా నాయకురాలు.

### విద్యార్థి దశ నుండే...

వీరి కుటుంబం యంయల్ పార్టీ ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించింది. ఉద్యమ నేపథ్యం కలిగిన కుటుంబం కావడంతో శశి అఖిలభారత విద్యార్థి సంఘంలో మొదట పనిచేశారు. తర్వాత ఐప్వా ద్వారా రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. విద్యార్థి, యువజన మహిళ ఉద్యమాల్లో క్రియాశీలకంగా ఉంటూ ట్రేడ్ యూనియన్ నాయకురాలుగా ఎదిగారు. కిందిస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి వరకు అనేక బాధ్యతలను ఆమె నిర్వర్తించింది.

### కార్మిక ఉద్యమ నాయకురాలిగా..

కార్మిక సంఘం ఏఐసీసీటీయూ, మహిళా సంఘం జాతీయ స్థాయి నాయకురాలిగా ఆమె ఉన్నారు. ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షురాలుగా, స్కీం వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీపీఐ(యంయల్) లిబరేషన్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలుగా కొనసాగుతున్నారు. ఆశా వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, ఇతర శ్రామిక మహిళల కోసం, వారి హక్కులు, కనీస వేతనాల కోసం అనేక ఉద్యమాలు రూపొందించి వాటికి నాయకత్వం వహించారు. ట్రేడ్ యూనియన్ నేషనల్ నాయకురాలుగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆ రాష్ట్రంలో స్కీం వర్కర్స్‌కు 6000 కంటే ఎక్కువ వేతనం రావడం లేదు. గౌరవప్రదమైన వేతనాలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని జరిగిన అనేక పోరాటాలకు ఆమె నాయకత్వం వహించారు. అణగారిన వర్గాల కోసం నిరంతరం పనిచేస్తూ వారికి అండగా నిలబడుతున్నారు. ఈ విధంగా నిత్యం ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్న నాయకురాలుగా ప్రజలకు ఆమె సుపరిచితురాలు.

> కార్మిక వర్గ సమస్యల్ని చర్చకు పెట్టేందుకు సిద్ధమయ్యారు. సుదీర్ఘకాలం పోరాటాలు చేసిన అనుభవం కలిగిన నాయకురాలుగా తన బాధ్యతను నిర్వర్తించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నారు. బీహార్ రాష్ట్ర అసెంబ్లీలో వామపక్షాల బలం పెరగడంతో పాటు శాసన మండలిలో ప్రాతినిధ్యం దక్కడం వామపక్ష శిబిరానికి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుంది.

### ప్రత్యక్ష ఎన్నికల్లోనూ పోటీ....

శశి ప్రత్యక్ష ఎన్నికల్లోనూ పోటీ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆమెలోని పోరాట స్ఫూర్తిని గమనించిన పార్టీ ఆమెకు ఎదుగుదలకు అన్ని విధాలుగా సహకరించింది. ఇప్పటివరకు మూడుసార్లు దిఘా, హిల్సా, మసౌరి నియోజకవర్గాల నుండి ఎమ్మెల్యేగా, మూడుసార్లు దరంగా, నలంద, బార్ నియోజకవర్గాల నుంచి ఎంపీగా పోటీ చేశారు. ఆ ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ ప్రజల మద్దతును కూడా గట్టి ప్రజా నాయకురాలిగా ఎదిగారు. ఆమెకు లభించిన ఓట్ల శాతం చూస్తే ప్రజలు ఆమెను ఎంతగా ఆదరిస్తున్నారో అర్థమవుతుంది.

### నిబద్ధతను చాటుకున్నారు

మహిళా దినోత్సవానికి రెండు రోజుల ముందు ఆమెను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ఆ రాష్ట్ర రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. యంయల్ పార్టీ నుండి ఓ మహిళ ఎమ్మెల్సీగా పోటీ చేయడం ఇదే తొలిసారి. శశిని అభ్యర్థిగా ప్రకటించడంతో ఆ పార్టీ మహిళా ప్రాతినిధ్యం పట్ల తన నిబద్ధతను చాటుకుందని జాతీయస్థాయి మీడియా ప్రచారం చేసింది. మహిళల హక్కుల కోసం సీపీఐ(యంయల్) లిబరేషన్ మొదటి నుంచి గళం వినిపిస్తుందని, ఆ పార్టీ ఎప్పుడూ మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుందని, దీనిని ఇతర పార్టీలు అనుసరించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానాలు వెలుబడ్డటం గమనార్హం.

### అట్టడుగు వర్గాల గొంతుక

శశి యాదవ్ ఎమ్మెల్సీగా ఎన్నికై రికార్డు సృష్టించారు. యంయల్ పార్టీ నుండి ఎన్నికైన తొలి మహిళగా చరిత్రలో తన పేరు నమోదు చేసుకున్నారు. ప్రత్యేకంగా బీహార్ శాసనమండలిలో కమ్యూనిస్టుల గొంతుక ప్రతిధ్వనించడం, ఆ అవకాశం శశికి దక్కడం బీహార్ రాజకీయాల్లో కీలకమైన పరిణామం. ప్రశ్నించే గొంతుకగా అట్టడుగు వర్గాల సమస్యల్ని లెజిస్లేటి కౌన్సిల్లో ఆమె ప్రస్తావించనున్నారు. కార్మిక వర్గ సమస్యల్ని చర్చకు పెట్టేందుకు సిద్ధమయ్యారు. సుదీర్ఘకాలం పోరాటాలు చేసిన అనుభవం కలిగిన నాయకురాలుగా తన బాధ్యతను నిర్వర్తించేందుకు ప్రణాళికను రూపొందించుకున్నారు. బీహార్ రాష్ట్ర అసెంబ్లీలో వామపక్షాల బలం పెరగడంతో పాటు శాసనమండలిలో ప్రాతినిధ్యం దక్కడం వామపక్ష శిబిరానికి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుంది. నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన శశికి విప్లవ జేజేలు తెలుపుదాం.

**- మామిండ్ల రమేష్ రాజా,**
**7893230218**





# నీట్ స్కామ్‌పై నిగ్గు తేల్చాలి

(మొదటిపేజీ తరువాయి)

పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసంఖ్యాక విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉందని, ఈ క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర విద్యా శాఖ తక్షణ చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. జేఎన్‌యూ ఎస్‌యూ ఉపాధ్యక్షుడు అవిజిత్ ఘోష్ మాట్లాడుతూ "జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి నీట్ పరీక్షలో ఆరోపించిన అవకతవకలపై స్వతంత్ర, పారదర్శక దర్యాప్తు చేయలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రవేశ పరీక్షల సమగ్రతను కాపాడేందుకు మరింత విశ్వసనీయమైన, సురక్షితమైన పరీక్షా విధానాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర విద్యా శాఖను డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఢిల్లీ జాయింట్ సెక్రెటరీ సూరజ్ ఎలామన్ మాట్లాడుతూ "పదేపదే, ఎన్‌టీఏ పరీక్షల నిర్వహణలో లోపభూయిష్ట పద్ధతులతో విద్యార్థులకు వెన్నుపోటు పొడిచింది. ఇటీవలి సీయూఈటీ పరీక్షల మధ్య కూడా పరీక్షా కేంద్రాల వద్ద జరిగిన వివిధ వ్యత్యాసాల కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడవలసి వచ్చింది. అప్పుడు తగిన చర్యలు తీసుకోలేదు. ఎన్‌టీఏ అవకతవకలు లేకుండా పరీక్షలను నిర్వహించలేని అసమర్థ సంస్థగా నిరూపితమైంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యా శాఖ ఎన్‌టీఏని రద్దు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని అన్నారు.

# వానాకాలం నుంచే కౌలురైతులకు రైతుభరోసా ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించేలా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.రెండు లక్షల వరకు రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ వెంటనే అమలుచేయగలిగితే వానాకాలం సాగు పెట్టుబడికి రైతులకు ఉపయోగముంటుందని సూచించారు. లేదంటే రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకోవాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. గత ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు, గ్రాట్యూటీ, ప్రభుత్వ జీవిత బీమా, జీపీఎఫ్, సరెండర్ లీవ్స్, కమ్యూటేషన్ వంటి బిల్లులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నుంచి తొమ్మిది నెలల వేతనం, మున్సిపల్ కార్మికులకు మూడునెలల వేతనం, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఐదు నెలల బకాయిలు, వైద్య రంగంలో 104 ఉద్యోగులకు ఎనిమిది నెలల జీతాలు బకాయిలున్నాయని తెలిపారు. షెడ్యూల్డ్ ఎంప్లాయిస్ పరిశ్రమల్లో పని చేసే కార్మికుల వేతనాల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే వేతనాలను చెల్లించి, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనాల డ్రాఫ్ట్ జారీలో జరిగిన లోపాలను సరిదిద్ది, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలను సవరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# విభజన చట్టంలోని అంశాలపై దృష్టి పెట్టండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు రావాల్సిన నిధులు, పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ఆయన వారిని కోరారు.

# సెమీ గురుకులాలుగా సర్కారు బడులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

" దేశంలో అత్యున్నత సర్వీస్ విభాగాలైన ఐఏఎస్, ఐపీఎస్ తదితర శాఖల్లో పని చేస్తున్న అధికారుల్లో 90 శాతం మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే. ప్రధాని మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి అయిన నేను కూడా సర్కార్ బడి నుంచే వచ్చాం. అయితే గత కొన్నేండ్లుగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమయ్యాయి. టీచర్లు లేరనే కారణంతో పిల్లలను స్కూళ్లకు పంపడం లేదు. పిల్లలు లేరనే సాకుతో బడులను మూసేస్తున్నారు. ఇది కోడి ముందా గుడ్డు ముందా అన్నట్టు తయారైంది. మా సర్కార్ సింగిల్ టీచర్లున్న పాఠశాలలను కూడా మూసేయకుండా నడిపిస్తున్నది. వాటిని మరింత బలోపేతం చేసి సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లుగా తీర్చిదిద్దుతాం. మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం అల్పాహారం, స్నాక్స్ అందిస్తాం. ప్రభుత్వ విద్యా రంగాన్ని కార్పొరేటుకు ధీటుగా తీర్చిదిద్దుతాం " అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పదోతరగతిలో ఈ ఏడాది 10/10 సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ ప్రకటించిన ప్రతిభా పురస్కారాలను సోమవారం రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తే బాగుండేదని పేర్కొన్నారు. ప్రయివేట్ పాఠశాలలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాణించడం గర్వంగా ఉందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలతో ప్రభుత్వ



పాఠశాలల విద్యార్థులు పోటీపడటం వాటి గౌరవాన్ని మరింత పెంచిందని కొనియాడారు. మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నట్టు ప్రకటించారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలల భవనాలను పునర్నిర్మించేందుకు రూ.2వేల కోట్లతో పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఈనెల 20 వరకు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. వాటి నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించామనీ, మధ్యాహ్న భోజనం నుంచి మొదలుకుని యూనిఫామ్స్ వరకూ అన్నింటిని వారే పర్యవేక్షిస్తారని తెలిపారు. నిర్వహణలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా వారికి నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. తల్లిదండ్రుల చెంత ఉండి చదువు కోవాల్సిన వయసులో పిల్లలను రెసిడెన్షియల్ సూళ్లలో చేర్పించడం వల్ల మానవ సంబంధాలు బలహీనపడుతున్నాయనే విషయం సర్వేల్లో వెల్లడి కావడం ఆందోళన కలిగిస్తున్నదని చెప్పారు. విద్యకు కేటాయించే నిధులను తమ ప్రభుత్వం ఖర్చుగా కాకుండా, సమాజానికి పెట్టే పెట్టుబడిగా భావిస్తోందని తెలిపారు. త్వరలో విద్య వ్యవసాయ కమిషన్ లను ఏర్పాటు చేసి నిరంతరం సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించబోతున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవనీ, ఎవరూ సలహాలిచ్చినా స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం చెప్పారు. పదిలోనే కాకుండా ఇంటర్మీడియట్‌లోనూ స్టేట్ ర్యాంకులు సాధించి భవిష్యత్‌లో రాణించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ ఏడాది 10/10 వచ్చిన విద్యార్థుల అడ్మిషన్లపై ప్రత్యేక దష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# రూల్స్ మారాయా?

**న్యూఢిల్లీ :** 75 ఏండ్లు దాటిన వారికి ప్రభుత్వంలో పదవులు ఇచ్చే ప్రసక్తే లేదని బీజేపీ గతంలో స్పష్టం చేసింది. కానీ వృద్ధుడైన జితన్ రామ్ మాంఝీకి మంత్రి పదవి కట్టబెట్టడంతో తాను స్వయంగా విధించుకున్న నిబంధనకు తానే తూట్లు పొడిచినట్లయింది. 79 సంవత్సరాల మాంఝీ ప్రస్తుత క్యాబినెట్‌లో అందరి కంటే పెద్దవారు. హిందుస్థానీ ఆవామ్ మోర్చా (హెచ్ఏఎం) పార్టీ నాయకుడు. వాస్తవంగా క్యాబినెట్‌లో 75 సంవత్సరాలు, ఆపై వయసున్న మంత్రులను 2016 జూన్‌లో మోడీ తొలగించారు. వయసు కారణంగానే వీరిని తప్పించామని వివరణ ఇచ్చారు. నిజానికి ఈ ప్రక్రియను 2014 ఎన్నికల్లో విజయం తర్వాతే మోడీ మొదలు పెట్టారు. ఆ ఎన్నికల్లో బీజేపీ తొలిసారిగా సొంత బలంపై అధికారంలోకి వచ్చింది. వృద్ధ నేతలను పరిపాలనా సంబంధమైన పదవుల్లో నియమించకూడదని మోడీ అప్పుడే నిర్ణయించారు. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం బీజేపీ మార్గనిర్దేశక మండలిని ఏర్పాటు చేసింది. 75 సంవత్సరాల వయసు దాటిన ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ, యశ్వంత్ సింగ్ వంటి నేతలను అందులో చేర్చారు. 2016 జూన్‌లో మోడీ తన మంత్రిమండలిని విస్తరించారు. దానికి ముందే ఆయన ఆరుగురు మంత్రుల నుంచి రాజీనామాలు తీసుకున్నారు. అప్పటికే 76 సంవత్సరాల నజ్మా హెప్తుల్లా క్యాబినెట్‌లో సీనియర్ మంత్రి. ఆమె మైనారిటీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

**వారిద్దరికీ మినహాయింపులు**

2016 జూలై 12న నజ్మా తన పదవికి రాజీనామా చేశారు. అనంతరం ముక్తార్ అబ్బాస్ నక్వీకి ఆ బాధ్యతలు అప్పగించారు. వయసు మీరినప్పటికీ నజ్మాను మణిపూర్ గవర్నరుగా పంపారు. నజ్మా మంత్రిపదవికి రాజీనామా చేసే సమయానికి క్యాబినెట్‌లో కల్‌రాజ్ మిశ్రా మంత్రిగా ఉన్నారు. ఆయన వయస్సు కూడా 75 సంవత్సరాలు దాటింది. ఆ సమయంలో కల్‌రాజ్ నుండి మాత్రం రాజీనామా తీసుకోలేదు. కల్‌రాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఆయనను మంత్రిమండలిలో కొనసాగించారు. యూపీ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత 2017 సెప్టెంబరులో కల్‌రాజ్ తన పదవికి రాజీనామా చేశారు. తన వయస్సు 77 సంవత్సరాలని, అందుకే రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు.

**మాట మార్చారు**

రాష్ట్రాల్లో కూడా బీజేపీ ప్రభుత్వాలు 75 సంవత్సరాలు దాటిన మంత్రులను తొలగించాయి. 2016లో మధ్యప్రదేశ్‌లో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వం ఇద్దరు మంత్రులను తప్పించింది. గుజరాత్ ముఖ్యమంత్రి ఆనందిబెన్ పటేల్ కూడా రాజీనామా చేశారు. 2019 ఎన్నికలకు ముందు అమిత్ షా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 75 సంవత్సరాలు దాటిన వారికి టిక్కెట్లు ఇవ్వకూడదని బీజేపీ నిర్ణయించిందని చెప్పారు. కొద్ది రోజుల్లో మోడీకి కూడా 75 సంవత్సరాల వయసు వస్తుందని, నిబంధనల మేరకు ఆయన కూడా రాజీనామా చేయాల్సి ఉంటుందని పలువురు వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పలు సందర్భాల్లో ఈ విషయాన్ని గుర్తు చేశారు. అయితే దీనిపై అమిత్ షా వివరణ ఇస్తూ బీజేపీ రాజ్యాంగంలో వయసుకు సంబంధించి ఎలాంటి నిబంధనలు లేవని, రాబోయే ఐదు సంవత్సరాలు కూడా మోడీయే ప్రధానిగా కొనసాగుతారని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు జేడీ నడ్డా కూడా ఇవే మాటలు వల్లె వేశారు.

ప్రస్తుత మోడీ క్యాబినెట్‌లోని మంత్రుల సగటు వయసు 58 సంవత్సరాలు. 2019లో మోడీ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు మంత్రుల సగటు వయసు 61 సంవత్సరాలు. 2021లో క్యాబినెట్ విస్తరణ తర్వాత అది 58 సంవత్సరాలకు తగ్గింది.

## మాట ఇచ్చాం..

(మొదటిపేజీ తరువాయి)

జాబితాను సిద్ధం చేయాలన్నారు. పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలని ఆదేశించారు. కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎస్ నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తి స్థాయి వివరాలతో పాటు అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వ్యవసాయ శాఖ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వచ్చే రెండ్రోజులు భారీ వర్ష సూచన !

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర పరిమితి నాసిక్, నిజామాబాద్, సుకుమా, విజయనగరం మీదుగా ఇస్లాంపూర్‌కు వ్యాపించి ఉంది. తెలంగాణ మీదుగా పశ్చిమ, ఉత్తర దిశల నుంచి కిందిస్థాయిలో గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావం వల్ల దక్షిణ మహారాష్ట్ర, తెలంగాణలోని పలు ప్రాంతాలు, ఉత్తర కర్నాటక, దక్షిణ చత్తీస్‌గఢ్, దక్షిణ ఒడిశా, కోస్తాంధ్ర ప్రాంతాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. మంగళవారం కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని పేర్కొంది. పైన చెప్పిన జిల్లాలతో పాటు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మేడ్చల్ మల్కాజిరిగి జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయి. ఈ నేపథ్యంలోనే వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు జీహెచ్ఎంసీ పరిధిలో ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రం, రాత్రి సమయాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పడే అవకాశముంది.

## బ్యారేజీలు ఎలా కట్టారు?

(మొదటిపేజీ తరువాయి)

వెలికితీసి వాటికి బాధ్యులను గుర్తించడానికి వీలుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో జస్టిస్ పీసీ ఘోష్ మాజీ ఈఎన్సీలు సి మురళీధర్‌రావు, నల్లా వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డితోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఈఈ)లు యాదగిరి, ఓంకారేశ్వర సింగ్, తిరుపతిలను విచారించారు. దీనికన్నా ముందు సాంకేతిక అంశాలపై ప్రశ్నాపత్రం సిద్ధం చేసుకున్న ఆయన ఆయా ప్రశ్నలకు జవాబులను అధికారుల నుంచి రాబట్టుకున్నారు. డిజైన్ల ప్రకారమే బ్యారేజీల నిర్మాణం జరిగిందా...? నిర్మాణం జరుగుతున్న క్రమంలో చోటు చేసుకున్న మార్పులేంటి..? తదితర అంశాలపై ఆరా తీశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల దాకా కమిషన్ కార్యాలయంలో రహస్యంగా(ఇన్‌కెమెరా) విచారణ జరిగింది. ఇక స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్(ఎస్‌డీఏ) తో పాటు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో), క్వాలిటీ కంట్రోల్ విభాగాలకు చెందిన 24 మంది అధికారులను మంగళవారం కమిషన్ ముందు హాజరుకావాలని నోటీసులు వెళ్లాయి.

## ఏడు రాష్ట్రాల్లో 13 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలనకు గడువు ఉంటుందని తెలిపింది. జూన్ 26 నామినేషన్ల ఉప సంహరణకు చివరి తేదిగా వెల్లడించింది. జులై 10న 13 స్థానాలకు పోలింగ్ జరగనుంది. జూన్ 13న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.



# ఒలింపిక్స్‌పై ప్రభావం ఉండదు!

## ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితిపై ఐఓసీ

**పారిస్ (ఫ్రాన్స్)** : ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితి పారిస్ 2024 ఒలింపిక్ క్రీడలపై ఏమాత్రం ఉండబోదని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) అధ్యక్షుడు థామస్ బాచ్ తెలిపారు. 'ఫ్రాన్స్‌లో తరచుగా ఎన్నికలు జరుగుతాయి. ఇప్పుడు మరోసారి జరుగబోతున్నాయి. కొత్త ప్రభుత్వం వచ్చినా అందరూ ఒలింపిక్స్‌కు మద్దతుగా నిలుస్తారు' అని బాచ్ అన్నారు. పారిస్ ఒలింపిక్స్ ఆతిథ్య నగరంగా పోటీపడుతున్న నాటి నుంచి ఇప్పటివరకు ఫ్రాన్స్‌లో పదిసార్లు ఎన్నికలు జరిగాయి. ఒలింపిక్స్ నిర్వహణలో ప్రభుత్వంతో కలిసి ఎలా పని చేయాలో మాకు అర్థమైందని 2024 క్రీడల చీఫ్ టోనీ అన్నారు. పారిస్ ఒలింపిక్స్ జులై 26న ఆరంభం కానుండగా.. ఫ్రాన్స్ దిగువ సభకు జూన్ 30, జులై 7న రెండు రౌండ్లలో పోలింగ్ జరుగనుంది.

# నయా నం.1 సినర్

## టాప్-3లో అల్కరాజ్, జకోవిచ్



**లండన్ (ఇంగ్లాండ్)** : 22 ఏండ్ల ఇటలీ కుర్రాడు జానిక్ సినర్ ప్రపంచ మెన్స్ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం కైవసం చేసుకున్నాడు. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించిన సినర్.. ఫ్రెంచ్ ఓపెన్‌లో సెమీఫైనల్స్‌కు చేరుకున్నాడు. చాంపియన్‌గా నిలిచిన కార్లోస్ అల్కరాజ్ చేతిలో ఓడినా.. ఏటీపీ ర్యాంకింగ్స్‌లో నం.1 దక్కించుకున్నాడు. స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాజ్ కెరీర్ నాల్గో గ్రాండ్‌స్లామ్ విక్టరీతో పాటు వరల్డ్ నం.2 స్థానం సాధించాడు. సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్ రెండు స్థానాలు దిగజారి మూడో స్థానానికి పడిపోయాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనలిస్ట్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) నాల్గో స్థానం నిలుపుకున్నాడు. రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్ టాప్-5లో నిలిచాడు. జర్మనీలో ఏటీపీ చాలెంజర్ ట్రోఫీ నెగ్గిన సుమిత్ నాగల్ ర్యాంకింగ్స్‌లో 18 స్థానాలు మెరుగయ్యాడు. కెరీర్ ఉత్తమ 77 ర్యాంక్ సాధించాడు. మెన్స్ డబుల్స్‌లో రోహన్ బోపన్న నాల్గో స్థానంలో నిలిచాడు.

# మెక్‌ములన్ మెరిసె

## ఓమన్‌పై స్కాట్లాండ్ గెలుపు
## సూపర్8 ఆశలు మరింత మెరుగు
## ఓమన్ 150/7, స్కాట్లాండ్ 153/3

నవతెలంగాణ-నార్త్‌సౌండ్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ గ్రూప్-బిలో టాప్-2 రేసు ఆసక్తికరంగా మారింది. ఇంగ్లాండ్‌తో మ్యాచ్ వర్షార్పణం కాగా.. తర్వాతి మ్యాచుల్లో వరుస విజయాలు సాధించిన స్కాట్లాండ్ సూపర్8 బెర్త్‌పై కన్నేసింది. మూడు మ్యాచుల్లో ఐదు పాయింట్లు సాధించిన స్కాటాండ్ ప్రస్తుతం గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఇంగ్లాండ్ గ్రూప్‌లో చివరి రెండు మ్యాచుల్లో నెగ్గినా గరిష్టంగా ఐదు పాయింట్లు సాధించగలదు. స్కాట్లాండ్ ధనాత్మక నెట్‌రన్‌రేట్‌ను అధిగమించటం సైతం ఇంగ్లాండ్‌కు సవాల్‌గా మారనుంది. ఇక, ఆదివారం అర్థరాత్రి జరిగిన (భారత కాలమానం ప్రకారం) మ్యాచ్‌లో ఓమన్‌పై స్కాట్లాండ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 151 పరుగుల ఛేదనలో నం.3 బ్యాటర్ బ్రాండన్ మెక్‌ములన్ (61 నాటౌట్, 31 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు) అజేయ అర్థ సెంచరీతో చెలరేగాడు. ఓపెనర్ జార్జ్ మున్సే (41, 20 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సులు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. మైకల్ జోన్స్ (16), రిచీ బెరింగ్టన్ (13), మాథ్యూ క్రాస్ (15 నాటౌట్) రాణించారు. 13.1 ఓవర్లలోనే 153 పరుగులు చేసిన స్కాట్లాండ్ మరో 41 బంతులు ఉండగానే 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఓమన్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 150 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రతీక్ (54, 40 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), అయాన్ ఖాన్ (41 నాటౌట్, 39 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. ఓమన్‌కు మూడు మ్యాచుల్లో ఇది మూడో పరాజయం. బ్రాండన్ మెక్‌ములన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. స్కాట్లాండ్ గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది.

**20 ఓవర్లలో 120 పరుగులు. ఆధునిక క్రికెట్‌లో ఇదో సవాలే కాదు. ఐపీఎల్‌లో పవర్‌ప్లేలోనే అంతకంటే ఎక్కువ స్కోర్లు చూసిన క్రికెట్ అభిమానులకు న్యూయార్క్‌లో టీమ్ ఇండియా సరికొత్త అనుభూతి అందించింది. ఐపీఎల్‌లో స్వల్ప స్కోర్లను విజయవంతంగా నిలుపుకున్న జోడీ రోహిత్-బుమ్రా.. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనూ ఆ మ్యాజిక్ పునరావృతం చేసింది. స్వల్ప స్కోర్ల మ్యాచ్ తొలుత చప్పగా అనిపించినా.. భారత బౌలర్ల మెరుపులతో చిరస్మరణీయ మ్యాచ్‌గా నిలువనుంది!.**

# ఆ ఇద్దరికే సాధ్యం!

## లో స్కోరు డిఫెన్స్‌లో రోహిత్-బుమ్రా మ్యాజిక్
## అభిమానులకు మంచి కిక్కు ఇచ్చిన న్యూయార్క్ ఫైట్
## ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024

నవతెలంగాణ క్రీడావిభాగం

బ్యాటర్లు 119 పరుగులకే కుప్పకూలిన మ్యాచ్‌లో.. ప్రత్యర్థి వికెట్ల వేటలో ఉత్తమ బౌలర్‌ను ఆరంభంలోనే అతిగా ప్రయోగించటం చూస్తూనే ఉంటాం. స్వల్ప స్కోరును కాపాడుకునేందుకు ప్రత్యర్థి పది వికెట్లు అవశ్యమని క్రికెట్ పండితులు సైతం చెబుతారు. కానీ లో స్కోర్ డిఫెన్స్ ఓ కళ అని.. అందుకు వికెట్ల కోసం ఆరాట పడకుండా ఉండటమే అసలు విన్నింగ్ ఫార్ములా అని రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా నిరూపించారు. వర్షం అంతరాయంతో ఆదివారం అర్థ రాత్రి అనంతరం ముగిసిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ 6 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత భారత్ 119 పరుగులకు ఆలౌట్ కాగా.. ఛేదనలో పాకిస్థాన్ 113 పరుగులే చేసింది.

**రోహిత్, బుమ్రా మ్యాజిక్** : భారత జట్టులో కొంతమంది ఐపీఎల్ కెప్టెన్లు ఉన్నారు. టర్నింగ్, స్లో పిచ్‌లపై అందరూ స్వల్ప స్కోర్ల డిఫెన్స్ ఉత్కంఠను చవిచూసినవారే. చిన్న స్కోర్లను నిలుపుకునే ఫార్ములా సింపుల్. టీ20లు వన్డేల తరహా కాదు. మ్యాచ్ సమీకరణాలు వేగంగా మారతాయి. వికెట్ల కోసం తొందరపడకుండా.. ప్రత్యర్థి పరుగుల సాధన అవకాశాలను నియంత్రిస్తే చాలు. ఐపీఎల్ ఫైనల్లో 129-149 మధ్య స్కోర్లను కాపాడుకున్న జట్టులో ఆటగాడిగా, కెప్టెన్‌గా రోహిత్ శర్మ భాగస్వామ్యం



ఉంది. డెక్కన్ చార్జర్స్‌తో, ముంబయి ఇండియన్స్‌తో రోహిత్, బుమ్రా ఈ పరిస్థితులు చూశారు. ఈ నాలుగు మ్యాచుల్లో ఒక్కదాంట్లో ఆరంభంలో వికెట్లు పడటంతో విజయం లభించగా.. మూడు మ్యాచులు ఆఖరు బంతి వరకు వెళ్లాయి. ఆ అనుభవం న్యూయార్క్‌లో 119 కాపాడుకునేందుకు పనికొచ్చింది. జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు ఓవర్లలో 14 పరుగులకే 3 వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఆరంభంలో పాకిస్థాన్ కీలక భాగస్వామ్యాలు నమోదు చేసినా వికెట్ల కోసం జస్‌ప్రీత్ బుమ్రాను ప్రయోగించాలనే ఉత్సుకత రోహిత్ చూపించలేదు. సహజంగా ఏ కెప్టెన్ అయినా.. ఇటువంటి మ్యాచుల్లో ఆరంభంలో భాగస్వామ్యాలను విడగొట్టాలను చూస్తారు. 120 ఛేదనలో పాకిస్థాన్ 72/2తో సాగుతున్నప్పుడు పరిస్థితుల ప్రకారం అలా చేయటం సబబే. కానీ రోహిత్ శర్మ ఆ పని చేయలేదు.

**వినూత్నంగా ఆడాలి** : టీ20 క్రికెట్ ఎప్పటికప్పుడు సరికొత్తగా మారుతుంది. పెద్ద బౌండరీలు, సంప్రదాయ షాట్లకు అనువుగా ఫీల్డింగ్ మోహరింపులు, బౌలర్లకు పిచ్ నుంచి అదనపు స్వింగ్, సీమ్ దక్కినప్పుడు.. బ్యాటర్లు విలక్షణ షాట్లతో ముందుకు రావాలి. పాక్ ఇన్నింగ్స్‌లో 20వ ఓవర్లో అర్షదీప్ సింగ్‌పై నసీం షా అటువంటి షాట్లు ఆడాడు. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో విలక్షణ షాట్లు ఆడిన ఏకైక బ్యాటర్ టెయిలెండర్ నసీం షా. న్యూయార్క్‌లో రిషబ్ పంత్ అత్యంత నిలకడగా రాణిస్తున్నాడు. అందుకు ప్రధాన కారణం, పరుగుల వేటలో పంత్ కొత్త షాట్లను ఆశ్రయిస్తున్నాడు. ప్రత్యర్థి కెప్టెన్, బౌలర్ ఊహించని దిశలో

> "పిచ్ నుంచి సహకారం ఉన్నప్పుడు వికెట్ల వేటలో మ్యాజిక్ బంతి కోసం ఆరాట పడటం సహజం. కానీ నేను ఆ పని చేయాలని అనుకోలేదు. పిచ్ నుంచి సీమ్, స్వింగ్ సైతం తగ్గింది. మ్యాజిక్ బాల్స్ కోసం ప్రయత్నిస్తే అత్యంత కచ్చితంగా సంధించాలి. లేదంటే, పరుగుల వేట ప్రత్యర్థికి సులభతరం అవుతుంది. అందుకే వికెట్ల కోసం వెళ్లలేదు. బ్యాటర్లపై ఒత్తిడి పడేలా చేశాం. మా ప్రణాళిక అమలు చేశాం, అందరం వికెట్లు పడగొట్టాం"
> - జస్‌ప్రీత్ బుమ్రా

షాట్లు ఆడుతూ పరుగులు పిండుకుంటున్నాడు. రివర్స్ స్వీప్స్, స్వీప్స్, ర్యాంప్స్ షాట్లతో పాకిస్థాన్ కంటే భారత్ 12 పరుగులు అధికంగా సాధించింది. భారత్ 6 పరుగుల తేడాతో విజయం సాధించగా.. అత్యంత ఒత్తిడితో కూడుకున్న మ్యాచ్‌లో విలక్షణ షాట్ల పాత్ర వెలకట్టలేనిది. భారత జట్టు మేనేజ్‌మెంట్ రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్‌లకు మద్దతు నిలుస్తూ అవకాశాలు ఇవ్వటం వెనుక ఇదే ప్రధాన కారణం. పాకిస్థాన్ బ్యాటర్లు సంప్రదాయ షాట్ల కోసం ఎదురుచూసి మూల్యం చెల్లించారు.

భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లో గెలుపు వ్యత్యాసం 6 పరుగులు. కానీ ఇరు జట్ల మధ్య అగాధం చాలా ఎక్కువ. వర్షం కురిసిన మ్యాచ్‌లో, పేసర్లకు అనుకూలించే పిచ్‌పై టాస్ నెగ్గిన పాకిస్థాన్ బయటపడింది. ప్రతికూల పరిస్థితుల్లో భారత్ తొలుత బ్యాటింగ్‌కు వచ్చినా.. కీలక సమయంలో వికెట్లు చేజార్చుకున్నా పరుగుల వేటలో ఎదురుదాడి చేసేందుకే మొగ్గుచూపింది. ఇటువంటి దూకుడు స్వభావం భారత జట్టులో గతంలో పెద్దగా చూడలేదు.

# ప్రణయ్ మెరిసేనా?

## బరిలో సమీర్ వర్మ, మాళవిక
## నేటి నుంచి ఆస్ట్రేలియన్ ఓపెన్



**సిడ్నీ (ఆస్ట్రేలియా)** : భారత సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో కనిపిస్తున్నాడు. థాయ్‌లాండ్ ఓపెన్, సింగపూర్ ఓపెన్‌లో నిరాశపరిచిన ప్రణయ్.. సిడ్నీలో తుది ఫలితం మార్చటంపై దృష్టి నిలిపాడు. పురుషుల సింగిల్స్‌లో ఐదో సీడ్‌గా బరిలోకి దిగుతున్న ప్రణయ్ తొలి రౌండ్లో బ్రెజిల్ షట్లర్‌తో తలపడనున్నాడు. యువ షట్లర్లు సమీర్ వర్మ, రవి తొలి రౌండ్లో కఠిన ప్రత్యర్థులను ఎదుర్కొనున్నారు. ఇండోనేషియా షట్లర్ చికోతో సమీర్.. సింగపూర్ షట్లర్ కీన్‌తో రవి పోటీపడనున్నారు. మిథున్ మంజునాథ్, కిరణ్ జార్జ్ సహా శంకర్ ముతుస్వామిలు బరిలో ఉన్నారు. మహిళల సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ భారత పతక ఆశలను ముందుండి నడిపించనుంది. అష్మిత చాలిహా, మాళవిక బాన్సోద్, సామియ ఇమద్, అనుపమ, కెయురలు నేడు తొలి రౌండ్లో బరిలోకి దిగుతున్నారు. మెన్స్ డబుల్స్‌లో భారత్ నుంచి ఎవరూ పోటీపడటం లేదు. రుతుపర్ణ, శ్వేతపరణ జంట ఏడో సీడ్‌గా పోటీ పడనుంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సిక్కిరెడ్డి, సుమిత్ రెడ్డి.. తరుణ్, కృష్ణప్రియలు బరిలో నిలిచారు. కొంతకాలంగా నిరాశపరుస్తున్న సిక్కి, సుమిత్ జోడీ సిడ్నీలో మెరిసేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 500 నేటి నుంచి ఆరంభం.

# మర్రి డబుల్ ధమాకా



**హైదరాబాద్** : జాతీయ మాస్టర్స్ గేమ్స్‌లో వెటరన్ స్విమ్మర్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి రెండు పతకాలతో మెరిశాడు. గుజరాత్‌లోని ఆనంద్‌లో జరుగుతున్న పోటీల్లో స్విమ్మింగ్ 100 మీ ఫ్రీస్టయిల్‌ను 3.32 సెకండ్లలో, 100 మీ బ్రెస్ట్‌స్ట్రోక్‌ను 4.16 సెకండ్లలో పూర్తి చేసిన మర్రి లక్ష్మణ్‌రెడ్డి పసిడి పతకాలు సొంతం చేసుకున్నాడు. రెండు స్వర్ణాలు సాధించిన లక్ష్మణ్‌రెడ్డిని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభినందించారు.

# నవచిత్రం

# కల్కి.. విజువల్ మాస్టర్ పీస్



ప్రభాస్

ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 ఏడి' చిత్ర ట్రైలర్ రిలీజైంది. సినిమాటిక్ యూనివర్స్‌ని ఎక్స్‌ట్రార్డినరీగా పరిచయం చేస్తూ రెండు నిమిషాల యాభై ఒక్క సెకన్ల నిడివి గల ట్రైలర్ ప్రేక్షకులను ఇండియన్ మైథాలజీ వరల్డ్‌లోకి తీసుకెళ్ళింది. టాప్ క్లాస్ సైన్స్ ఫిక్షన్, వీఎఫ్ఎక్స్ అత్యద్భుతం. తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీష్‌తో సహా పలు భాషల్లో ఈ ట్రైలర్ విడుదలైంది.
దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ, 'ఒక ఫిల్మ్ మేకర్‌గా ఇండియన్ మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ పట్ల నాకు చాలా ప్యాషన్. ఇందులో ఈ రెండు ఎలిమెంట్స్‌ని మెర్జ్ చేయడం మా ఆర్టిస్టులు, టీమ్ అద్భుతమైన ప్రతిభ, అంకితభావం వల్ల సాధ్యమైంది. ఈ ట్రైలర్ యావత్ దేశాన్ని గర్వించేలా చేస్తుంది' అని తెలిపారు. ఈ చిత్రం ఈనెల 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



వై.వి.ఎస్.చౌదరి, యలమంచిలి గీత

# మహా భాగ్యం : వైవీఎస్‌చౌదరి

నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావును హీరోగా పరిచయం చేస్తూ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి ఓ చిత్రాన్ని రూపొందించబోతున్నారు. న్యూ టాలెంట్ రోర్స్ ఏ ఈ బ్యానర్‌పై యలమంచిలి గీత ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
ఈ సినిమా అనౌన్స్ మెంట్ ఈవెంట్‌లో డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ,'నందమూరి నాలుగో తరాన్ని పరిచయం చేసే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను. తారక రామారావు అద్భుతంగా ఉన్నారు. అభిమానులకు ఓ ఆనందకరమైన వార్తలా ఫీలయ్యాను. మంచి కథతో మీ ముందుకు వస్తున్నాం. మా బాలకృష్ణ బర్త్ డే రోజున ఈ విశేషాన్ని ప్రకటించడం మా అదృష్టం. ఇందులో తెలుగు అమ్మాయిని కథానాయికగా పరిచయం చేస్తున్నాం. ఈ సినిమాలో కూడా సంగీతం, సాహిత్యానికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది' అని తెలిపారు.
'మా స్నేహితులు, సన్నిహితులు అందరి అండదండలతో న్యూ టాలెంట్ రోర్స్ ఏలో ఫస్ట్ ప్రొడక్షన్ స్టార్ట్ చేయబోతున్నాం. మీ అందరి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నాం' అని నిర్మాత యలమంచిలి గీత చెప్పారు.
నందమూరి తారక రామారావును అద్భుతంగా ప్రజెంట్ చేసే విధంగా వైవిఎస్ చౌదరి కథ, స్క్రీన్‌ప్లే రాశారు. ఈ చిత్రం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందిస్తుంది అని చిత్ర బృందం తెలిపింది.

# డబుల్ ధమాకా..



బాలకృష్ణ సినిమా వస్తుందంటే ఆయన అభిమానుల్లో ఉండే సందడే వేరు. సోమవారం బాలకృష్ణ బర్త్‌డే సందర్భంగా ఆయనతో సినిమాలు తీస్తున్న నిర్మాతలు సరికొత్త అప్‌డేట్స్ ఇచ్చి, అందర్నీ సర్‌ప్రైజ్ చేశారు.
తన 109వ చిత్రాన్ని డైరెక్టర్ బాబీ కొల్లితో బాలకృష్ణ చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. 'జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని అసురుడు' అంటూ పవర్ ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఈ సినిమాలోనూ బాలకృష్ణ పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఎస్.థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా, విజయ్ కార్తీక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది.



బోయపాటి శ్రీను, బాలకృష్ణ

## మరో బ్లాక్‌బస్టర్‌కి సిద్ధం

బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబోలో ఓ సినిమా తెరకెక్కనుంది. ఈ కాంబో 'సింహా, లెజెండ్, అఖండ' చిత్రాలతో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌లతో సరికొత్త రికార్డులను సృష్టించింది. వీరిద్దరూ నాలుగోసారి జత కడుతున్నారు. 'లెజెండ్' సినిమా నిర్మాణ భాగస్వాములైన రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. ఎం. తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. అనౌన్స్‌మెంట్ పోస్టర్ డివోషనల్ వైబ్‌తో పవర్‌ఫుల్‌గా ఉంది. పోస్టర్ తీరు చూస్తుంటే బాలయ్యతో బోయపాటి ఈసారి ఎలాంటి సినిమా తీయబోతున్నాడో తెలుసుకోవాలనే క్యురియాసిటీని కలిగించడం విశేషం.

# విజయ్ సేతుపతి విశ్వరూపం చూస్తారు



విజయ్ సేతుపతి, అభిరామి

విజయ్ సేతుపతి నటిస్తున్న తన 50వ చిత్రం 'మహారాజ'. ఈ సినిమా రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్ రోల్‌లో నటించారు. డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలో రిలీజ్ చేయనుంది.
ఈ సినిమా ఈనెల 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ,'ఇది నా 50వ సినిమా. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెన్స్‌తో ఉన్నాం. తెలుగు ప్రేక్షకులందరూ సినిమాని ఇష్టపడతారనే నమ్మకం ఉంది' అని తెలిపారు. నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ,'ఇందులో ఫ్యామిలీ ఎమోషన్ ఉంది. మాస్, క్లాస్ ఉంది. మంచి సినిమా చుశామనే తృప్తిని ఇస్తుంది. విజయ్ సేతుపతి నటవిశ్వరూపం చూస్తారు' అని అన్నారు. 'విజయ్‌సేతుపతి 50వ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దర్శకుడిగా నేను పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది' అని దర్శకుడు నితిలన్ సామినాథన్ చెప్పారు.

# నేను..కీర్తన



చిమటా రమేష్‌బాబు, రిషిత

చిమటా రమేష్ బాబు హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'నేను కీర్తన'. ఈ సినిమా ఘన విజయం సాధించాలని దర్శకుడు, నిర్మాత సాయి రాజేష్ ఆకాంక్షించారు.
ఈ చిత్రంలోని 'సీతాకోకై ఎగిరింది మనసే' లిరికల్ వీడియోను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, 'ఈ సినిమాకి సక్సెస్ కళ కనిపిస్తోంది. కులుమనాలిలో చిత్రీకరించిన ఈ పాట చాలా బాగుంది. చిమటా రమేష్‌బాబుకి మంచి పేరు వస్తుందని ఆశిస్తున్నాను' అని తెలిపారు.
చిమటా ప్రొడక్షన్స్ పతాకంపై చిమటా రమేష్ బాబు, రిషిత, మేఘన హీరో, హీరోయిన్లుగా చిమటా జ్యోతిర్మయి సమర్పణలో చిమటా లక్ష్మికుమారి నిర్మించిన చిత్రం 'నేను-కీర్తన'. 'మల్టీ జోనర్ ఫిల్మ్‌గా తెరకెక్కి, సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫస్ట్ కాపీతో సిద్ధంగా ఉన్న ఈ చిత్రానికి బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ ఏర్పడింది. కులుమనాలిలో చిత్రీకరించిన పాటలతోపాటు ఆరు రోప్ ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని దర్శకుడు చిమటా రమేష్‌బాబు చెప్పారు.

# రామోజీరావుకి ఘన నివాళి



దిగ్గజ సినీ నిర్మాత, ఈనాడు సంస్థ వ్యవస్థాపకుడు రామోజీరావు మృతికి నివాళులర్పిస్తూ తెలుగు సినీ ప్రముఖులు టీఎఫ్‌పిసిలో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ,' అతి సామాన్యుడి నుంచి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వ్యక్తి రామోజీరావు. ఒక మనిషి చనిపోయిన తర్వాత కూడా జన హృదయాల్లో నిలిచిపోవడం అనేది సాధారణమైన విషయం కాదు' అని తెలిపారు.
'1989లో రామోజీరావు నిర్మించిన 'మౌన పోరాటం' సినిమాకి మాటలు రాశాం. మా అమ్మ, నాన్న ఇద్దరూ ప్రియా పచ్చళ్ల కంపెనీలో పని చేశారు. ఎప్పటికీ నాశనం లేనిది అక్షరం. అలాంటి అక్షర యోధుడు రామోజీరావు' అని పరుచూరి గోపాలకృష్ణ చెప్పారు. విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, 'సినిమా అంటే వినోదమే కాదు విజ్ఞానం కూడా అని చెప్పిన వ్యక్తి రామోజీరావు' అని అన్నారు. 'మా' అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి మాట్లాడుతూ,' ఈ సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి వచ్చిన ఒక వ్యక్తి రామోజీరావు. అయన ఒక వ్యక్తి కాదు ఒక వ్యవస్థ' అని తెలిపారు.
'ఆయన ఎంతో మానసిక ధైర్యం కలిగిన వ్యక్తి. ఆయన భౌతికంగా మనకు దూరమైన మన మనసుల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారు' అని డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్ అన్నారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, 'కొత్త టెక్నీషియన్స్‌ని, కొత్త ఆర్టిస్టుల్ని తీసుకొచ్చి విభిన్న సినిమాలు నిర్మించిన వ్యక్తి రామోజీరావు. అక్షరమనే ఆయుధంతో సమాజానికి ఎంతో మేలు చేసిన వ్యక్తి' అని తెలిపారు.

# సీతాకళ్యాణ వైభోగమే రిలీజ్‌కి రెడీ



గరిమా చౌహాన్, సుమన్ తేజ్

సుమన్ తేజ్, గరిమా చౌహాన్ హీరో, హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మించిన చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ సినిమాను ఈనెల 21న విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను 'బలగం' నిర్మాత హర్షిత్ రెడ్డి విడుదల చేశారు.
సోమవారం నిర్వహించిన ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు సతీష్ పరమవేద మాట్లాడుతూ, 'మా సినిమా పాటలు టీ-సిరీస్ ద్వారా రిలీజ్ అయ్యాయి. మా ట్రైలర్ అందరికీ నచ్చింది. హర్షిత్ రెడ్డి కజిన్ సుమన్ తేజ్ హీరోగా పరిచయం కాబోతున్నారు. చరణ్ అర్జున్ మంచి పాటలు ఇచ్చారు. నిర్మాత యుగంధర్‌కి సినిమా మీద ఎంతో ప్యాషన్ ఉంది. కుటుంబ సమేతంగా చూసేలా ఈ సినిమాను తీశాను. నీరూస్ సంస్థ వల్లే ఈ సినిమా ఇక్కడి వరకు వచ్చింది' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

**బిజినెస్**

## హెరిటేజ్ షేర్ల విలువ రెట్టింపు



- 12 సెషన్లలోనే వృద్ధి
- రూ.1,225 కోట్లు పెరిగిన చంద్రబాబు కుటుంబ సంపద

**ముంబయి :** కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కుటుంబ సంపద రెండు వారాల్లోనే రెట్టింపు అయ్యింది. హెరిటేజ్ ఫుడ్స్ షేర్లు భారీగా పెరగడమే ఇందుకు కారణం. గడిచిన 12 ట్రేడింగ్ సెషన్లలో ఈ కంపెనీ షేర్లు 105 శాతం పెరిగాయి. దీంతో చంద్రబాబు కుటుంబ సభ్యుల సంపద రూ.1,225 కోట్లు ఎగిసింది. సోమవారం బీఎస్ఈలో హెరిటేజ్ ఫుడ్స్ షేరు ఇంట్రాడేలో 10 శాతం అప్పర్ సర్క్యూట్ తాకి రూ.727.9కి చేరింది. తాజాగా 52 వారాల గరిష్ట స్థాయికి ఎగిసిన ఈ సూచీ.. మే 23న కేవలం రూ.354.5 వద్ద నమోదయ్యింది. కాగా.. ఎన్నికల ఫలితాల ముందు జూన్ 3 నుంచి జూన్ 10 మధ్య ఈ స్టాక్స్‌కు భారీగా డిమాండ్ పెరిగింది. హెరిటేజ్ ఫుడ్స్‌లో చంద్రబాబు కుటుంబానికి 35.71 శాతం వాటాకు సమానమైన 3,31,36,005 షేర్లు ఉన్నాయి. 2024 మార్చి 31 నాటికి లోకేష్‌కు 10.82 శాతం వాటాలు ఉన్నాయి. భువనేశ్వరీ, దేవాన్ష్‌కు వరుసగా 24.37 శాతం, 0.06 శాతం చొప్పున వాటాలున్నాయి. నారా బ్రహ్మణికి 0.46 శాతం వాటా ఉంది. 2024 జూన్ 10 నాటికి భువనేశ్వరీ సంపద రూ.1,631.6 కోట్లకు చేరగా.. లోకేష్ రూ.724.4 కోట్ల సంపదను కలిగి ఉన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ స్టాక్స్‌లో వారి కుటుంబం మొత్తానికి ప్రస్తుతం రూ.2,391 కోట్ల సంపద ఉంది.పాల ఉత్పత్తుల్లో హెరిటేజ్ ఫుడ్స్ దేశంలోనే కీలక బ్రాండ్‌గా ఉంది. అదే విధంగా అనుబంధ సంస్థగా హెరిటేజ్ న్యూట్రివెట్ లిమిటెడ్ (హెచ్ఎన్ఎల్) పేరుతో పశువుల దానను విక్రయిస్తోంది. దేశంలోని 11 రాష్ట్రాల్లో 15 లక్షల కుటుంబాలు హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన పాలు, పాల ఉత్పత్తులు అయినా పెరుగు, నెయ్యి, పన్నీరు, ఫ్లేవర్డ్ మిల్క్ తదితర ఉత్పత్తులను ఉపయోగి స్తున్నారని ఆ సంస్థ వర్గాల అంచనా. 2023-24లో హెరిటేజ్ ఫుడ్స్ రెవెన్యూ 17 శాతం, లాభాలు 83 శాతం చొప్పున పెరగ్గా.. మార్కెట్లు షేర్ విలువ 126 శాతం పెరిగింది. సోమవారం చివరకు బీఎస్ఈలో హెరిటేజ్ ఫుడ్స్ షేర్ విలువ 4.90 శాతం పెరిగి రూ.694.15 వద్ద ముగిసింది. ఐదు సెషన్లలోనే ఏకంగా 61.39 శాతం లేదా రూ.264 పెరిగింది.

## అర్థన్ ఫైనాన్స్‌కు రూ.50 కోట్ల నిధులు

**ముంబయి :** స్వయం ఉపాధి పొందిన నానో, మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్‌ల కోసం అవసరమైన రుణాలను అందించే రుణ సంస్థ అర్థన్ ఫైనాన్స్ రూ.50 కోట్ల నిధులు సమీకరించినట్లు తెలిపింది. ఈ బ్యాంకింగేతర విత్త సంస్థ తమ సిరీస్ బి ఫండింగ్ రౌండ్‌లో భాగంగా ఇన్‌కోఫిన్ ఇండియా ప్రోగ్రెస్ ఫండ్, మైఖేల్ అండ్ సుసాన్ డెల్ ఫౌండేషన్ సంస్థల నుంచి ఈ నిధులు పొందినట్లు వెల్లడించింది. ఈ ఫండ్‌ను కంపెనీ విస్తరణ, సాంకేతిక పురోగతికి ఉపయోగించనున్నట్లు అర్థన్ ఫైనాన్స్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కునాల్ మెహతా తెలిపారు. ఇప్పటి వరకు, అర్థన్ ఫైనాన్స్ సుమారు రూ.83 కోట్ల సమీకరించిందన్నారు. తమ సంస్థ రూ.2,000 నుంచి రూ.20 లక్షల వరకు రుణ మొత్తాలతో 20,000 కంటే ఎక్కువ మంది రుణగ్రహీతలకు రూ. 500 కోట్లకు పైగా పంపిణీ చేసిందని అర్థన్ ఫైనాన్స్ సీఈఓ ప్రవాష్ దాష్ తెలిపారు.

## పేటియంలో ఉద్యోగులకు ఉద్వాసన..!




**బెంగళూరు :** ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటియంలో భారీగా ఉద్యోగుల కుదింపునకు నిర్ణయం జరిగింది. ఇప్పటికే పలువురి సిబ్బందికి పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ పింక్ స్లిప్స్ పంపిణీ చేసిందని రిపోర్టులు వచ్చాయి. అయితే ఎంత మందిని ఇంటికి పంపించేది తెలియాల్సి ఉంది. తమ సంస్థల్లో ఉద్యోగాలు కోల్పోయిన వారికి ఇతర సంస్థల్లో ఉపాధి కల్పనకు కావాల్సిన మద్దతు ఇవ్వనున్నట్లు పేటియం తెలిపింది. ఇందుకోసం రాజీనామా చేసిన ఉద్యోగులకు కొత్త ఉద్యోగాల కల్పనకు 30 సంస్థలతో కలిసి తమ హెచ్ఆర్ విభాగం పని చేస్తుందని వెల్లడించింది. ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్న నేపథ్యంలో సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న బోనస్ కూడా విడుదల చేసింది. ఉద్యోగుల తొలగింపు విషయమై తాము అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు పేటియం పేర్కొంది. 'కంపెనీ పునర్‌వ్యవస్థీకరణ చర్యల్లో భాగంగా ఉద్యోగ కోతలు చేపట్టాల్సి వచ్చిందని తెలిపింది. 2024 మార్చి నాటికి పేటియంలో 36,521 మంది పనిచేస్తున్నారు. అంతకుముందు త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య 3,500 వరకు తగ్గింది. పలు రెగ్యులేటరీ నిబంధనలు ఉల్లంఘించిన పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై జనవరిలో రిజర్వ్ బ్యాంక్ చర్యల నేపథ్యంలో పేటియం ఉద్యోగ కోతలు చేపట్టింది. ఇప్పుడు మరోసారి ఉద్యోగులకు ఉద్వాసన పలకాలని నిర్ణయించింది.

## క్వాంటం డాట్ ఫీచర్‌తో సామ్‌సంగ్ టీవీలు

**గూర్‌గావ్ :** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ కొత్తగా క్వాంటం డాట్ ఫీచర్‌తో 2024 క్యూఎల్ఇడి 4కె ప్రీమియం టీవీ సిరీస్‌ను విడుదల చేసినట్లు సోమవారం ప్రకటించింది. దీని ప్రారంభ ధరను రూ.65,990గా ప్రకటించింది. క్వాంటం టెక్నాలజీతో వినియోగదారులు నిజమైన రంగుల బిలియన్ షేడ్స్‌ను ఆస్వాదించడానికి వీలు కల్పిస్తుందని తెలిపింది. 55, 65,75 అంగుళాల్లో లభించనున్న ఈ టీవీలతో ప్రీమియం ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలోకి ప్రవేశించడానికి వినియోగదారులకు మార్గం సుగమం చేస్తుందని పేర్కొంది.

## సోనాలికా ట్రాక్టర్ అమ్మకాల్లో 5.2 శాతం వృద్ధి

**న్యూఢిల్లీ :** ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్‌కు చెందిన సోనాలికా బ్రాండ్ గడిచిన మేలో దేశీయంగా 5.2 శాతం వృద్ధితో 11,130 యూనిట్లను విక్రయించింది. గతేడాది ఇదే నెలలో 10,577 యూనిట్ల అమ్మకాలు చేసింది. పరిశ్రమ వృద్ధిని అధిగమించి అమ్మకాలను నమోదు చేసినట్లు ఆ కంపెనీ ఎండీ రమన్ మిట్టల్ తెలిపారు. రైతులు సరైన ధరలకు సోనాలికా హెవీ డ్యూటీ ట్రాక్టర్‌లను కొనుగోలు చేసేలా తాజాగా 'జూన్ జాక్‌పాట్' ఆఫర్‌ను కూడా ప్రారంభించామన్నారు.

## రేవంత్‌పై ఫిర్యాదు విచారణను పూర్తి చేయండి

### కింది కోర్టుకు హైకోర్టు ఆదేశం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు విజయం సాధిస్తే అధికారంలోకి రాగానే రిజర్వేషన్లను రద్దు చేస్తుందనీ, రాజ్యాంగాన్ని రద్దు చేస్తుందని కొత్తగూడెంలో సీఎం రేవంత్‌రెడ్డి నిరాధార విమర్శలు చేశారని పేర్కొంటూ బీజేపీ చేసిన ప్రయివేట్ ఫిర్యాదును చట్ట ప్రకారం విచారణ చేయాలని మేజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు ఆదేశించింది. కింది కోర్టు తమ ఫిర్యాదును విచారణ చేపట్టకుండా జులైకి వాయిదా వేయడాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిని జస్టిస్ లక్ష్మణ్ సోమవారం విచారించారు. ప్రయివేట్ ఫిర్యాదు వస్తే చట్ట ప్రకారం విచారణ చేసి తగిన ఉత్తర్వులు ఇవ్వాలన్న చట్ట నిబంధనలకు విరుద్ధంగా విచారణను వాయిదా వేయడం సరికాదన్నారు. కింది కోర్టుకు ఆదేశాలు జారీ చేసిన న్యాయమూర్తి పిటిషన్‌పై విచారణను ముగించారు.

### అనర్హత పిటిషన్లపై విచారణ దశ చెప్పండి : హైకోర్టు


బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన శాసనసభ్యులు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై చర్యలు తీసుకోవాలనే పిటిషన్లపై విచారణ ఏ దశలో ఉందో చెప్పాలంటూ స్పీకర్ కార్యాలయాన్ని హైకోర్టు కోరింది. అసెంబ్లీ సెక్రటరీ, స్పీకర్ ఆఫీస్, కేంద్ర ఎన్నికల సంఘాలకు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. బీఆర్ఎస్ పార్టీపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఆ ముగ్గురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటుకు వీలుగా స్పీకర్ ఆఫీసుకు ఆదేశాలివ్వాలని కోరుతూ బీఆర్ఎస్ శాసనసభ్యులు కౌశిక్‌రెడ్డి, వివేకానంద దాఖలు చేసిన పిటిషన్లను హైకోర్టు సోమవారం విచారించింది. కౌంటర్ వేస్తామంటూ ఏజీ చెప్పారు. పిటిషన్లను విచారణకు స్వీకరిస్తున్నట్టు హైకోర్టు చెప్పింది. విచారణను వచ్చేనెల 27వ తేదీకి వాయిదా వేసింది.

# 'కారు' మారినా డీఎంహెచ్‌వో తీరు మారలే..!

## 'నవతెలంగాణ' కథనంతో అద్దె కారు రిజిస్ట్రేషన్ మార్చిన జిల్లా వైద్యాధికారి

- మార్చి 9న పత్రికలో కథనం.. అదే నెల 30 నాటికి రిజిస్ట్రేషన్ చేంజ్
- 'అమ్మ పేరుతో అద్దెకారు' నిర్వహించి అడ్డంగా శాఖను దోచేసిన మాలతి
- బదిలీ లేదా ఉద్యోగ విరమణతో తప్పులు మాసిపోతాయనుకుంటున్న డీఎంహెచ్‌వో
- రిటైరైనా పూర్వ డీఎంహెచ్‌వో కొండల్‌రావును వెంటాడుతున్న అవకతవకలు





Registration Number
Date of Registration
Registration Valid upto
Owner Details
Owner From Date
To Date
Owner Name
S/W/D
Ownership Type
Address
Owner From Date
To Date
Owner Name
S/W/D
Ownership Type
Address
Particulars of Previous Registration
Name of RTO
Registration No
Finance Details
Hypothecation Agreement

**నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:**

తన శాఖను ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తూ.. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పర్యవేక్షించాల్సిన అధికారే ఆ శాఖను అప్పనంగా దోచేస్తున్న వైనం ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో చోటుచేసుకుంటోంది. ఇక్కడ డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్న బోడ మాలతి.. అద్దె వాహనాల విషయంలో అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. దీనిపై 'అమ్మపేరుతో అద్దెకారు' శీర్షికన 'నవతెలంగాణ' దినపత్రిక ఈ ఏడాది మార్చి 9వ తేదీన కథనాన్ని ప్రచురించింది. అప్పటి వరకు 'నేను ఎలాంటి అద్దె వాహన అక్రమాలకు పాల్పడటం లేదు.. మా అమ్మ పేరుతో అస్సలు కారే లేదు..' అని బుకాయిస్తూ వచ్చిన డీఎంహెచ్‌వో.. పత్రికలో కథనం వచ్చిన వెంటనే అప్రమత్తమయ్యారు. కథనం ప్రచురితమైన సమయంలో సిక్ లీవ్‌లో ఉన్న ఆమె.. తిరిగి విధుల్లో చేరిన రెండు, మూడు రోజుల్లోనే ఆ కారు సెవెన్ సీటర్ మారుతి ఎర్టీగా (టీఎస్04 యూబీ 9706) రిజిస్ట్రేషన్‌ను మార్పించడం చర్చనీయాంశంగా మారింది. మాలతి డీఎంహెచ్‌వో బాధ్యతలు చేపట్టిన 2019 డిసెంబర్ నుంచి 2024 మార్చి వరకు నాలుగేండ్లకు పైగా ఈ వాహనాన్ని వినియోగిస్తున్న ఆమె.. నెలకు రూ.42వేల చొప్పున ఈ కారు పేరుతో డ్రా చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.18 లక్షల వరకు దుర్వినియోగం చేశారని ఆధారాలను బట్టి స్పష్టమవుతోంది. ఇప్పటికే డీఎంహెచ్‌వో మాలతిపై అనేక ఆరోపణలు ఉండటంతో విజిలెన్స్, ఏసీబీ విచారణ కొనసాగుతోంది. అద్దె కారు వ్యవహారం మరో గుదిబండగా మారుతుందేమోనని డీఎంహెచ్‌వో ఆగమేఘాల మీద దాని రిజిస్ట్రేషన్ మార్పించారనే చర్చ డిపార్టుమెంట్‌లో సాగుతోంది.

### తప్పు చేయనప్పుడు రిజిస్ట్రేషన్ ఎందుకు మార్చారు?

ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారిగా మాలతి 2019 డిసెంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. దీనికి ముందు 2017 నుంచి 2019 వరకు డిప్యూటీ డీఎంహెచ్‌వోగా ఇక్కడే కొనసాగారు. ఆ సమయంలో సుజాత ట్రావెల్స్ పేరుతో ట్యాక్సీ పర్మిట్ లేని తన సొంత వాహనం మారుతి బ్రీజా (టీఎస్04ఈఆర్ 3114)ను హైర్ వెహికల్‌గా వినియోగించి బిల్లులు డ్రా చేశారని సమాచారం. అప్పట్లో దీనిపై విమర్శలు రావడంతో ఆ వాహనాన్ని తొలగించి డీఎంహెచ్‌వోగా ఉద్యోగోన్నతి పొందాక ఆమె తల్లి బోడ అచ్చమ్మ వైఫ్ఆఫ్ భద్రునాయక్ పేరుతో ఎర్టీగా (టీఎస్04 యూబీ 9706) కారును వినియోగిస్తున్నారు. 2019 నుంచి నెలకు రూ.42వేలు ఈ కారు పేరుతో డ్రా చేస్తున్నారు. ప్రభుత్వ వాహనాల కొరత ఉన్న దృష్ట్యా ప్రయివేటు వెహికిల్స్ పెట్టుకునే వెసులుబాటు ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు.. సొంత వాహనాలను అద్దె ప్రాతిపదికన పెట్టుకోవడానికి వీల్లేదు. కానీ డీఎంహెచ్‌వో మాలతి మాత్రం నెలకు రూ.42వేలకు కక్కుర్తి పడి తల్లిపేరుతో ఉన్న సొంత వాహనాన్ని తన కారుగా వినియోగించుకున్నారు. ఈ విషయమై 'నవతెలంగాణ'లో కథనం రావడంతో ఓనర్‌షిప్ మార్పించారు.

### ఇప్పుడేమంటారూ డీఎంహెచ్‌వో గారూ..

ఏప్రిల్ 11, 2017 నుంచి ఈ ఎర్టీగా కారు.. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండాకు చెందిన డీఎంహెచ్‌వో తల్లి బోడ అచ్చమ్మ పేరుతో ఉంటోంది. అది కూడా వ్యక్తిగత వాహనంగా మాత్రమే నమోదైంది. ఇలా మార్చి 30, 2024 వరకు అచ్చమ్మ పేరుతోనే ఈ వాహనం కొనసాగింది. పత్రికలో కథనం వచ్చిన కొద్దిరోజుల్లోనే ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెంకు చెందిన రాజేశ్ పిట్టల పేరుతో ఓనర్‌షిప్ మార్చారు. దీనికి ముందు 'నవతెలంగాణ' ఈ అద్దె వాహన విషయమై డీఎంహెచ్‌వోను ప్రశ్నిస్తే 'మా అమ్మ పేరుతో ఎలాంటి కారు లేదంటూనే.. ఉన్నది అమ్మితే అతను రిజిస్ట్రేషన్ మార్పించుకోలేదు' అంటూ మభ్యపెట్టే ప్రయత్నం చేశారు.




### బదిలీ లేదా రిటైరైనా వెంటాడనున్న తప్పులు..

ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై 'నవతెలంగాణ'లో ఇప్పటికే అనేక కథనాలు వచ్చాయి. వీటిపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్, వరంగల్ ఎ.బాలకోటి విచారణ నిర్వహి స్తున్నారు. నవంబర్‌లో డీఎంహెచ్‌వో మాలతి ఉద్యోగ విరమణ ఉంది. ఈ వారం పది రోజుల్లో వైద్యఆరోగ్యశాఖలో బదిలీలు ఉన్నాయి. ఈ ట్రాన్స్‌ఫర్స్‌లో తాను ఖమ్మం నుంచి వెళ్లిపోయినా .. ఎలాగూ రిటైర్మెంట్ దగ్గరలో ఉంది కదా..! అని తానే స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేసినా.. శాఖలో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ మాత్రం యథాతథంగా కొనసాగుతుందని విజిలెన్స్ వర్గాలు చెబుతున్నాయి. గతంలో ఇక్కడ డీఎంహెచ్‌వోగా పనిచేసి నల్లగొండలో రిటైరైన కొండల్‌రావు హయాంలో జరిగిన అవకతవకలపైన ప్రస్తుతం విచారణ కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు.

## 'గొర్రెల' స్కామ్‌లో ఇద్దరు అధికారులను విచారిస్తున్న ఏసీబీ

### కోర్టు ఆదేశాల మేరకు

### మూడ్రోజులపాటు కస్టడీలోకి తీసుకున్న అధికారులు

**నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :** రాష్ట్రంలో వెలుగు చూసిన గొర్రెల స్కీమ్ స్కాంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాజీ సీఈఓ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కల్యాణ్ కుమార్‌లను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గొర్రెల పంపిణీ స్కీంలో దాదాపు రూ.700 కోట్ల మేరకు కుంభకోణం చోటు చేసుకున్నట్టు ఏసీబీ అధికారుల విచారణలో నిర్ధారణైంది.

గత ప్రభుత్వ హయాంలోనే వెలుగు చూసిన ఈ స్కాంను రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కేసు విచారణను ఏసీబీకి అప్పగించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇటీవలన ఏసీబీ అరెస్ట్ చేసిన రాంచందర్, కల్యాణ్‌లను ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు సోమవారం నుంచి మూడ్రోజుల పాటు దర్యాప్తు అధికా రులు కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు.

బంజారాహిల్స్‌లోని ఏసీబీ కార్యా లయంలో ఈ ఇద్దరు మాజీ అధికారుల విచారణను ఏసీబీ ఉన్నతాధికారులు సాగిస్తున్నారు. ముఖ్యంగా, గొర్రెల పంపిణీ, లబ్ధిదారులకు వాటి చేరవేత మొదలుకొని ఏ విధంగా లబ్ధిదారులను కోట్ల రూపాయల మేరకు మోసగించి డబ్బులు దండుకునానరనే కోణంలో వీరిద్దరిని విచారిస్తున్నట్టు తెలిసింది.

ఈ కేసులో ఇదివరకే అరెస్టయిన నలుగురు అధి కారులతో ఈ ఇద్దరు అధికారులకున్న సంబంధాలపై కూడా ఏసీబీ అధి.కారులు ఆరా తీస్తున్నారు. ఇంకా ఈ స్కాంలో ఎవరెవరికి సంబంధాలున్నాయనే దిశగా కూడా ఏసీబీ అధికారుల శోధన సాగుతున్నట్టు సమాచారం

## తలసాని శంకర్ యాదవ్ మరణం

### కేటీఆర్, హరీశ్ రావు సంతాపం

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులు తలసాని శంకర్ యాదవ్ మరణం కన్నుమూసారు.శంకర్ లేని లోటు తీర్చలేమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. శంకర్ మరణం బాధ కలిగిచిందని పేర్కొన్నారు. మోండా మార్కెట్ వ్యాపారుల సంఘం అధ్యక్షులుగా, బోయిన్ పల్లి మార్కెట్ అధ్యక్షులుగా వ్యాపారులకు మేలు చేసేందుకు ఆయనెంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.శంకర్ యాదవ్ భౌతిక కాయానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. బోయినపల్లి మార్కెట్ అధ్యక్షునిగా శంకర్ యాదవ్ అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

## బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవియాపై లైంగిక వేధింపులు ఆరోపణలు

**న్యూఢిల్లీ :** బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్యవియా లైంగిక వేధింపులు ఆరోపణల్లో చిక్కుకున్నారు. మాల్యవియా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆర్ఎస్ఎస్ సభ్యుడు శంతను సిన్హా ఆరోపించారు. ఈ మేరకు సిన్హా సోషల్ మీడియాలో ఒక పోస్టు చేశారు. శంతను సిన్హాను బీజేపీ నాయకుడు రాహుల్ సిన్హాకు చెందిన వ్యక్తిగా భావిస్తారు. శంతను సిన్హా తన పోస్టులో అమిత్ మాల్యవియాపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. 'బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాల్వియా నీచమైన కార్యాకలాపాలకు పాల్పడుతున్నారు. మహిళలపై లైంగిక దోపిడీ చేస్తున్నాడు. కేవలం ఫైవ్ స్టార్ హోటళ్లలోనే కాదు, పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ కార్యాయాల్లోనూ మహిళలపై లైంగిక దోపిడీ చేస్తున్నాడు' అని శంతను సిన్హాను తన పోస్టులో ఆరోపించారు. అమిత్ మాల్యావియా ఎదుర్కొంటున్న ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తే బీజేపీ నాయకుడుపై లైంగిక ఆరోపణలు చేయడం అందరూ గుర్తించాల్సి విషయని కాంగ్రెస్ నాయకులు సుప్రియా శ్రీనాటే విలేకరుల సమావేశంలో అన్నారు. అమిత్ మాల్యవియాను తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 'మేం బీజేపీని కోరేది ఒక్కటే. మహిళలకు న్యాయం చేయమని. ప్రధాని మోడీ ప్రమాణస్వీకారం చేసిన 24 గంటల్లోపే బీజేపీకి చెందిన ప్రముఖ నాయకుడిపై లైంగిక దోపీడికి సంబంధించిన తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి' అని ఆమె అన్నారు.

## ఫ్రాన్స్ పార్లమెంట్ రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తా

### ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ప్రకటన

**పారిస్ :** ఫ్రాన్స్ పార్లమెంట్‌ను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ ప్రకటించారు. ఎగ్జిట్ పోల్స్‌లో మారిన్ లీ పెన్స్‌కి చెందిన మితవాద నేషనల్ ర్యాలీ (ఆర్ఎన్) పార్టీ చేతిలో మాక్రాన్ కూటమి తీవ్రంగా ఓటమి పాలవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం వచ్చిన యురోపియన్ పార్లమెంట్ ఫలితాలు తమ ప్రభుత్వానికి చాలా నిరాశజనకంగా వున్నాయని, వాటిని ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయకూడదని తాము భావిస్తున్నట్లు చెప్పారు. జాతినుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, జూన్ 30న దిగువ సభ ఎన్నికలు జరుగుతాయని, జులై 7న రెండో రౌండ్ ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. వివరణ ఇవ్వడానికి ఇది చాలా కీలకమైన సమయమని ఆయన వ్యాఖ్యానించారు. మీ ఆందోళనలన్నింటినీ విన్నాను, వాటిని సమాధానం చెప్పకుండా వదిలిపెట్టబోనని చెప్పారు. సామరస్యతతో వ్యవహరించడాలంటే ఫ్రాన్స్‌కు స్పష్టమైన మెజారిటీ అవసరమని అన్నారు. మితవాదపార్టీలు మొత్తంగా అన్ని చోట్లా ముందంజలో వుంటున్నాయి, అందువల్లే ఈ పరిస్థితి కారణంగానే తాను రాజీనామా చేయడం లేదన్నారు. మొదటి ఎగ్జిట్ పోల్స్ ప్రకారం లీ పెన్స్ నేషనల్ ర్యాలీ పార్టీ 32శాతం ఓట్లను గెలుచుకుంది. సోషలిస్టులు 14శాతంతో వున్నారు. లీపెన్స్ బలంగా ఎదుగుతుండడం వల్ల అధికారంపై మాక్రాన్ పట్టు బలహీనమవుతుందని భావిస్తున్నారు.

# మిషన్ 100 డేస్' ఎజెండాతో ముందుకెళ్తాం...

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- బొగ్గు కొరత లేకుండ, మరింత విద్యుదుత్పత్తిపై ఫోకస్ చేస్తానని వెల్లడి



(ఫైల్)

**నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో**

తనకు కేటాయించిన బొగ్గు, గనుల శాఖలపై ఒకట్రెండు రోజుల్లో అధికారులతో చర్చించి 'మిషన్ 100 డేస్ అజెండా'తో ముందుకెళ్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశాభివృద్ధిల్లో బొగ్గు, గనులది కీలక పాత్ర అని చెప్పారు. ఆయా రంగాల్లో మరింత సక్సెస్ సాధించే దిశలో ముందుకెళ్తానన్నారు. సోమవారం శాఖల కేటాయింపు తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో బొగ్గు పాత్ర కీలకమని, బొగ్గు వెలికితీత, ఎగుమతి, ఉద్యోగుల సంక్షేమం తదితర అంశాలపై పనిచేయాల్సి ఉంటుందన్నారు. మోడి తనపై ఉంచిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానే విశ్వాసం ఉందన్నారు. ప్రైవేటు రంగంలో చాలా సంస్థలు బొగ్గు గనుల వ్యవస్థలో భాగస్వాములుగా ఉన్నాయన్నారు. వారందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పారు. విద్యుదుత్పత్తి, స్టీల్ కంపెనీలకు బొగ్గు అవసరం ఉంటుందని వివరించారు. 2014కు ముందు దేశంలో విద్యుత్ కోతలుండేవని, మోడీ వచ్చాక బొగ్గు ఉత్పత్తి పెంచడం ద్వారావిద్యుత్ కోతల్లేని దేశంగా నిర్మించినట్టు చెప్పారు. ప్రస్తుతం దేశమంతా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని చెప్పారు. వ్యవసాయం, పరిశ్రమలు, గృహ వినియోగం రంగాల్లో డిమాండ్ పెరుగుతోందని గుర్తు చేశారు. ఈ అన్నీ అంశాలను దృష్టిలో పెట్టుకొని బొగ్గు కొరత లేకుండా, మరింత విద్యుదుత్పత్తి పెంచడంపై దృష్టి సారిస్తామన్నారు. యూపీఏ హయాంలో బొగ్గు రంగంలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని విమర్శించారు. కానీ మోడి పాలనతో పారదర్శకమైన విధానాలు తీసుకొచ్చి..

బొగ్గు తవ్వకం, సరఫరా, వినియోగం విషయంలో అవినీతి లేకుండా పని చేస్తున్నట్టు చెప్పారు. బొగ్గు, గనుల శాఖలు దేశానికి రెవెన్యూ తీసుకొచ్చే కీలకమైన మంత్రిత్వ శాఖలన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వాలకు ఆదాయాలు పెంచే విషయంలో ప్రత్యేక చొరవతీసుకుంటామని చెప్పారు. అయితే గనులు ఎక్కువగా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉంటాయని వివరించారు. ఇసుకతోపాటుగా చాలా వరకు ఖనిజాల వెలికితీతపై గనుల శాఖ పర్యవేక్షిస్తోందన్నారు.

### వరంగల్ విమానాశ్రయం కోసం కృషి చేస్తా...

తాజా కేబినేట్‌లో తెలుగు రాష్ట్రాల మంత్రులకు మంచి పోర్ట్ పోలియోలు దక్కాయని కిషన్ రెడ్డి అన్నారు. కీలకమైన శాఖలను కేటాయించిన మోడీకి ధన్యవాదాలు తెలిపారు. వీరందరిని కలుపుకొని తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు. రామ్మోహన్ నాయుడుకు పౌర విమానయాన శాఖ దక్కడం సంతోషంగా ఉందని చెప్పారు. రామోహ్మన్ నేతృత్వంలో విజయవాడ, హైదరాబాద్, విశాఖ, పుట్టపర్తి మొదలైన విమానాశ్రయాల సమర్థవంతమైన నిర్వహణ, అభివృద్ధికి బాటలు పడతాయని విశ్వసిస్తున్నానన్నారు. అలాగే వరంగల్ లో విమానాశ్రయం కోసం రామోహ్మన్ తో కలిసి తనవంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

## బీరేన్ సింగ్ భద్రతా కాన్వాయ్‌పై కాల్పులు

### ఇద్దరికి గాయాలు

**ఇంఫాల్:** మణిపూర్ ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్ పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు వెళుతున్న భద్రతా బృందంపై గుర్తు తెలియని సాయుధ దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో వాహన డ్రైవర్‌తో సహా ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జాతీయ రహదారి 53పై కోట్లెన్ గ్రామం వద్ద సోమవారం ఘటన జరిగింది. గతవారంలో హింసాకాండ చెలరేగిన జిరిబామ్ పట్టణంలో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ మంగళవారం పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి ఏర్పాట్లను సిద్ధం చేయడానికి మణిపూర్ పోలీస్‌కు చెందిన ఒక అధునాతన భద్రతా బృందం అక్కడకు బయలుదేరింది. ఈ సమయంలో సాయుధలు అనేక రౌండ్ల పాటు కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా భద్రతా సిబ్బంది కూడా ఎదురు కాల్పులకు దిగారు. జిరిబామ్ జిల్లాలో ఈ నెల 8న రెండు పోలీసు అవుట్ పోస్టులను, ఒక ఫారెస్ట్ బీట్ ఆఫీస్‌ను, దాదాపు 70 ఇళ్లను సాయుధులు దగ్ధం చేశారు.

## తాత్కాలిక బెయిల్‌పై విడుదలైన రాధాకిషన్‌రావు

**నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడైన నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు సోమవారం తాత్కాలిక బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో అరెస్టయిన రాధాకిషన్‌రావు తల్లి ఇటీవలనే మరణించారు. అయితే, ఆమె దశ దిన కర్మ ప్రక్రియలో పాల్గొనటానికి తనకు ఐదు రోజుల పాటు బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు నాంపల్లి కోర్టును అభ్యర్థించాడు. ఆ మేరకు పదో తారీఖు నుంచి ఐదు రోజుల పాటు ఆయనకు తాత్కాలిక బెయిల్‌ను కోర్టు మంజూరు చేసింది.

## ఎస్జీటీలకు న్యాయం చేయండి

### సీఎం రేవంత్‌రెడ్డికి టీఆర్టీఎఫ్ వినతి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

భాషా పండితులు, పీఈటీల అప్‌గ్రెడేషన్‌తోపాటు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేసి మాట మీద నిలబడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టీఆర్టీఎఫ్ ప్రతినిధులు కావలి అశోక్‌కుమార్, మారెడ్డి అంజిరెడ్డి, సుంకుశీల ప్రభాకర్‌రావు, తుంగూరి సురేష్, ఎం ప్రణీద్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో వారు సీఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు.

దీర్ఘకాలికంగా నష్టపోతున్న ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల పదోన్నతుల పోస్టులు పది వేలకు పెంచి ఈ షెడ్యూల్‌లోనే చేపట్టాలని కోరారు. గిరిజన సంక్షేమ, ఇతర యాజమాన్యాల్లో బదిలీలు, పదోన్నతులకు షెడ్యూల్‌ను విడుదల చేయాలని సూచించారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ సమన్యాయం కల్పించాలని తెలిపారు. డీఎస్సీ -2024 పూర్తయ్యేలోపు విద్యావాలంటీర్లను, స్కావెంజర్లను నియమి ంచాలని కోరారు. అనంతరం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేనను కలిసి వినతిపత్రం సమర్పించారు.

## వ్యవసాయ ఉత్పత్తులు పెంచాలి

### రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

అధిక జనాభా కలిగిన భారతదేశానికి అవసరమైనట్టుగా వ్యవసాయోత్పత్తులు పెంచేందుకు కషి చేయాలని రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ సూచించారు. సోమవారం ఆయన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరో స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదకత, విత్తనాల నాణ్యతను మెరుగుపచడంతో పాటు ఇతర వ్యవసాయం సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ రంగంలో ఐటీని వినియోగించుకోవాలని సూచించారు. 752 మంది యూజీ, పీజీ, పీహెచ్ డీ విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన పట్టాలను అందజేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎం.రఘునందన్ రావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శ్రీనివాస్ శెట్టి తదితరులు పాల్గొన్నారు..

## ఓపీఎస్‌లను జేపీఎస్‌లుగా మార్చాలి

### మంత్రి సీతక్కకు వినతి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

అవుట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రెటరీ(ఓపీఎస్)లను జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లుగా మార్చాలని టీపీఆర్టీ నేత, కాంగ్రెస్ నాయకులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, నిరుద్యోగ జేసీసీ చైర్మెన్ కోటూరి మానవతారాయ్ కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో రాత పరీక్షలో ప్రతిభ ఆధారంగా జిల్లా కలెక్టర్లచే ఓపీఎస్ లను ఎంపిక చేశారని తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్టు వారు వెల్లడించారు.